REGD : No. H 18 | విడిప్రతి 0–20 పై. | 4–2–66 శుక్రవారం

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 5

శ్రీ రాయప్రోలుకు అకాడమీ అవార్డు

శ్రీ రాయప్రోలు రచించిన "మిశ్రమంజరి" అనే పద్యకావ్యాన్ని 1965 సంవత్సరపు అవార్డుకు కేంద్ర సాహిత్య అకాడమీ ఎన్నిక చేసింది. ఆయా భాషలలో సాహిత్య అకాడమీ సలహాదారులు చేసిన సిఫార్సుల ఆధారంగా యీ రచన ఎన్నిక జరిగింది. అవార్డు పొందిన రచయితలకు రు. 5 వేల రొక్కం, ఒక తామ్రపత్రం యీ 25 తేదీ జరిగే ప్రత్యేకోత్సవంలో రాష్ట్రపతి అందజేస్తారట.

సంజీవరెడ్డికి పై 'ర్యాంకు'

మంత్రివర్గంలో చేరనన్న దాని ఫలితమా?

ఆశాభంగం పొందిన వారి అనుయాయుల్లో మళ్ళీ వుత్సాహం

మా హైదరాబాదు విలేఖరి

తీరని ఆశాభంగం పొందిన సంజీవ రెడ్డి అనుయాయుల్లో మళ్లీ వుత్సాహ సంభ్రమాలు కలిగాయి. జగ్జీవన్‌రామ్ యస్. కె. పాటిల్, చవాన్ గార్లతో పాటు, సంజీవరెడ్డిగారికి కూడా పై "ర్యాంకు" లభించింది. సంజీవయ్యగారికి తొమ్మి దవదో, పదవదో స్థానం కేంద్రమంత్రి వర్గంలో ఇద్దారు.



రోడ్డు రవాణాసంస్థ ఛేర్మన్ శ్రీ వి. బి. రాజు

ఈ మార్పుకు కారణభూతమైన తెర వెనుక నాటకం ఈపాటికి అందరికి తెలిసిందే. పాటిల్, సంజీవరెడ్డిగార్లు ఉభయులు కూడా తమ సినియారిటీని గుర్తించక పోయినట్లయితే మంత్రివర్గంలో చేరమని బెదిరించడం, జగ్జీవన్‌గారసలు ప్రమాణ స్వీకారానికి కూడా ముందు నిరాకరించడం జరిగింది.

ముందు యిష్టం లేకపోయినా వీరందరి సహాయం, ప్రోద్బలంతో ప్రధాన మంత్రిత్వాన్ని వహించడానికి పూనుకున్న ఇందిరాగాంధీకి, వీరిని అసంతృప్తి పరచడం ఇష్టంలేక పోయిందని; 1967 ఎన్నికల అనంతరం కూడా ప్రధాన మంత్రిత్వాన్ని వహించదలుచుకున్నట్లతే, ప్రస్తుతానికి వుంటుందో యివ్వాళే నిశ్చితంగా చెప్ప జాలనకూడదు. ఇందుకు యింకా సమయం పట్టుతుంది. కాని అన్నివిధాలా సమర్థురాలని, యోగ్యురాలని, తండ్రివలె ఆదర్శ మూర్తియై ప్రజలను ముగ్ధులనుచేసి కాంగ్రెసుకు, దేశానికి కీర్తిని తేగల నారీమణి అని కొనియాడినవారే, ఆమె తొలినిర్ణయం కారణంగానే, తద్విరుద్ధమైన అభిప్రాయాలను వ్యక్తీకరించడం వింతని, ఆశ్చర్యమూ, బాధ కూడా వినేవారికి కల్గాయి.

ఏమైనా ఇకముందు సంజీవరెడ్డిగారి కంతగా అనుకూలంగాలేని ప్రధానమంత్రి హయాం ప్రారంభమైందని భావించ

అస్వతంత్రమైన రోడ్డురవాణా సంస్థ

కొంత తగ్గడమే విజ్ఞతఅని భావించడం వల్లనే "మంత్రుల ర్యాంకు"లలో మార్పులను చేసిందని బాధ్యతాయుతులైన రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. బాధ్యతలేని వారేమనుకుంటారో, అంటారో అందరూ వూహించవచ్చును. స్త్రీ కనుక సహజమైన దావల్యాన్ని ప్రదర్శించిందన్నారు కొందరు. మొదటి దెబ్బకే లొంగిపోయిందన్నారు మరికొందరు.

ఇందిరాగాంధి ఎలాంటివ్యక్తో, ప్రధానమంత్రిగా ఆమె ప్రవర్తన, విధానాలు, వ్యక్తులతో వ్యవహరించేపద్ధతి యెలా వచ్చునుకుంటాము.

ఢిల్లీనుంచి తిరిగివచ్చినప్పుడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వుత్సాహంగా కనిపించలేదని క్రితంవారం వ్రాశాము. దానికి కారణం పాఠకులకిప్పుడు అర్థమై వుంటుంది. ఈ 'ర్యాంకు' సమస్యపై సంజీవరెడ్డిగారు మంత్రివర్గంలో ఉండ నిరాకరించే అవకాశం ఆయనకు కనిపించింది.

ఈ "ర్యాంకు" విషయంతప్ప సంజీవరెడ్డిగారికి తమ పోర్టుఫోలియో విషయం అంత పట్టింపుగా లేనట్లు తెలుస్తున్నది. ఇక్కడినుంచి ముఖ్యమంత్రి, "పి. సి." తదితర ముఖ్యులు ట్రంకుఫోనులో సంభాషించినప్పుడు, తనకివ్వబడిన రవాణా, షిప్పింగ్, టూరిజం శాఖలుకూడా చాలా

వి. బి. రాజు కథనం

ముఖ్యమైనవేనన్న సంతృప్తిని ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

కొన్నికారణాలుగా ఉక్కు, గనుల మంత్రిత్వాన్ని వదులుకోవాలన్న వాంఛ సంజీవరెడ్డిగారికే స్వయంగా వుండినదని భావించడానికి తగిన కారణాలు లేకపోలేదు. రానురాను విశాఖపట్టణంలో ఐదవ వుక్కు కర్మాగారం నెలకొల్పే అవకాశం సన్నగిల్లుతున్నది. నాల్గవ ప్రణాళిక కాలంలో అసలు పోకారోకాక మరో ఉక్కు కర్మాగారమంటూ వుండకపోవచ్చును.

♣

గతవారం పత్రికా విలేఖరులను కలుసుకున్నప్పుడు రాష్ట్ర రోడ్‌రవాణాసంస్థ

—తరువాయి 6 వ పేజీలో

నాయకత్వ ఎన్నిక – కొన్ని విశేషాలు

(మా ప్రత్యేక పరిశీలకుడు)

భారత ప్రధాని ఎన్నిక రాజకీయరంగములో లేవనెత్తిన దుమ్ము నెమ్మదిగా పల్చబడిపోయింది. ఢిల్లీవీధులు తిరిగి మంచుతో మంచుతో కప్పబడిపోయాయి. శ్రీమతి ఇందిరాగాంధీ కొందరికి యిష్టమున్నా లేకపోయినా భారతదేశానికి ప్రధానమంత్రిణి. స్త్రీలు ఇంతటి అగ్రశ్రేణి అధికారాలు చెలాయించడం అసహజమేమీకాకపోయినా అపూర్వమైన సంగతే.

స్త్రీలపాత్రను గూర్చి వ్యాఖ్యానించిన పండితులు విపరీతంగానే వివరించి వున్నారు. 'ఆడవాళ్ల పెత్తనం తంబళ్లదొరతనం' అని మనవారిలో సామెతవుంది. 'స్త్రీ దాసిగానో – లేక – యజమానిగానో వుండగలదే కానీ, మరోరకంగా వుండలేదు' అన్నాడు టాల్‌స్టాయి. 'ఓ మహిళా! నీపేరు అహంభావం' అన్నాడు థాకరే. 'స్త్రీ ఆశలకు హద్దులు బహుశా ఆకాశమేనేమొ' అంటాడు హెమింగ్వే. ఇవన్నీ చిన్నతర్వాత.– స్త్రీకి సహజంగా కొన్నిలక్షణాలలో బలహీనత ఉన్నా, ఇందిరాగాంధీతో పోటీచేసిగెలవాలనుకున్న కాంగ్రెస్ నాయక ప్రముఖులు అంతకన్నా బలహీను ప్రవృత్తి గలవారని ఎందుకనుకోకూడదు?– అని ఒక విమర్శకుడన్నమాటలో కొంతైనా సత్యమున్నదే మొననిపిస్తుంది.

ఇక రాజకీయంగా ఇందిర కృష్ణమీనన్ కూటమికి దగ్గరగావుంటుందని, కాంగ్రెస్



లో సోషలిస్టులనబడే కుర్రకారును దుట్టా వేసుకుని వారి సలహాలు పాటిస్తుందని, ఏ నెహ్రూ విధానాలైతే దేశాన్ని అధోగతికి లాగి, చైనా- పాకిస్తాన్ బెడదను తెచ్చిపెట్టాయో ఇందిరకూడా దానవరకు అదే అనుసరించి దివాలా తీయిస్తుందని; ఇక అలీనవిధానాల పేరుతో అందరికీదూరమై, దిక్కులేకుండా చేస్తుందని; సోషలిజం పేరుతో అన్నిరంగాల్లో ప్రభుత్వ గుత్తసామ్యుగామార్చి ఆర్థికమస్థితిని తెస్తుందనే వాదోపవాదాలను లేకెత్తిందారు.

—తరువాయి 7వ పేజీలో

రోజంతా వుత్సాహముగా వుండుటకు

ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పొలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచుచు మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, శూలకడుపునొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

ప్రతి యింట నుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2–00. శాంపిల్ డబ్బి 0–50 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబీలాల్ ఫార్మసీ, సుబేదారుపేట–నెల్లూరు

24–1–66 నుండి

నిర్మల వక్కపొడి

వాడకందార్లకు విజ్ఞప్తి

మా వక్కపొడి 0-02 న. పై. పొట్లములకు బదులుగా 0-03 న. పై. పొట్లములు ప్రవేశ పెట్టినాము.

గమనిక:- ప్రతి 50 పొట్లముల ప్యాకెట్టు వెనుకభాగమున (నిర్మల) 0–08 పైసలు అని వ్రాసియుండును.

మా ఖాతాదార్లు గమనించ ప్రార్థన.

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు – నెల్లూరు.

శ్రీ లక్ష్మీ అదృష్టప్రైజు
ట్రంకురోడ్డు - నెల్లూరు

ప్రైజులు "డ్రా" తేది 30-1-66

ప్రైజులు గెలుపొందినవారి నెంబర్లు:-

1-వ	ప్రయిజు	నెం. 3353	రు.
2-వ	,,	నెం. 1555	రు.
3-వ	,,	నెం. 3076	రు.
4-వ	,,	నెం. 1339	రు.
5-వ	,,	నెం. 5383	రు.
6-వ	,,	నెం. 2677	రు.
7-వ	,,	నెం. 5859	రు.
8-వ	,,	నెం. 4246	రు.
9-వ	,,	నెం. 4694	రు.
10-వ	,,	నెం. 2687	రు.
11-వ	,,	నెం. 4619	రు.
12-వ	,,	నెం. 943	రు.
13-వ	,,	నెం. 1019	రు.
14-వ	,,	నెం. 1999	రు.
15-వ	,,	నెం. 3204	రు.

పై కనువరచినవారి అదృష్టవంతులు నెంబర్ల ప్రైజులు వచ్చి గైకొన ప్రార్థన.

పి. దామోదరం

'విజయమహల్' - నెల్లూరు-2.

ఇల్లు అమ్మకం

* * *

నెల్లూరు పాతపోస్టాఫీసు రోడ్డులోని డోర్ నెం. 18/9 రు గల 30 అంకణముల స్థలములోని షుమారు 16 అంకణముల మిద్దెయిల్లు అమ్మబడును. ఖరీదు షుమారు రూ. 20,000/- లు.

దీనిని అనుకొనివుండు షుమారు 60 అంకణముల ఖాళీస్థలము గూడా అమ్మబడును- అంకణము ఖరీదు రూ. 225/-

వివరాలకు:-

Advt. Box No. 149
Zamin Ryot,
NELLORE.

నెల్లూరు జిల్లా
అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నె. 24/64 రు. (1) బోగనాదుల కమలమ్మ (2) బోగనాదుల వెంకటసుబ్బయ్య (3) బోగనాదుల పుల్లయ్య-సా-గూడూరు —ఇజాసాల్వెంట్లు

పై నెంబరు ఇజాసాల్వెంట్ల తాలూకు గూడూరు గ్రామములోని, గూడూరు మున్సిపల్ అసెస్‌మెంటు 2965 & 3014 నెంబర్లుగా వుండే పెంకుటిల్లు నె. 2988 రుగా అసెస్‌మెంటు నెంబరు పూరియిల్లు, నెం. 3015 అసెస్‌మెంటు నెంబరు పెంకుటిల్లు - అనగా పై మూడు యిండ్లు యీ అఫీసులో 15-2-66 తేది పగలు 2 గంటలకు బహిరంగ వేలం వేయబడును. పాటదారులు యీ అఫీసులో నదరు యిస్తిహారు షెడ్యూలు, యీలము షరతులు చూచుకొనవచ్చును.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిశీవరు - నెల్లూరు.

నెల్లూరు జిల్లా
అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నె. 10/64 రు, బమ్మి వెంకటరమణయ్య - తండ్రి వీరాస్వామి - కోట - గూడూరు తాలూకా ... —ఇజాసాల్వెంటు.

పై నెంబరు ఇజాసాల్వెంటు తాలూకు నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, కోట గ్రామములోని 3 అంకణముల పెంకుటియిల్లు, 3 అంకణముల పూరియిల్లు, ఖాళీ స్థలము యీ అఫీసులో 17-2-66 తేది పగలు 2 గంటలకు బహిరంగ యీలము వేయబడును. యిస్తిహారు, వేలం షరతులు యీ అఫీసులో చూచుకొనవచ్చును.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిశీవరు - నెల్లూరు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు మాఘ శుద్ధ చతుర్దశి
శుక్రవారం 4-2-1966

కేరళ కల్లోలం

గత శుక్రవారంనాడు తిండికొరతకు నిరసనగా కేరళలో ప్రారంభమైన 'బంద్', కల్లోలంగా పరిణామంచెంది, ఆ రాష్ట్రాన్ని సంక్షోభంలో ముంచివేసింది. కేరళ అంటే విద్యావిషయంలో దేశంలో మొట్టమొదటిగావచ్చే అభ్యున్నతినందిన రాష్ట్రం. విద్యావంతులు అత్యధికంగా వున్న ఆ రాష్ట్రంలో జరుగుతున్న అరాజకచర్యలుచూస్తే విచారం కలుగుతుంది. చదువుకున్నవారే సంఘ విద్రోహచర్యలకు పూనుకుంటే దేశంగతి ఏమికాను అని చింతకలుగుతుంది.

రైలుకమ్మెలు పీకివేశారు; రైలుస్టేషను ధ్వంసంచేశారు; బస్సులను తగులబెట్టారు; ఆఫీసులమీద దాడిజరిపారు; బజులను మూతవేయించారు; పత్రికల ఆఫీసులను ముట్టడించారు; ప్రశాంతంగా వుండమని విజ్ఞప్తి చేయబోయిన అరకలెక్టరుమీద రాళ్లుగొట్టారు... రౌడీజం ఒక్కసారిగా విజృంభించింది, ఆ రాష్ట్రములో రాజ్యంచేసింది. ఈనాటికీ ఆ మంటలు చల్లారలేదు.

ఆహారంవిషయంలో కేరళ క్లిష్టపరిస్థితుల్లోనేవుంది. అసలు ఎప్పుడూ రాజకీయంగానేగాక, ఆహారానికి సంబంధించికూడా కేరళ పెద్ద సమస్యారాష్ట్రం. అది తిండికి వరాయి రాష్ట్రాలమీద ఆధారపడవలసిందేకాని, స్వంతంగా ప్రతికేలవకాశం లేదు. ఇతరరాష్ట్రాలనుండి బియ్యం నిరంతరం సరఫరాఅవుతుంటేనే కేరళీయులకు పూటగడుస్తుంది. దేశానికే ఆహారకొరత ఏర్పడినవుడు; ఇరుగుపొరుగు రాష్ట్రాలైన మద్రాసు, మైసూరులే గడ్డుపరిస్థితులను ఎదుర్కోవలసివచ్చినవుడు, కేరళసమస్య ఎంత ఆందోళనకరంగా వుంటుందో పూహాకందనివిషయంకాదు. కాని కష్టంవచ్చినవుడు ఓర్పుతో, సహనంతో, ఏదోవిధంగా బయటపడుటకు ప్రయత్నించాలకాని, వున్న సమస్యకు తోడు మరొకసమస్యను సృష్టించుకొని, రెంటితో దిరికిపోవడం విజ్ఞతకాదు. విద్యావంతులు, వివేకవంతులు, రాజకీయపరిజ్ఞానవంతులైనకేరళీయులు అనుసరించవలసిన వద్ధతి కాదు; ఎవరో మూఢులు చేయవలసినవని.

కేరళలో ముందు మనిషికి రోజుకు 160 గ్రాముల రేషన్ నిర్ణయించారు. దాన్ని వున్నట్లుండి 120 గ్రాములకు తగ్గించివేశారు. 160 గ్రాములను మన తొలతల్లో చెప్పుకోవాలంటే నవటాకుకంటే కొంచం ఎక్కువ. 120 గ్రాములంటే సరిగా నవటాకు; అంటే శేరులో ఎనిమిదవభాగం. చిన్న పిల్లలకుకూడా సరిపోనిరేషన్ యిది. పాతిక ఆకలికూడా తీరని ప్రజలకు కడుపు మండడంలో ఆశ్చర్యం లేదు, అది అసహజంకూడా కాదు. ఎవ్వరైనా సానుభూతి చూపవలసిన దయనీయమైన పరిస్థితి అది. దేశంలో ఎక్కడా రేషన్ తగ్గించకుండా, అసలే రాజకీయంగా కల్లోలితంగావుండే ఈ రాష్ట్రంలో మాత్రం తగ్గించడంలో ప్రభుత్వ అనాలోచిత, అనుభవ శూన్య వైఖరి ప్రస్ఫుటమవుతుంది. మొదలే తమకు దుక్కెదురుగావున్న ఆరాష్ట్రం విషయంలో, ముఖ్యంగా ప్రజలందరికీ సంబంధించిన ఆహారంవంటి సమస్యల విషయంలో, కేంద్రంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ మెలకువతో, జాగ్రత్తతో వ్యవహరించవలసింది పోసిచ్చి, ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదులు సైతం ఆ వుద్యమంలో చేరక తప్పని సంకటపరిస్థితులు కల్గించడం శోచనీయం. 'బంద్' ప్రారంభిస్తామని ప్రకటించిన తర్వాత, వుద్యమం ప్రారంభించిన తర్వాత తొందరపడడం, ఆరాష్ట్రంనుండి ఈ రాష్ట్రంనుండి బియ్యాన్ని హుటాహుటి తరలించేబదులు; ఆ తొందరపాటును, ఆ తరలింపును ముందే చేసివుంటే ఎంత బాగుండేది? అలాంటి అప్రమత్త చర్యవల్ల కటిల రాజకీయమైన కమ్యూనిస్టు ద్యమం ఎంతగా దెబ్బతినిపోయి వుండేది? ఆపత్సమయంలో ఆదుకున్నారనే ఆదరభావం ఆ ప్రజలలో కాంగ్రెస్ పట్ల ఎంతగా కలిగివుండేది? చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకునే మన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఎప్పుడూ ఇలాంటి అనర్థాలకు దారి తీస్తుంటవి.

కేరళ వుద్యమం కేవలం ఆహారంకొరకు ప్రారంభమైందికాదు, వెర్రితలలు వేసింది కాదు. క్షుదార్తి సామాన్యప్రజల సమస్య అయితే; రాజకీయమైన దాహం అవకాశం కొరకు కొంగజపం చేస్తుండిన కమ్యూనిస్టులసమస్య అయింది. ఈ ఆహారలోటు పరిస్థితిని కమ్యూనిస్టులు చాల చక్కగా వినియోగించుకున్నారు. రాజకీయపార్టీలు ప్రారంభించిన 'బంద్' విద్యార్థుల చేతులలోపడి ఈ నాటికీ అరాజకం స్వైరవిహారం చేస్తున్నదంటే, దీని వెనుక కమ్యూనిస్టు విచ్ఛిన్న శక్తులు వున్నవనేది స్పష్టం. అసంతృప్తి వున్నచోట కమ్యూనిస్టులుండడం ఆశ్చర్యం కాదు. కాని కాంగ్రెస్ వాదులనేవారు కూడా ఈ వుద్యమంలో తలదూర్చడం విపరీతమైన విషయం. ఇలాంటి ఆందోళనలు, వుద్యమాలు శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రారంభమైవా, తర్వాత తర్వాత సంఘవిద్రోహశక్తుల హస్తగతమవుతాయనేది గతంలో రుజువైనసత్యం. ఉద్యమం ప్రారంభించినవారు పశ్చాత్తాపపడడంతప్ప, చేయగలదేమీ వుండదు. విస్తృతమైన ప్రాతిపదికమీద వుద్యమాన్ని ప్రారంభించేముందే, రాగల పరిణామాలనుగూర్చి ఆలోచించడం, వూహించడం అవసరం. రాగల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టులు వ్యవహరిస్తే, ప్రజాభిమానాన్నంతా వారే పొందుతారేమోననే వుద్దేశ్యంతో, కాంగ్రెస్‌వారూ అందులో దూరారు. తర్వాత తాము వుపసంహరించుకొని, చింతించి, ప్రకటనలోచేసి లాభం లేకపోయింది. ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ వాదులకు ఇదొక హెచ్చరిక కావాలె.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానియైనక్షణం నుండి కేరళ ఆహారసమస్య విషయంలో అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తున్నది. మిగుల రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రతించి, కేరళకు బియ్యంపంపే ఏర్పాటు చేస్తున్నది, ఆహారమంత్రిత్వశాఖ స్టేట్ మంత్రిత్వాన్ని కేరళీయుని చేతిలోనే పెట్టింది. రేషన్ 20 గ్రాములు పెంచింది. ఇవన్నీ కేరళ రాజకీయవాదులలో, ప్రజలలో విశ్వాసం కల్గించగల చర్యలు. ఆంధ్ర, మద్రాసు వగైరా రాష్ట్రాలనుండి ఎంత త్వరితంగా బియ్యం తరలిపోయినా, కేరళలో విధ్వంసక కృత్యాలు అంతంకాకపోతే, ఆ బియ్యం వారికందే అవకాశంలేదు; వారి ఆకలి చల్లారేమార్గం లేదు. అందువల్ల తక్షణం తమ ఆహారకొరత తీరాలంటే, బాధ్యతాయుతులైన కేరళీయులు అరాజకశక్తులను అదుపులో పెట్టుకోవాలె; ప్రశాంత పరిస్థితులను నెలకొల్పుకోవాలె; తమకై రైళ్లలో వస్తున్నబియ్యం నేరుగా తమచేట్లకువచ్చే వీలు కల్పించుకోవాలి. ఆహారసమస్య ఆధారంగా, ప్రజల అసంతృప్తిఆధారంగా అరాజకాన్నికల్గించే నీచమైన, హేయమైన ప్రవృత్తిని కేరళ రాజకీయ పార్టీలు విడనాడాలె. అప్పుడే దేశంలోని యితర ప్రాంతాలకు, ముఖ్యంగా మిగులు రాష్ట్రాలకు కేరళపట్ల సానుభూతి కలుగుతుంది, సహాయం అందుతుంది. కేరళ రాజకీయపార్టీలు, ప్రజలు ఇకనైనా విజ్ఞతతో, వివేకంతో వ్యవహరించగలరనే ఆశిస్తాము.

కేంద్రప్రభుత్వంకూడా కేరళ రేషన్ పరిమితిని పూర్వంవలె 160 గ్రాములకు పెంచి, దానికితగిన ఆహారధాన్యాలను అలస్యం లేకుండా సరఫరాచేస్తూ, ఆ ప్రజల అసంతృప్తికి అస్కారంలేకుండా చేయగలదని విశ్వసిస్తాము.

—

ఈ వారం విశేషాలు

కేరళకు గవర్నరుగా హిమాచలప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరుగావున్న శ్రీ భగవాన్ సహాయ్ నియమింపబడ్డారు. ఇప్పుడావదవిలోవున్న శ్రీ అజిత్‌ప్రసాద్‌జైన్ రాజీనామాచేసినసంగతి పాఠకులకువిదితమే.

మొన్న త్రివేంద్రంలో పత్రికలవారితో మాట్లాడుతూ క్రితంలో స్వర్గీయ సుభాస్ చంద్రబోస్ అధిష్టానవర్గం అభిమతానికి వ్యతిరేకంగా ఎన్నికయ్యారని, మొన్న శ్రీ మొరార్జీదేశాయ్ పార్టీప్రధానిగా ఎన్నికైతే కాంగ్రెస్‌అధ్యక్షుడుగా శ్రీ బోస్ రెండవసారి ఎన్నికైన నాటిపరిస్థితులు పునరావృతం అవుతాయని జంటా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికగురించి కొన్ని వివరాలుచెప్పాడు. ఎన్నున్నా శ్రీ సహాయ్ వచ్చి తనపదవినుంచి చార్జివుచ్చుకునేంతవరకు, తాను సమర్పించిన రాజీనామాను రాష్ట్రపతి అంగీకరించినప్పటికీ అంతదాక వారు గవర్నరుగానే వ్యవహరిస్తారుగనుక ఆ పదవిలోవుంటూనే ప్రత్యక్ష పార్టీరాజకీయాల, వాటికిసంబంధించిన విషయాల గురించి ప్రకటనలుచేయడం శోచనీయం. ఇది గవర్నరుపదవిని కించపర్చడమే అవుతుంది. ఇది పొరమని జైన్ గుర్తించకపోవడం దారుణం.

' ' '

భారతదేశ సాయుధబలాల అధిపతి నుంచి జనరల్ జె. ఎన్. చౌదరి రిటైరవుతున్నారుగనుక శ్రీ పి. పి. కుమారమంగళం ఆ పదవికి నియమితులైనారు. శ్రీ చౌదరి కాంగ్రెసు తొలి అధ్యక్షులు స్వర్గీయ రమేష్‌చంద్ర బెనర్జీ మనుమడు కాగా శ్రీ కుమారమంగళం మద్రాసు ముఖ్యమంత్రిగాను, కేంద్ర మంత్రిగాను ఆ తర్వాత మహారాష్ట్ర గవర్నరుగాను పనిచేసిన డాక్టరు పి. సుబ్బరాయన్ కుమారుడు. శ్రీ కుమారమంగళం వయస్సు 53 సంవత్సరాలు. శ్రీ చౌదరినుండి జూన్ 10 తేదిన చార్జి తీసుకొంటారు.

' ' '

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ హత్యకేసులో ప్రధాన నిందితుడైన సుచాసింగ్‌ను నేపాల్ ప్రభుత్వం ఇండియాకు యెట్టకేలకు అప్పగించింది. ఇప్పటికి సుమారు ఏడాదిక్రితం అతడు ఇండియన్ పోలీసులనుంచి తప్పించుకొనిపరారై పశ్చిమ నేపాల్‌లో పట్టుబడినాడు. ఇప్పుడు నేపాల్ అధికారులు ఖట్మండూ విమానాశ్రయంలో సుచాసింగ్‌ను పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఎం. ఎన్. రాయ్ సతీమణి శ్రీమతి ఎలెజారాయ్ హంతకుని తర్వాత నేపాల్ ఇండియాకు ముద్దాయిని అప్పగించడం యిది రెండోసారి.

' ' '

తాష్కెంట్ ఒప్పందం తర్వాత ఇండియా-పాకిస్తానులమధ్య సద్భావ వాతావరణం ఎంతగా ఏర్పడుతున్నదో సరిహద్దువార్తలు తెలియజేస్తున్నాయి. ఉభయదేశాల సైనికాధికారులు స్నేహపూర్వకంగా కలుసుకొంటున్నారు, కరచాలనం చేసుకొంటున్నారు. పాకిస్తాన్ వారు తమ దేశంలో తయారైన సిగరెట్లు మనవారికి పంపితే, మనవారు వారికి గ్రామఫోనుసెట్లను బహూకరించారు. మనవారు పాక్‌సేనలకు 'ఈద్'పండుగ శుభాకాంక్షలు పంపితే, వారు మనసేనలకు రిపబ్లిక్‌దినోత్సవాభినందనలుపంపారు. మొత్తం యుద్ధవిరమణ, ఉపసంహరణకార్యక్రమం, స్నేహపూర్వకంగా, సక్రమంగా సాగిపోతున్నదనే చెప్పాలి. ఈనెల 18 తేదికి సైనిక నిర్మాణాల తొలగింపు, ఆ పిదప వారంలోపల్లో వుపసంహరణ పూర్తికానున్నాయి. హాజీపీర్‌కనుమ, తిత్వాల్ రంగాలనుంచి మనవారు వుపసంహరించుకోవడం కొందరిలో కొంతచేదీ పుట్టించినా, అది క్రమేణా చల్లారిపోతున్నదనేచెప్పాలి.

' ' '

అయితే యీ వుభయసేనల వుపసంహరణల వాతావరణంమధ్య ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ మొన్న రేడియో ప్రసంగంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిశీలన ప్రారంభింపచేయాలని ప్రకటనచేయడం వొక అపశ్రుతిగానే వినపడుతున్నది. తమ ప్రజల్లో కాశ్మీర్‌పై యిన్నేళ్లుగా ఆవేశకావేషాను పెంచి పోషిస్తూ వచ్చిన పాక్ ప్రభుత్వం యిప్పుడు వక్కసారిగా దీన్ని వదలివేయడం సాధ్యమా? వారిని సంతృప్తిపర్చడానికే అయూబ్ యీ కాశ్మీర్ ప్రస్తావనను తీసుకొనివచ్చాడా? ఏమైనా ఇండియా వేయికళ్లతో తన విదేశాంగ విధానాన్ని మలచుకొంటూ రావాలి!

' ' '

ఇటీవలదాక అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ముఖ్యులందరూ 'డిటెన్షన్'లోవుంటూ, వారిలో ముఖ్యుడైన శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌మాత్రం బయట వుంటూవచ్చారు. వారినికూడా మొన్న త్రివేంద్రంలో అరెస్టుచేశారు.

' ' '

ఎన్నికలు రాబోతున్నవి. ఇక యిది ప్రధానంగా ఎన్నికలసంవత్సరమే అయికూర్చుంటుంది. వచ్చే జనరల్‌ఎన్నికలలో పార్టీఅభ్యర్థులను నిర్ణయించే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం ఈ మే నెలలో ఏర్పాటు కాబోతున్నదట. ఆ మీదట పార్టీ టిక్కెట్లకోసం వేట ముమ్మరంగా ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డే ఎన్నికలసంఘంగా మారిపోతుంది. ఈ బోర్డులోవుండే 8 మందిగాక, ఎన్నికల సంఘానికి మరి ఐదుగురిని ఏ. ఐ. సి. సి. ఎన్నుకుంటుంది. ఈ ఐదుగురు ఎన్నిక నిమిత్తం ఏ. ఐ. సి. సి. సమావేశం మేలో జరుగుతుందట. పార్లమెంటరీబోర్డులో శ్రీ లాల్‌బహదూర్ మృతి ఫలితంగా ఒక ఖాళీ ఏర్పడివుంది. బోర్డులోని మిగిలిన సభ్యులు – శ్రీయుతులు కామరాజ్, మొరార్జీ, జగ్జీవనరామ్, శ్రీమతి ఇందిరాగాంధీ, పాటిల్, చావన్, ఫకురుద్దీన్‌అహమద్.

' ' '

ఎన్నికలు సమీపిస్తున్నవి గనుక అతివాద కమ్యూనిస్టులపై కేంద్రం వైఖరి ఎట్లుండబోతున్నది అనే విషయమై కొంత ఆసక్తి సహజంగా వుంటుంది. ఈ పరిస్థితిలో అతివాద, మితవాద కమ్యూనిస్టుల మధ్య ఐక్యత సాధించేదానికి రష్యా పార్టీ నాయకుడు సుస్లోవ్ ప్రస్తుతం మాస్కోలో చికిత్సపొందుతున్న శ్రీ సుందరయ్య సంప్రతింపులు జరిపారనీ, దీని ఫలితంగా శ్రీ డాంగే నాయకత్వానగల మితవాద కమ్యూనిస్టులపట్ల అతివాదులు తమ విధానాన్ని నిర్ణయించుకునేందుకు మొత్తం ఆ పార్టీ విధానాలు, ఎత్తుగడల కార్య

—కొరవ 12-వ పేజీలో

లోకసంచారి

మాస్కో చర్చల మర్మం?

రైటిస్టుల రాజీతీర్మానానికి అంత ర్జాతీయ సంకేతం వున్నదా?

సోవియట్ రష్యా కమ్యూనిస్టుపార్టీ, భారతకమ్యూనిస్టుపార్టీ కలిసి చర్చలు సాగించెదరట. ఇందుకై తొమ్మిదిమంది ఇక్కడినుంచి వెళ్ళెదరట. ఇందులో అందరూ రైటిస్టులేనా, లేక లెఫ్టిస్టు లున్నారా? లేక లెఫ్టిస్టుల అభిమాను లున్నారా? ఆపేర్లనుబట్టి ఎవరు ఎవరో సరిగా తెలియడంలేదు.

ఇంతకుమునుపే మాస్కోలో బడాభాయి నుస్లావ్ ద్వారా సుందరయ్యతో సంప్రదింపులు జరిగినవనీ, ఆకమీద



శ్రీ సుందరయ్య

మాస్కోలో రాజకీయ మంత నాలుకూడా జరిగాయా?

భారతకమ్యూనిస్టులు చైనా - రష్యా లకు మధ్యేమార్గాన్ని అనుసరిస్తారనీ అన్నారు.

భారత (రైటిస్టు) కమ్యూనిస్టుపార్టీ గావించిన చైనా-రాజీ-భావకు తీర్మానానికి ఒక విధంగా అంతర్జాతీయ సంకేతం వున్నదని భావించవచ్చునా?

ఈ రాజీవాంఛకు ప్రబలమైన హేతువులు రెండున్నవి. ఒకటి: రష్యా-చైనా వివాదం ప్రపంచంలో ఎర్రటి కూటపు బలాన్ని క్షీణింపజేస్తున్నది. రెండు: భారత దేశంలోని రెండు క-పార్టీ లేకంగాక పోతే, ఎన్నికలలో ఎన్నదగిన ప్రతి పక్షంగా క-పార్టీ అనేది రాణించడం అసంభవం. ఇవి రెండూ కలిస్తే, ఇతర వామపక్షాలను కల్పుకుని, ఈ ఏకమైన పార్టీ కాంగ్రెస్‌ను ఎదుర్కొని దానికి రావచ్చును. కాంగ్రెస్ పాలనలమీద కోపంలేకున్నా, ఆ సంస్థను పాలించే వారిమీద కోపంతో దేశంలో జనాలా, పూర్వం కేరళలోవలె, ఈసారి దేశమంతటా ఒక ప్రయోగంచేసినా చేయవచ్చుననే ఆశాభావంకూడా లేకపోలేదేమో?

ప్రస్తుతం కేరళలోని అవివేకపు ఆహార విధానంవలన కేరళ కాంగ్రెస్‌తోసహా అన్నిపక్షాలు కేంద్రానికి ఎదురుతిరిగినవి గదా! ఇప్పుడు వరుగెత్తే స్పెషల్ ఆహారపురైళ్లు ఇంతకుమునుపు పరుగెత్తనన్నవా? దేశంలోని పరిస్థితిని గురించి మన కొత్త ప్రధానికి ప్రథమంగా ఈ మేల్కొల్పు రావడం మంచిదే. 1967 లో రాబోవు సంరంభానికి ఎంత జాగ్రత్త పడవలెనో తెలుస్తున్నది. ఇది మంచి పరిణామమే.

• • •

మాస్కో చర్చలలో దేశాభిమానం గల కమ్యూనిస్టులైనా ఒక్క సంగతి గుర్తుంచుకోవలెనని మా విజ్ఞప్తి. ఇండియాలో, చైనాలో, రష్యాలో బలమైన కమ్యూనిస్టురాజ్యాలువస్తే, భారతరాజ్యం చేయబోవునని ఏమిటంటే టిబెట్టును పునః ఆక్రమించుకుంటుంది-రష్యా కనుసన్నలో!

కమ్యూనిజం ప్రపంచవ్యాప్తమైన కార్మిక - కర్షకోద్యమంకాదు, చైనా వున్మాదం విప్లవోత్సాహంకాదు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి!-అని పలికే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలేదు.

నిజానికి ఈనాడు ప్రపంచ కమ్యూనిస్టులనుకల్పే ప్రపంచసంస్థలేదు. గాంధిని కాల్చినవారు భారతప్రభుత్వంలో జొరబడి గాంధి తత్వానికి దేశంలో పట్టులేకుండా చేసినట్లే, బోల్షివిక్కులు రాజ్యాధికారం చేపట్టినపిదప క్రమేపీ ప్రపంచ కమ్యూనిస్టు ద్యమం క్షీణించింది. కోమింటర్నును (Cominturn-communist international- ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ.) ప్రధానం సహజీవనాది కామ్రేడ్ (?) స్టాలిన్ రద్దుచేశాడు.

—తరువా 8 వ పేజీలో

గ్రామ్సు : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

※ రెడ్డీస్ కాఫీపొడి

※ భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి.

భారత - పాక్‌సీమల సమైక్యత

—మన ఉపఖండపు సౌభాగ్యానికి అవసరం

రష్యా - అమెరికాల సహజీవనం

—లోకానికి నేడిది ముఖ్యం

"శాస్త్రీజీ అడుగుజాడలలో నడిచెదను"-ఇందిరాగాంధి. ధన్యోస్మి.

శాస్త్రి చేసినవి రెండుపనులు-తన ప్రాణాన్ని పణంగా ఒడ్డి-

ఒకటి: భారత-పాక్ మైత్రికి సోపానము.

రెండు: అమెరికా-రష్యాల సామీప్యం.

మన ఈ వుపఖండం మనుగడకు, లోకకల్యాణానికీ ఈ రెండూ ముఖ్యం.

ఒకదానివలన రెండవది సాగినది. తాష్కెంట్ విజయాన్ని సాధించి శాస్త్రి కీర్తికాయుడైనందువలననే, ఢిల్లీలో అమెరికా ఉపాధ్యక్షుడు రష్యా ప్రధానిని పెతుక్కుంటూ వెళ్లి తాష్కెంట్ సాధనకై అభినందించాడు.

• • •

నిజానికి ఈ మన వుపఖండపు సౌభాగ్యానికి పునాది భారత - పాక్ మైత్రి. ఇందుకు శాస్త్రి సోపానంవేస్తే, సౌధాన్ని చేరడం ఇందిర కర్తవ్యం. ఇక మనమైత్రికి

వాతం... వాతం...

వీరభద్రమ్మూర్తి

ఏమీ అడ్డంరాకూడదు. కాశ్మీరైనా సరే ఆటంకం కారాదు. శరీరాలు రెండైనా, మానసారేకమేనన్నట్లుగా, దేశాలు వేరైనా విధానారేకమై నడిస్తే, ఈ రెండుదేశాలకు మధ్య యెట్టి సమస్యా అడ్డురానేరాదు. భారత-పాక్ సీమలలో ఆ సమైక్యభావం వుత్పన్నం గావడానికైసాధనజరగవలెను.

ఇందుకు దొంగ దోపిడి నాయకులు, మూర్ఖాతిమూర్ఖులైన అతివాదులు సాయపడలేరు. ప్రాజ్ఞులై రైర్యస్థైర్యాలతో సమస్యలను పరిష్కరించగల శక్తిని సంపాదించిన ధీమంతుల అండదండఅవసరం. మహారాజ నైతిక నైపుణ్యంతో ప్రవర్తించవలసిన సమయమిది. అందువలన, అట్టి నైపుణ్యం ఎక్కడవున్నా, వెతికి దానిని ప్రకాశింపజేయవలెను.

• • •

అచిరేణ రష్యా-అమెరికాల సహజీవనం (పరస్పర ద్వేషభావంతోకాదు) ప్రేమ భావంతో - నేడవసరమైనది లోకానికి. మనతో అది ఆరంభం కావడం చరిత్రాత్మకం.

భారత-పాక్ మైత్రి ఈ రెండు రాజ్యాలకూ ముఖ్యం. కారణాలువేరు - పర్యవసానం ఏకం. విభిన్న హేతువులవలన ఈ అగ్రరాజ్యాలకు మనమైత్రి ముఖ్యంగనక, దాని సాధన సులభమైనది. తమద్వారా యిది జరగవలెనని అమెరికన్లు అకిందారు, కాలేదు, కనుక తమ విరోధివలన తమ సంకల్పం నెరవేరింది గనక అమెరికన్లు ఆనందించారు.

ఇటువంటి ప్రబలమైన ఉమ్మడి అవసరం ఇతరత్రా పుటములకూ కన్పించలేదు గనక అయా ప్రదేశాలలో మారణ హోమాలు (చిన్న యెత్తున) జరిగినవి. లావోస్‌లో, కాంగోలో అంతేగదా జరిగినది? క్యూబాలో ఆఖరు నిముషంలో దైవం సమ్మతిని ప్రసాదించిందిగనక, ఉభయులకు భ్యాతివచ్చేవిధంగా సమన్య తాత్కాలికంగా పరిష్కారమైనది. ప్రళయం తప్పింది. వియత్నాంలో ఆ జ్ఞానంలేకనే ఇంతవరకూ వచ్చింది.

ప్రపంచంలో శ్రుతియుక్తిగావుండే దేశాలలో మన కీర్తిపతిష్ఠలు తాష్కెంట్ మూలాన పెరిగినవి. ఐతే ఈఒప్పందం ఎట్లా సార్థకమైనది? మన పుటయులో (భారత్-పాకిస్తాన్) ఎవరిపక్షంగా రష్యా పల్కినా, అది సార్థకమయ్యేదికాదు. ఆ

—తరువా 11-వ పేజీలో

ఓ తెలుగుభాషా! నీకు దిక్కేది?

తెలుగులో పరిశోధనచేస్తున్న అమెరికన్ యువకుడు

నెల్లూరులో ఒకపరిచయం



శ్రీ ఆర్. ఎం. చల్లాగారు మొన్న 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మన రేడియో తెలుగు కార్యక్రమాలగూర్చి వ్రాస్తూ 'రేడియో కళాశాల' అనేపేరుతో జరుగుతున్న ఘోరమైన అపచారాన్నిగూర్చి వ్రాస్తూ ఆ సందర్భాల్లో తెలుగుభాషకు జరుగుతున్న ఘోరమైన అన్యాయాన్ని నిశితంగా విమర్శించారు.

అనాటి 'రేడియో కళాశాల' కార్యక్రమానికట అధ్యక్షపీఠాన్ని అలంకరించిన ప్రొఫెసర్‌గారు మొట్టమొదటగా మాట్లాడిన వాక్యం యిదట: "అనాదిగా ముప్పయి సంవత్సరాలనుంచి ..." రామ రామ ప్రొఫెసర్‌గారే యిట్లాంటి వాక్యాన్ని ప్రయోగిస్తే ఇంకేముంది? అనాదిగా ఏమిటి? మళ్ళీ ముప్పై సంవత్సరాలనుంచి ఏమిటి? ఇలాంటి వాళ్లంతా ప్రొఫెసర్లైతే ఇక తెలుగుభాష యేంకాను? 'విద్యార్థి' అనేమాటను వొక్క విద్యార్థీ సరిగా వుచ్చరించలేదట! ఒకాయన 'విధ్యార్థి'; ఇంకొకాయన 'విద్యార్ది'; మరొకాయన విద్యార్థి అని పలికారట. ఇంకొకాయన 'విధము' అనేదానికి 'విదము' అన్నాడట. 'వాదన' అనేదానికి 'వాధన' అని వుచ్చరించాడట. తెలుగుపదాల వుచ్చారణలో మాండలిక భేదాలు లేకపోలేదుకాని కాస్త చదువుకున్న వారిలోకూడా యిన్ని గందరగోళాలా? ఓ తెలుగుభాషా! నీకు దిక్కేది? దేశభాష లందు తెలుగులెస్స అని అన్న భాషకు యిన్ని తిప్పలా? మన పాఠశాలల్లో, కళాశాలల్లో తెలుగుభాషను యిట్లా బోధిస్తున్నారా? చూడబోతే ఇంక కొన్నాళ్లుపోతే తెలుగుభాషనుగూర్చి విదేశాలవాళ్ళు వ్రాసిన పుస్తకాలే నయమనిపిస్తాయా? వ్యావహారికమని, శిష్టవ్యావహారికమని, గ్రాంథికమని, వీరగ్రాంథికమని — యిట్లా గిల్లికజ్జాలాడుకుంటూవున్నారు మన పండితులు, కళాశాలల అధ్యాపకులు.

మొన్నీమధ్యనే నెల్లూరుకు వొక అమెరికన్ అబ్బాయి వచ్చాడు. తెలుగు నేర్చుకున్న అమెరికన్ అబ్బాయి. తెలుగు

—తరువా 11-వ పేజీలో

In the Court of the Dt. Munisiff, ADONI.

E. P. No 104 of 1965. O. S. No. 48 of 1964.

Between:-

Annaji Laxmi Reddy —Decree Holder.

AND

1. Upadesi Yesappa 2. Francis —J. Debtors.

Take notice that the lands belonging to the J. Ds. as mentioned in the Schedule hereunder will be sold in public auction on 11—3—66 in the premises of the court of Dt. Munisiff, Adoni between 11 A. M. to 5 P. M. Intending bidders my take part in the auction.

SCHEDULE:- Lands situate in the Registration Dt. of Kurnool in the sub-registration Dt. of Alur, with the following particulars, in Muddunagiri Village.


S. No.	A. C.	Taram	Kulam
(1) 210-A	1—57	రూ. 2—45 పై.	45.
(2) 222	5—06	రూ. 3—30 పై.	,,
(3) 223-A	0—46	రూ. 0—35 పై.	,,
(4) 237	4—08	రూ. 2—75 పై.	,,
(5) 220	3—62	రూ. 2—45 పై.	,,
(6) 221-A	2—33	రూ. 0—80 పై.	,,
(7) 248	7—10	రూ. 7—00 పై.	,,
(8) 221-B	2—10	రూ. 1—45 పై.	,,
(9) 236-A	3—19	రూ. 2—10 పై.	,,

—K. Md. ISMAIL, Advocate for D. H.

నెల్లూరు రైతాంగం ఘోష!

పంటలు పూజ్యం: లెవీ నిర్బంధం

రైతులు ధాన్యం లెవీ ఇవ్వగలిగివున్నారా?
ఇవ్వగలిగినవారివి ఏజంట్లు తీసుకోగలుగుతున్నారా?
రైతులనెందుకు ఇట్లా బాధపెడుతారు?



న్యంతవుపయోగానికి దిబ్బెడుబియ్యం తినుకపోతున్నా పొలిస్‌జాలం ఎక్కువగా వుందనే అలజడి అమర్య యిక్కువగా వుండినది. ఆ అలజడి ఆధారంగా మా వ్యంగ్య చిత్రకారుని వ్యాఖ్య

వినాడూ ఎరుగని దుస్థితిలో, దీనా వస్థలో నెల్లూరుజిల్లా రైతాంగం ఈనాడు పడిపోయింది. మెట్టకాలాకాలంలో వర్షా భావంవల్ల దుర్భిక్షం పీర్యడింది. అకాల వర్షంవల్ల డెల్టాలో పంటలు అపారహిత మైనవిధంగా దెబ్బతిని పోయాయి. పండిన పంట అమ్మిన వ్యవసాయదార్లుకూడా బాలదు; భోజనానికి అంతకుముంజే దిగ లవు. ఇక ప్రభుత్వం విధించిన నిర్బంధ లెవీకి ఎక్కడనుండి తెచ్చియిస్తారు? ఉన్న ధాన్యాన్ని లెవీకి నమర్పించుకొని ఉపగ పోయేనంవత్సరంలో తానేమించేస్తాడు? ఒక వేళ లెవీకి యివ్వగలిగినరైతులవద్ద, వుడ్ కార్పొరేషన్ నష్టపిఐంట్లు నకాలంలో వక్రమమైన విధంగా లెవీధాన్యం తీసుకో గలుగుతున్నారా? తీసుకున్నవాటికి డబ్బు యివ్వగలుగుతున్నారా? ఈ పరిస్థితులు రైతాంగంలో తీవ్రమైన కలవరాన్ని కల్గి స్తున్నది. ఎంత నష్టంవచ్చినా, ఎంతకష్టం కలిగినా, ఎన్ని నిర్బంధాలకు గురియైనా తమలో తాము తలపోసుకొని, 'ప్రాప్తం' సిద్ధాంతంతో నమాధానపడి, నోరు మూసు కొని పడివుండే స్వభావంగలవర్గం రైతాంగంకాబట్టి, ఈనాడు వల్లెల్లోవున్న అలజడి, అందోళనరూపంలో, వుద్యమం స్థాయిలో ప్రజ్వరిల్లలేదుకాని, లేకుంటే అందోళనావరణం కేరళశేమి తినిపోని పరిస్థితి నెల్లూరుజిల్లాలో తాండవిస్తున్నది.

పంటలపరిస్థితి

పంట దుస్థితినిగూర్చి ముందేచెప్పాము. డెల్టాప్రాంతంలో ప్రీగ్రామాన్నిగూర్చి వినటోయినా, ఏ రైతును కదలించినా ఒకే మాట, ఒకేకథ– దిక్కుతోచని దీనావస్థ! ఎకరాకు 25 తూముల ధాన్యం పండిన రైతు ఈ నంవత్సరం అదృష్టవంతుడు. ఈ నంవత్సరం గరిష్టపంట అది. ఇక కని ష్టంగా చూద్దామంటే, ఎకరాకు రెండు తూములైన భూములుకూడా వున్నవి. నెల్లూరు తాలూకాలోని ఒక గ్రామంలో కోర్టువారంగా వేలంగావలసిన పది ఎక రాలపైరును కోయిస్తే పిడువుట్లు అవుతా యని అంచనా వేసుకున్నారట; తీరా కొట్టిస్తే మాడువుట్లేఅయ్యాయట. అవదెక రాల పరికోతకే దానిలోవచ్చిన ఫలితం చాలదని ఒకరైతు అన్నాడు. కోవూరు తాలూకాలోని ఒకగ్రామంలో 14 ఎకరా లకు 1½ వుట్టి వచ్చాయట. ఇవిధంగా పంటకు నంబంధించిన అంచనాలు ప్రతి చోట తల్లక్రిందులైనవి; రైతులకంటెవెంబడి సిరుకారింది! తక్కువ వండివా, ఎక్కువ వండినా రావలసిన అదాయం రాకేదనే కారత తప్పితే, పెద్దరైతుల బరుసుబాటు శేమి యిబ్బంది వుండదు. కాని మధ్య తరగతి, దిన్నరైతుల పరిస్థితి మాత్రం దుర్భరమని చెప్పక తప్పదు. మరీ కొలం దార్ల విషయం దయనీయం. పండినపంట మక్తాకుకూడా చాలక, కళ్ళంనుండి వారు వుత్త చేతుల్తో పోవలసివస్తున్నది. ఈపరిస్థితుల్లో డెల్టాలోకూడా పెక్కు గ్రామాలలో కొస్తురెమిసకు అర్హ మైన గ్రామాలు, భూములు అనేక ముంటాయి. డెల్టా కాబట్టి రెమిషన్ ప్రశ్న లేదని అధికారు భావిస్తే అది అన్యాయమే అవుతుంది. ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా వాస్తవిక పరిస్థితులను విచారించడం, పంట కూర్తిగా దెబ్బతిన్నవారికి కనీసం రెమిషనైనాయిచ్చి సహాను పడడం అవసరం.

పంట పరిస్థితి అధ్వాన్నం

పంట పరిస్థితి అధ్వాన్నమైతే, ఇక లెవీ,దానికి నంబంధించిన నమస్యలు రైతుకు తీరని వ్రణ్మార్గరంగా తయారయ్యాయి, తీవ్రమైన పరిణామాన్ని కల్గిస్తున్నాయి. పంటలకు ముందు రూపొందించబడింది లెవీవిధానం. అందువల్ల పంటలు పూజ్యమైన ఈ నమ యంలో దాని పునఃపరిశీలన అవసరం.

ఎకరాభూమి కలిగినవారు మాత్రం లెవీ నుండి మినహాయింపబడినారు. 2 నుండి 3 ఎకరాల వరకు ఎకరాకు షుమారు 4½; 3 మండి 5 ఎకరాలవరకు

—కొరవ 10 వ పేజీలో

కాకి ఎగిరిన కారడవిలో

జింతుజాలం జాడలు, నీడలు

పిడికిలి మించని గుండెలో కడలికి మించిన అనుభవాలున్న

సనకమిడి రాజాసాహెబ్‌గారి పాఠాలు

ఒకరోజు ఉదయాన్నే నేనూ రాజా సాహెబ్ చెరొఒక రైఫిల్ చేతబట్టుకొని అరవిలోవలికి వెళ్తున్నాం.

కటాలున రాజాసాహెబ్‌ను ఏదో ఆకర్షించింది. నిలబడి వ్రేలితో చెట్టుమీది కాకిని చూపించాడు. 'కాకులన్నిచోట్లా వుంటాయిగదా? ఇక్కడి వ్రత్యేకత ఏముంది?' అని వ్రశ్నించాను.

''చూడు డాక్టర్ – దివ్వనలేది చెట్టు మీద వ్రాలింది. అంటే క్రింద, దాన్నేదో భయపెట్టిందన్నమాట. అంతేకాదు, వ్రాలినతర్వాత దాని ముక్కును చెట్టు కొమ్మకేసిరాసి శుభ్రం చేసుకుంటుంది. అంటే క్రింద దేన్నో తింటుందన్నమాట. అ తినేది, ఏదో జంతువు అయివుండాలి. అడవులలో కాకులు, రాబందులు జం అనే పెద్దఈగలు నమీపంలో వుంటే, అ పరిసరాల్లో ఏదో జంతువు కళేబరముండివుండాలి. ఈ దాపుల్లో ఏ గూడెమూలేనందున, అకాకి తినేది, ఏ కటితో, దుప్పో వులివాతవడినదై వుండాలి! కనుక మనం జాగ్రత్తగా దాన్ని నమీపించాలి. అది భయంతో పెకిలేదిం దానివల్ల అ వులే వచ్చి దీన్ని భయపెట్టి వుండవచ్చు ననుకుంటున్నాను. అకలితో అహోరంతింటున్నవులులు అతి వ్రమాదకర మైనవి. కనుక మనమెంతో అ వ్రమత్తతతో నమీపించాలి'' అని చెప్పాడు.

తుపాకులలో తోటాలను పరీక్షించు కొని, సేఫ్టీమీటలు నెట్టుకుని ట్రిగ్గర్లమీద వ్రేళ్లుంచుకుని అడుగుల్లో అడుగులువేసు కుంటూ నమీపించాము.

అక్కడ ఒక పొడపు పై అవశేషా లున్నవి. దానితోక మొదలంటా కొరక బడి ఒకవ్రక్కన వ్రేవుల నీ గుట్టగా ఇంకోదగ్గర వేనివున్నాయి – తలమెద ముందరికాళ్ళ వ్రైవరకు తినేసివుంది. దాన్ని చూస్తూనే రాజాసాహెబ్ ''ఇది పెద్దవులి పని (It is a tiger's kill) అని అన్నాడు. దీన్నిలా వదలివేసిన దానర్థం ఇక వులికి ఈఅవశేషాలమీద అనక్తి లేదన్నమాట'' అన్నాడు.

నాకాశ్చర్యంవేసింది. వులి చంపినదం టాడు. ఇక రాదని అంటాడు. ఇంత నిర్ధారణగా ఇతనెలా చెప్పగలుగుతున్నాడా అని!! నా అనుమానం అతనికి అర్థమయి నట్లుంది, విడమరచి చెప్పసాగాడు.

వేట–వినోదం
*
డాక్టరు
పి. సీతారామారావు

''వులికి ఇంక ఆ జంతువుమీద అనక్తి గాని వున్నట్లయితే ఈలా బయలులో వదలి వెళ్ళదు. అకులలమలతోకప్పిదాచు కుంటుంది. దిబుతవులి అయితే పీటెట్టు వలవల్లోనో వుంచుతుంది. అందువలన, ఇక ఇచ్చటకు రాదని అన్నాను. తోకను కొరికి, దూరంగావేసి శుభ్రంగా తిన్న దాన్నిబట్టి, పెద్దవులి ఈజంతువునువంపిం చన్నాను. దిబుతవులి దిందరవందరగా తింటుంది.'' అతనామాటలు చెప్తుండగా, వ్రక్కన పొదల్లో అలికిడి అయింది.

ఇద్దరం రైఫిళ్లను బుజాలకానించుకుని, అవైపుకు చూచేనరికి,చప్పుడు చేసుకుంటూ పారిపోయింది దుమ్మలగొండి(Hyena). ''అంతేనా? ఇంకా ఏమయినా ఆధారా లున్నవా'' అని అడిగాను.

''డాక్టర్ ఈ అడుగుల అచ్చులు నృష్టంగా పెద్దవులివి. వయసు మళ్లిన మగవులివి. వులి అడుగుల అచ్చులలో మడియ – వ్రేలిముద్ర లుంటాయి. వ్రేళ్ళ అచ్చులు మడిమకన్నా పెద్దదిగా చతురా కారంలో (Squarish) వుండబట్టి మగ వులివి అన్నాను. ఆడవులికయితే అండా కారంలో (Oval) వుంటాయి. ఈ అచ్చు లలో వగుళ్ళు-గీతలున్నాయి. అందువలన వయస్సుమళ్లిన వులివన్నాను. దిబుతవులి పాదాలముద్రలో మడిమ వ్రేళ్ళ ముద్ర లున్నా వ్రేళ్ళ అచ్చులు దిన్నదిగాను మడిమ పెద్దదిగాను వుంటుంది. మగ దిబుత వ్రేలిఅచ్చులు గుండ్రంగాను, ఆడు దిబుతకు బోలగాను వుంటాయి''.

''ఇవి దుమ్మలగొండి పాదాలెందు కనుకోగూడదూ'' అని అడిగాను అట్టా నాన్ని వెళ్ళుబుచ్చుతూ.

దిరునవ్వుతో ''పెద్దవులి, దిబుతవులి కాలిగోళ్లను లోవలికి ముడుచుకుంటాయి. అందువలన వాటిగోళ్ల ముద్రలుండవు. చూడిక్కడ, ఆ దుమ్మలగొండిపాదాలను. వేళ్ళఅచ్చులతోబాటు గోళ్లఅచ్చులుకూడా వున్నాయి. చూడీఅచ్చులు ఎంత తాజాగా వున్నవో!? అంచులు కత్తితో కోసినట్లుగా వదునుగా వున్నాయి. పైనుండి ఇసుక రాల్తూనేవుంది. కాలంగడిచేకొలది, పాత దనం, కన్నిమ్రా ఆ అంచులు మొద్దుబారి వుంటాయి. ఇంకా కాలంగడచినకొలదీ, వాటిల్లో వురుగూవుట్రా ప్రాకిన గీతలూ; గాలికి గడ్డికంపా చేరటం జరుగుతుంది. రోజులుగడిస్తే, సాలెవురుగులు గూళ్ళు కట్టాయి కూడాను. ముఖ్యంగా పేద వురుగులులాంటివి రాత్రిళ్లే బయిటకు వస్తాయి. అటువంటి వురుగుల దాడలుంటే ఒకరాత్రి గడచిందని చెప్పవచ్చు'' అని అడుగుల అచ్చులనిబట్టి, ఏజంతువు నుమారు యెంతకాలంక్రింద వెళ్ళిందీ; ఊహించుకోవచ్చునని చెప్పాడు.

అంతటితో ఆగలా. ఇవి ముందరి పాదాలు. ఇవి వెనకపాదాలు. ఇవి ఎంత దూరంపోయినా ఒకేరకంగా నమానంగా ఉన్నాయి. వులి వీతొందర లేకుండా నిదా నంగా నడుస్తుందన్నమాట. పాదాల

—కొరవ 8-వ పేజీలో

నెల్లూరు మునిసిపల్ ఆఫీసు

వృత్తిపన్ను రేట్లు – ప్రకటన

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి 81 (2) సెక్షను మొదటి అనుబంధము ననుసరించి

1965 నంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి 81-వ నిబంధనయొక్క ఒకటి–రెండు ఉప నిబంధన ననుసరించి నెల్లూరు మునిసిపల్ నరిహద్దులలో చేయు వృత్తులపైన నదరు చట్టములోని 96-వ నిబంధనక్రింద మరియు నదరు చట్టములోని 2-వ షెడ్యూలులోని 17 (1)-వ విధి ననుసరించి పురపాలక నంఘమువారు 20-1-66 తేది నెం. 754 రు తీర్మానములో యిదివరలో యీ అంశములపైగల ప్రకటనల స్థానే యీ క్రింద తెలిపినరీతిగా వృత్తివన్ను రేట్లను 1-4-66 తేది నుండి వసూలుచేయుటకు నిర్ణయించినట్లు ఇందుమూలముగ తెలియచేయబడినది.

తరగతి	నంతత్సర ఆదాయము		నంవత్సరమునకు గరిష్టవృత్తిపన్ను రేట్లు
(1)	రూ. 30,000 లకుపైన		రూ. 250/-
(2)	రూ. 26,000 లకుపైన	30,000 వరకు	రూ. 220/-
(3)	రూ. 24,000 లకుపైన	26,000 వరకు	రూ. 200/-
(4)	రూ. 22,000 లకుపైన	24,000 వరకు	రూ. 170/-
(5)	రూ. 20,000 లకుపైన	22,000 వరకు	రూ. 160/-
(6)	రూ. 18,000 లకుపైన	20,000 వరకు	రూ. 150/-
(7)	రూ. 16,000 లకుపైన	18,000 వరకు	రూ. 140/-
(8)	రూ. 14,000 లకుపైన	16,000 వరకు	రూ. 130/-
(9)	రూ. 12,000 లకుపైన	14,000 వరకు	రూ. 100/-
(10)	రూ. 9600 లకుపైన	12,000 వరకు	రూ. 70/-
(11)	రూ. 7200 లకుపైన	9600 వరకు	రూ. 50/-
(12)	రూ. 6000 లకుపైన	7200 వరకు	రూ. 30/-
(13)	రూ. 3600 లకుపైన	6000 వరకు	రూ. 16/-
(14)	రూ. 2400 లకుపైన	3600 వరకు	రూ. 8/-
(15)	రూ. 1200 లకుపైన	2400 వరకు	రూ. 4/-

యిందుకు ఆక్షేపణలు వున్నయెడల 26-2-66 తేది లోగా దాఖలు కాబడిన యెడల కౌన్సిలువారు విచారించెదరని యిందుమూలముగ తెలియచేయబడినది.

–యస్. యం. మూర్తాజా,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు.



* ఇందుకూరుపేట ఎన్నికలో కమ్యూ నిస్టుల పరాజయం
* కల్లంగడి వద్దుబాబో అని గ్రామస్తులు- వుండితీరాలని ప్రాహిబిషన్ అధికార్లు!
* ధాన్యం దొంగరవాణా: 6 నెలల శిక్ష
* సూళ్ళూరుపేటఅస్పత్రి: ఆటలపోటీలు
* పొదలకూరు ఎన్. జి. ఓ. ల సభ
* గ్రద్దగుంట హరిజనవాడ: రక్షణనిధి

ఇందుకూరుపేట ఎన్నిక

31 తేది వందాయతీ 9 వ వార్డుకు జరిగిన ఎన్నికలో కమ్యూనిస్టులకు మంచి పరాభవమే జరిగింది. కమ్యూనిస్టు అభ్యర్థిగా నామనేషన్ వేసిన శ్రీ ఈదూరు నాగయ్య "హరిజనవాడ ఐక్యతాదృష్టితో నేను వుపసంహరించుకున్నాను. నాటట్లన్నీ కూడా కాంగ్రెస్ అభ్యర్థి ఈదూరు రత్నం గారికి వేయండి" అని ప్రకటించాడు; ఇల్లిల్లూ తిరిగిచెప్పాడు. కాని కమ్యూనిస్టులు మాత్రం "నాగయ్య ఎవడు చిత్తిడా చేసుకోడానికి? మీరంతా నాగయ్యకే ఓటు జేసి గెల్పించండి" అని కొరుకూ కరవత్తాలు పందారు, బాకాలు వూదారు. ఎంత విచిత్రంగావుందో, ఎంత మూర్ఖంగా వుందో చూడండి వీరివాదం. అసలు అభ్యర్థే నేను పోటీచేయడంలేదు అంటే, అతనికే ఓట్లివ్వమనడం ఎంత వితండంగా వుందో చూడండి. అందుకే అవార్డు ఓటర్లు చక్కని గుణపాఠమే చెప్పారు. నలభైఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి రత్నంనే ఎన్నుకున్నారు. న్యాయము, ధర్మము, బలము కమ్యూనిస్టుల పక్షంకాదని, ప్రజల పక్షమని ఆ వార్డు ప్రజలు ఈ ఎన్నిక ద్వారా నృష్టంగా చాటారు. తమ ప్రవాహానికి అడ్డుకట్టవేశాడని, తమ బలుకు బడికి స్వస్తివాచకం పలికించాడని గునుపాటి రామచంద్రారెడ్డిమీద అనవసరంగా విరుచుకపడితే పిండాబం? అక్కను చెళ్ళగ్గక్కితే పిండాబం? ఇందుకూరుపేట గ్రామస్తులు ఎటుమొగ్గుతున్నారో, ఎవరి పక్షం వహిస్తున్నారో, ప్రజాభిమానం ఎవరివట్టవున్నదో ఈ ఎన్నిక చాటింది. ఇక కమ్యూనిస్టు మిత్రులు వీమన్నా అది రంకరోశే!

—కొరవ 12-వ పేజీలో



గుంటూరులో

ముఖ్యమంత్రి స్వర్ణ తులాభారం

తమ మండలీయుడైన ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డికి గుంటూరు జిల్లా వారు స్వర్ణతులాభారం చేయబోతున్నారు. బ్రహ్మానందరెడ్డిగారి బరువు 160 పౌన్లు, అందువల్ల ఆయనను 160 పౌన్ల బంగారంతో తూచి, ఆ బంగారాన్ని బంగారపుకాండ్లలో రక్షణనిధికి మదువు పెడతారట.

ఈ సందర్భంలో, శ్రీ కొండా నారవ రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన గుంటూరు జిల్లాకాంగ్రెసు కార్యవర్గం, ఈ కృషిలో జిల్లావాసులందరూ యథాశక్తి సాయపడవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఒకతీర్మానం చేసింది. ఈ కార్యవర్గ సమావేశంలో శ్రీయుతులు కాను వెంగళరెడ్డి, వెంగళ్ళ నత్యనారాయణ, మేదూరు నాగేశ్వరరావు, మోవర్తి వున్నయ్యచౌదరి, ఘంటా రామకృష్ణయ్య, కోటిరెడ్డి, జి. వెంకట్రామరెడ్డి, మద్దుకూరి నారాయణ, గంగాధరరెడ్డి, పుతుంబాక శ్రీరాములు, తమ్మారంగారెడ్డి, ఆరేటి కోటయ్య ప్రభృతులు హాజరైనారు.

వ్యవసాయ శాస్త్రిగారి మరణానికి విచారాన్ని వ్యక్తంచేస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మరొక తీర్మానం ఆమోదింపబడింది. ఆకాశాన్ని తాకుతున్న ధరలను అరికట్టవలసిందని; రాగి, కూరగాయలు పండిస్తున్న కోస్తాప్రాంతపు రైతులకు రసాయనిక ఎరువులు తగినంత సరఫరా చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ; జిల్లాలోని ముసుగుసీబి పథకాల అమలుకు ప్రభుత్వం మంజూరు చేసిన 40 లక్షల రూపాయలను నద్వినియోగం చేయడంలో నియమింపబడిన ప్రత్యేక సిబ్బంది జాప్యాన్ని నిరసిస్తూకూడా తీర్మానాలు గావించబడినవి.

—బ. వి.

——

ఒంగోలు వార్తలు

బాలికాపహరణం: 4 ఏళ్ళ శిక్ష

మదాసీయుడైన కృష్ణ అను ఒంగోలు రిక్షావాలా ప్రైమరీ అను బాలికను అపహరించుకొని మద్రాసుకుపోయి, అచట అమె నుపలాత్కరించాడని మోపబడిన నేరాన్ని అడిషనల్ సబ్‌జడ్జి శ్రీ ఎం. ఎ. హకీంగారు విచారించి, కృష్ణ నేరంచేశాడని నమ్మి, అతనికి 4 సంవత్సరాల కఠినశిక్ష, రూ 100 ల జరిమానా విధిస్తూ గత 31 తేది తీర్పుచెప్పారు.

ముద్దాయి కృష్ణ సబ్‌యింస్పెక్టరు శ్రీ చెంచయ్య కేసులో ప్రాసిక్యూషన్‌పక్షంగా సాక్ష్యం యిస్తూ, తాను బాలికాపహరణం చేసినది నిజమేనని ఒప్పుకున్నాడు.

—కొరవ 11 వ పేజీలో



జిల్లా రాజకీయాలు - ఏ. సి. తూపిలిచెరువు - ఏ. సి. వైఖరి

జిల్లా రాజకీయాలు

ఇటీవల మనజిల్లాలో జరుగుచున్న రాజకీయపరిణామాలు ఏవో గొప్ప విప్లవాత్మకాలుగా, కొందరు దయకల్పి జిల్లాకు యిచ్చిన వరాలుగా వూహాగానాలు జరుగుతున్నాయి. కాని ఇది అనుభవున్న ఫలితాలను యివ్వగలుగుతుందా అని సందేహించాల్సివుంది.

ఈ నాటకానికి తెరవెనుక సూత్రధారుడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు. జిల్లా రాజకీయచరితం అనంవారి కుటుంబ నియంతృత్వ కబంధహస్తాలో పడిగి నలిందిపోతున్నదని, దీనినిండి జిల్లా కాంగ్రెసువాదులకు (ప్రజలకుకాదు) విమోచన కల్గిందని తిరుగుబాటునర్గం (వైరి మిత్రవర్గం) చెప్తున్నారు. నిజమే, అనంవారికుటుంబీకులు కొందరు ఏ. సి. తెరవెనుక చాలతప్పులు చేసివుండవచ్చు. కాని ఈ నియంతృత్వపోకడ అనంవారికి మాత్రమేగల గుణమా? ఇప్పుడు తిరుగుబాటుచేసినవర్గంలోనివారు ఈ గుణానికి అతీతులా? ఈ తిరుగుబాటునాయకుల హస్తాలక్రింద ప్రమగ్గుతున్న నమితులు, సహకార తదితరసంస్థలను పరికిస్తే పిరుగుట్టు బయటపడగలదు.

అనంవారిని నవాలుచేయడం, వారి లోపాలను బహిరంగపర్చడం తప్పుకాదు. కాని ఈ తిరుగుబాటుచేసినవారు తమతమ రంగాల్లోచేస్తున్న పనులు నిష్పాక్షిక పరిశీలనచేయడానికి అంగీకరిస్తారా? అప్పుడే ప్రజలకు వారిపై నమ్మకం కల్గుతుంది. కాని వీరి రాజకీయపోరాటాలుకూడా అడుగుబొడ్డులోనే వున్నవనడం అతిశయోక్తికాదేమో. 'రాజకీయం నమాజ జీవితములోని మురికి పేట' అని వూరకే అన్నారా? ఇవ్వాడు జిల్లాలోని రాజకీయ వాతావరణం సిద్ధాంతసంఘర్షణకాదు. అది కాంగ్రెసుపార్టీ వ్యక్తుల మధ్య అధికార ప్రాబల్య ప్రాకులాటలో జరుగుతుండే అంతఃకలహంమాత్రం. అందుకే యిది చాల పరిమితులకు లోబడివున్నది. దాలో యేదికూడా 'కొత్త విస్తరిలో పాత వడ్డనే', అంతకన్నా దొక్కువఆశిస్తే అశాభంగమే.

అనలు యీ దుమారానికి జిల్లా స్థాయిలో తోడ్పడడానికి ముఖ్యమంత్రిగారి వుద్దేశ్యమేమిటి? కలుషితమైన జిల్లారాజకీయ వాతావరణాన్ని పరిశుద్ధపర్చడమా? అదేమికాదు. వారికి కావల్సింది తన దావి ముఖ్యమంత్రి పదవికి పోటీగా, నమర్థుడిగా నిలబడడానికి నమర్థుడని అనిపించుకొంటుందిన శ్రీ వి. సి. రెడ్డి వారి స్థానంలో బలహీనపర్చి తమ రాజకీయ బాటను నుగమంగా చేసుకోవడమేగదా వారికి కావలసింది. కనుక వారు వర్ణించిన వలలో యీ తిరుగుబాటు నాయకులు పడడం విజ్ఞత అనిపించుకొంటుందో, అనిపించుకోదో చెల్పిచెప్పడం ఎందుకు?

వెంకటగిరి —ఒక ఎం. ఏ.

అసలు సత్యానికే దూరమా?

ఇటీవల "జమీన్‌రైతు" పత్రికలలో మంత్రి వి. సి. నుబ్బారెడ్డిగారు తన

—కొరవ 11 వ పేజీలో



కాంగ్రెస్ కార్యకర్తలారా! చెప్పండి- బోలో గ్రామసేవకులకు జై! సమితి సిబ్బందిగణానికి జై!

ఈమధ్య జరిగిన రెండునంఘటనలు నాదృష్టిని ఆకర్షించినందువల్ల వాటిల్ని గురించి చెప్పకుండా ఎట్లావుండగల్ను? మీకుతెల్సు-దిపోర్టరుగా నా ప్రత్యేకత యేమిటో! ప్రత్యేకంగా చెప్పవల్సిన పన్లేద పోయినా వొక్కమక్కలో ఇంగ్లీషులో చెప్పనిండి-"What I always do is take a point of view that is unreported and provide people with that different perspective."

సరే, యివ్వాడా రెండు నంఘటన లేమిటో చెప్పమంటారుగదూ! 1) మొన్న సెంట్రల్ బ్యాంకు మిద్దెమీద అంధ్ర ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు జరిగిన కాంగ్రెస్ కార్యకర్తలకు, వారిమీదుగూ, 2) మొన్నిమధ్యనే నెల్లూరు ట్యాంకురోడ్డులో -బొక నమితికి చెందిన యిద్దరు గ్రామసేవకుల నంఘటన. ఆ యిద్దరుపేర్లూ తెలియవుగాని, ప్రస్తుతానికి వారిని 'గణపతి', 'చలపతి' అని అందాం. గణపతి పాత పత్రికను తిరగేస్తూ-గ్రామసేవకుల వుద్యోగాలు బొత్తిగా అనవసరమంటూ అదేదో కమిటీ సిఫారుచేసింది - అంటూ అవార్డును చదివి విన్పించగా ఆ రెండో మిత్రుడు చలపతి అదివిని మండిపడ్డాడు, చిర్రుబుర్రులాడాడు.

"ఈ కమిటిలోనివాళ్లు కాంగ్రెసోళ్లే అయినా యింత మరీ దూరాలోచన బొత్తిగాలేని సిఫారసాచేసేది? వన్నడిగితే గ్రామసేవకులను రెట్టింపు చేయాలంటాను. మనం కాంగ్రెసోళ్లకు యింత దాకరీ చేస్తున్నా మనపై యీ నింద వేస్తారా? ఉదాహరణకు మన నమితి సంగతి చూద్దాం. మనవారి కాంగ్రెస్ రాజకీయాలకు మన గ్రామసేవకులేగదా మూలవిరాట్లు! మన గ్రూపు హెడ్‌క్వార్టర్స్‌ను వదలి, నమితి కేంద్రంలోనే మకాంపెట్టి మన నమితి మాజీ అధ్యక్షులు, ఇతర ప్రత్యర్థుల యిళ్లకు యెవరెవరు వెళ్లిండీ, యింకా యిట్లాంటి అనేకానేక వ్యవహారాలను తెలుసుకొని వాండ్ల

—కొరవ 12 వ పేజీలో

PANCHAYAT SAMITHI — KOTA

TENDER NOTICE.

Sealed tenders in the preseribed form-will be received by the Block Development Officer Kota, till 4-00 P. M. on 21-2-66 in the Panchayat Samithi Office at Kota for the work shown below from the registered contractors for the panchayat Samithies only If - this date fixed - for receiving the tender is an - extraordinary holiday - tenders will be received on the following day at the time fixed already.

(2) The tender documents can be had in the - office of the panchayat Samithi, Kota during office hours on all working days from 5-2-66 to 21-2-66 on payment of cost. Income tax or sales tax clearance certificate should invariably be enclosed to the tender.

(3) The amount of earnest money deposit is noted below and the amount should be remitted to Kota Panchayat Samithi Funds' in the Sub-Treasury Gudur and the chalan enclosed to the tender. The cost of the Tender document may be paid in the Panchayat Samithi Office. The successful tenderer should pay the further deposit at 2½% and execute the agreement within the date prescribed.

(4) Tenders will be opened at 5 P. M. on 21-2-66 in the presence of the tenderers or their representatives.

(5) The Block Development Officer will have the power to reject any or all tenders without assigning any reasons.

Name of the work and estimated cost.	Nature of tender.	Earnest money Deposit	Cost of Tender form
(1) Construction of a building for the Panchayat Samithi Ele. School, for Boys at Kota Rs. 20,000/-	Percentage basis.	Rs. 500/-	Rs. 2-04

—S. SRINIVASA RAO,
Block Development Officer - Kota.

నెల్లూరు సంగతులు

విమర్శకుడు

గోపాలరెడ్డిగారిరాక – ఇరువురి స్వాగతం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 1 తేది నెల్లూరుకు వచ్చారు. స్టేషన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్ర శేఖరరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చారు.

ప్లాట్‌ఫారంమీద సంజీవరెడ్డిగారు వుత్త రపు చివర, చంద్రశేఖరరెడ్డిగారు దక్షిణపుకొనన, ఒకరికొకరు సరిగా కనుపించనంతదూరంలో చేరారు. వచ్చిన ఇతరులు ఆయన్ని పలుకరించుకుంటే ఈయనే మనుకుంటాడో, ఈయనతో మాట్లాడితే ఆయనేమనుకుంటాడోననే సందిగ్ధంలో పడిపోయారు. శ్రీ బెజ్జిపాటి రామరెడ్డిలోటి పాత, పరిణత కాంగ్రెస్‌వాదులకుమాత్రం ఆశంకేకలుగలేదనుకోండి! రైలువచ్చింది; గోపాలరెడ్డిగారుండే హైదరాబాదు పెట్టె దక్షిణపు చివర నిలుస్తుందికాబట్టి, సంజీవరెడ్డిగారు తిన్నగా, చంద్రశేఖరరెడ్డిని దాటుకుంటూ పైకిపోయారు; తటస్థుడైన గోపాలరెడ్డిగారిని దించుకొని, అందరిలో కలసి ఎవరిదారినవారు పోయారు. మాట పలుకు లేదు; ఒకరికొకరు అభిముఖం కాలేదు; అర్ధనిమీలితనేత్ర దృష్టికూడా ప్రసారితంకాలేదు. ఇదీసంగతి!

శ్రీ గోపాలరెడ్డిగారు 4 తేది జి.టి.లో హైదరాబాదుకు పోయారు.

శ్రీ ఏ. సి. కార్యక్రమం

మంత్రి శ్రీ ఏ. సి. కార్యక్రమం: 5 తేది సా. 4 గంటలనుండి సూళ్లూరుపేట సమితి, అక్కరపాక, యేకొల్లు, రాత్రి నెల్లూరు; 6 తేది నెల్లూరు; 7 తేది రాపూరు, డేగపూడి, రాత్రినెల్లూరు; 8 తేది నెల్లూరులో వి. ఆర్. కాలేజి దినోత్సవం; 9 తేది నందిపాడు, పావంపల్లి, ఉదయగిరి,దుత్తలూరు, రాత్రి దింజమూరు బహిరంగసభ–మకాం; 10 తేది ఉదయం చాకలకొండ, మధ్యాహ్నం 3 గం. కావలి, 7 గం. సర్వాయపాళెం, రాత్రి నెల్లూరు. 11 తేది జి. టి లో హైదరాబాదుకు పోయెదరు.

కలెక్టరు బదలీ

కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ హైదరాబాదుకు బదలీ చేయించుకున్నారట. అధికారయుతంగా ఇంకా వుత్తరువురాలేదు. వీరు ఎప్పుడుపోయేది తెలియలేదు.

శ్రావణకుమార్‌గారి రెండేళ్లపరిపాలన సందడిలేకుండా, ఒడిదుడుకులు లేకుండా, విమర్శలు వ్యాఖ్యానాలు లేకుండా, సామ్యంగా శాంతంగా గడిచిపోయింది.

హాలికునికి సన్మానం

'హాలికుడు' శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డిగారికి 3 తేది ప్రభుత్వ సన్మానంతోపాటు, పత్రికారచయిత మిత్రులు, సాహిత్యపరులు, అభిమానులు అఖండమైన సన్మానం జరిపారు. బహుముఖమైన వారి ప్రజ్ఞావైభవాలను కీర్తించారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. వివరాలు మరువారం.

డాక్టరు సత్యనాథ్

కీ. శే. డాక్టరు కె. రాజమన్నార్‌గారి కుమారుడు డాక్టరు సత్యనాథ్ నెల్లూరీయులకు ఒక మంచి సౌకర్యాన్ని, వుపకారాన్ని చేయబోతున్నారు. మద్రాసు ప్రసిద్ధ వైద్య నిపుణుడు డాక్టరు రామచంద్రజా (ఎం. డి.) గారిని వారానికొక రోజు తన డిస్పెన్సరీకి రప్పించుకొని, నెల్లూరు రోగులు వారిసలహా చికిత్సాక్రమాన్ని పొందే అవకాశాన్ని కల్గిస్తున్నారు. శ్రీ రామచంద్రజాగారు ఈ నెల 13 తేది నుండి ప్రతి ఆదివారం నెల్లూరుకు వస్తారు; సత్యనాథ్ వైద్యాలయంలో రోగులను చూస్తారు. వైద్యసలహా నిమిత్తం తరచు మద్రాసుకుపోయే నెల్లూరు రోగార్తులకు ఇది కొంతవరకు సౌకర్యమే.

సానుభూతి

మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి తమ్ముడు, యువజన కాంగ్రెసీయుడు శ్రీ యుగంధర్‌రెడ్డి భార్య శ్రీమతి సుబ్బమ్మ అనారోగ్యంతో 28 తేది అకాలమరణానికి గురియైనది. పాపం! ముగ్గురు చిన్నపిల్లలు.

సతీవియోగ దుఃఖంలోవున్న శ్రీ యుగంధర్‌కు మా సానుభూతి.

గూడూరు గృహవిధ్వంసం

గూడూరు బి. సి. యన్. రోడ్డులో జి. వ. ఇంజనీరింగు ఆఫీసువద్ద మునిసిపాలిటీస్థలంలో నిర్మింపబడి వుండిన నాలుగు రాతిగోడల పూరిళ్లను మునిసిపల్ కమీషనరు గత 19 తేది పడగొట్టివేశారు. ఆక్రమణదారులను తొలగించవలసిందిగా జి.వ.అసిస్టెంటు ఇంజనీరు తాసిల్దారుకు వ్రాయగా, తాసిల్దారు దానిని మునిసిపల్ కమీషనరుకు పంపగా, కమీషనరుగారు ఆగస్టు 6, సెప్టెంబరు 29 తేదులలో నోటీసులుయిచ్చి, వాటికి వైదొలగనందున బలవంతంగా పడగొట్టించడం జరిగిందట. ఆ కార్యక్రమాన్ని విరమింపచేయడం గూడూరులో సాధ్యంగాకపోగా, శ్రీ సిద్దయ్య నాయుడుగారు హైదరాబాదుకుపోయి జనవరి 26 తేది కమీషనరుకు స్టే ఆర్డరు అందేట్టు చేశారట. అంతే జరగవలసింది జరిగిపోయిన తర్వాత వచ్చిందన్నమాట ఈ వుత్తరువు.

ఈ గృహవిధ్వంసక కార్యక్రమం గూడూరులో మంచి అలజడిని, మునిసిపల్ రాజకీయప్రజాసేవకుల్లో– నాయకుల్లో కోపావేశాలను కల్గించినట్లుంది. ఆక్రమణల తొలగింపు విషయంలో ప్రభుత్వం చేస్తున్న పొరపాటు యిక్కడే. ప్రభుత్వ స్థలం ఆక్రమించుకుంటే పూరుకుంటుంది; అందులో పెద్దపెద్దనారకట్టడాలు నిర్మిస్తుంటే గ్రుడ్లు అప్పగించి చూస్తుంటుంది; కడకు యెప్పుడో వున్నట్లుండి ఒక్కసారి విజృంభిస్తుంది; ప్రజల గగ్గోలుకు గురియవుతుంది! అదే, ఆక్రమణసమయంలోనే కఠినంగా నిరోధిస్తే ఈ ఆత్యనిష్ఠూరం, అలజడికి అస్కారం వుండదుగదా! గూడూరు కమీషనరు శ్రీ అంజనేయులుగారిని, మేమూ ప్రజాస్వామ్యంలో వుండేవాళ్లంకాబట్టి, అభినందించలేకపోయినా; అధికారిగా వారి గుండెధైర్యాన్ని, దొరవను గుర్తించకుండా వుండలేకపోతున్నాము. ప్రభుత్వోద్యోగులలో ఆ లక్షణాలు ఈరోజుల్లో కలికానికి కూడా కనుపించడంలేదుగదా!

తాళాల గుత్తి

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారి సందులోవుండే రిక్షామాకు 29 తేది కన్యకలాస్పత్రివద్ద దాదాపు 18 తాళాలుండే గుత్తి దొరికిందట. అది సుబ్బారెడ్డిగారివద్దవుంది. ఎవరిదో తీసుకపోవచ్చు.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు పుట్టి 450–00
(ఈధరకు చాలకొద్దిగా అమ్ముడు పోతున్నట్లున్నది.)

కొత్తమొలగొలుకులు
కంట్రోలుధర 399–91
(కాని వదిరూపాయలు తగ్గించి కొంటున్నారు)

—

ధాన్యం లెవీ

(7-వ పేజి కొరవ)

ఈ సంవత్సరం రెండవకారుకు సాధ్యమైనంతయెక్కువగా అనుమతించడం అవసరమని, ఈ విషయాన్ని కలెక్టరుగారిదృష్టికి తెచ్చామని, వారు పి. డబ్ల్యు. డి. అధికార్లతో మాట్లాడి సహాయం చేయగలమని చెప్పారని వెల్లడించారు.

శ్రీ రాఘిరెడ్డి కృష్ణారెడ్డి (తోటుకూరు) లెవీ వసూలు చేయవల్సిందేనంటూ; తూముకు 42½కు బదులు 44½ క్వింటాల్సు తూకం, పుట్టికి ఇరవ తరుగు తీసుకునే ఏజంట్ల అక్రమాలను అరికట్టాలని; రైతు తన ధాన్యాన్ని ఏ ఏజంటుకైనా యిచ్చే సౌకర్యం కల్గించాలని; లెవీని రైతుకు అందుబాటుచేయాలని కోరారు.

శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ, తండ్రి తాతల ఆస్తులను పంచుకున్నట్లు, కార్పొరేషన్ ఏజంట్లు గ్రామాలను పంచుకుని రైతులను శాసించడం జరుగుతున్నదని, ఈ విషయాన్ని రాము కలెక్టరు దృష్టికి తెచ్చామని; డీలర్లను ఎక్కువచేసి, ఫలానివారికే అమ్మాలనే నిర్బంధం లేకుండా చేయాలని కోరారు. ఈ విషయాలన్నిటినీ ప్రభుత్వానికి నివేదించుటకు ఒక ఉపసంఘాన్ని హైదరాబాదుకు పంపడం అవసరమని సూచించారు. రైతులకుకూడా లేబర్‌ఆక్టు వర్తింపజేయబోతున్నారని, దానిప్రకారం వారు రిజిష్టర్లను పెట్టవలసివుంటుందని, ఇది రైతులకు సాధ్యమయ్యే పనికాదని, ఈచట్టమును రైతులకు వర్తించకుండా చేయాలని కోరారు.

శ్రీ బెజవాడ దశరథరామరెడ్డి (బుచ్చి) పెద్దరైతు ఎకరాకు 15 తూములు లెవీ యిస్తే, వ్యవసాయ ఖర్చులకుకూడా ధాన్యం మిగలదన్నారు.

శ్రీ నెత్తుల రమణయ్య బంజరుభూములు, పెలార్టీలనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ వంకాయలపాటి రాజగోపాల నాయుడు (దంపూరు) వుపన్యసిస్తూ ఎకరాకు 15 తూముల లెవీ నిర్ణయించడం అన్యాయమని; రామతీర్థం రోడ్డులోవున్న గ్రామాలలో ఎకరాకు 15, 10 తూముల కంటె ఎక్కువ పండదని, ఎకరాకు పుట్టెడు పండినట్లు తాను వినలేదని లెవీ పరిమితి తగ్గించకపోతే చాలాప్రమాదమని చెప్తూ, ఆ తగ్గింపును ఫిబ్రవరిలోగానే సాధించుకోవాలన్నారు. కొడవలూరు ఫిర్కాకు మార్కెటింగు సొసైటీ ఒక్కటే ఏజంటని, 20వేల పుట్లు కొనాలంటే 2 కోట్ల రూపాయలు కావాలని, అంతశక్తి దానికిలేదని, గ్రామానికి నలుగురు వ్యాపారస్థులుండేనే రైతుకు తంటాలుగా వుండగా, ఇప్పుడు ఫిర్కాకు ఒక ఏజంటయినప్పుడు వారి పరిస్థితి ఏవిధంగా వుంటుందో వూహించుకోవచ్చునన్నారు. శిస్తులకు జప్తులు ప్రారంభమైనవని, కాని ధాన్యం కొనేవాడు లేడని చెప్పారు.

శ్రీ టి. సి. కొండయ్యగారు ఆహార ధాన్యాల వుత్పత్తి పంపక సమస్యలను, సాధకబాధకాలను తన వుపన్యాసంలో కూలంకషంగా చర్చించారు. ఇటు రైతుకుండే బాధలను, అటు ప్రభుత్వానికుండే యిబ్బందులను వివరించారు. రైతులు ఎవరికైనా అమ్ముకోనివ్వాలని; 75 శాతం ధాన్యం కార్పొరేషన్ తీసుకుంటే కేంద్రానికివ్వాల్సినదానికి సరిపోతుందని, 25 శాతం కలెక్టర్లు స్వాధీనం చేసుకుంటే స్థానికావసరాలకు సరిపోతుందని కాంగ్రెస్ శాసనసభ్యులలో ఎక్కువమంది సూచించారని, కాని అది ఆమోదింపబడలేదని చెప్పారు. ఏజంట్లు తమలోతాము 'సామ్రాజ్యాలు' 'జాగీర్లు' నిర్మించుకున్నారని, ఇది పోవాలని అన్నారు. నెల్లూరు తాలూకా కలివెలపాళెంలో రైతుకు పుట్టికి 30, 40 రూపాయలు తగ్గించియిచ్చి, రసీదుమాత్రం పూర్తిమొత్తానికి తీసుకున్నారని, ఈ విషయాన్ని ఆ రైతులు కలెక్టరుకు చెప్పడం జరిగిందని, కొండయ్యగారు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేరళకు బియ్యం వాగ్దానం చేశారని, యిక్కడ యేజంట్లేమో ధాన్యంకొనడంలేదని, కార్పొరేషన్ గోడవున్లలో స్థలంలేదనిచెప్తూ, ఎక్కడనుండి తెచ్చిపంపుతారని ప్రశ్నించారు. రైతులకు బోనస్ యిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కాని యెవరు యిస్తారో, యెప్పుడిస్తారో తెలియలేదని, రైతులకుప్రస్తుతంమాత్రం యివ్వడంలేదని, నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్ల మొత్తంవలె దీనిని అధికార్లు కొట్టివేసినా ఆశ్చర్యం లేదని, దీనిని రైతులు రాబట్టుకొనుటకు ప్రయత్నించాలని కోరారు. ఫుడ్ కార్పొరేషన్ అన్ని సమస్యలను పరిష్కరిస్తుందనుకోవడం భ్రమ అంటూ, మిల్లర్లను కూడా స్వేచ్ఛగా కొననివ్వండి, కార్పొరేషన్ చురుగ్గా కొంటుందో లేదో చూద్దాం అన్నారు. కాంపిటీషన్‌లోనే ధర అదుపు అవుతుందని వెలిబుచ్చారు.

శ్రీ కొండ్లపూడి వెంకటరమణారెడ్డి రెండవకారు సమస్యలను గూర్చి మాట్లాడారు.

కమ్యూనిస్టు నాయకుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య ఆవేశంతో మాట్లాడుతూ, జి. బి. 24 సాగే చేయని తనకు 9 క్వింటాల్సు లెవీ యివ్వవలసిందిగా నోటీసిచ్చారని, ఇది హాస్యాస్పదమని చెప్పారు. తనకు ఈ సంవత్సరం 12 ఎకరాలకు 6 పుట్లు ధాన్యం పండిందని; ఇందుపూరు కరణానికి 10 ఎకరాలకు 1 పుట్టి 5 తూములు పండాయని; ఇది వ్యవసాయ ఖర్చులకు, కుటుంబాల్కు లకే సరిపోవనిచెప్తూ; లెవీకి ఎక్కడనుండి తెచ్చివ్వాలి అని అడిగారు. ఎవరికి పండనవో, ఎవరికి పండలేదో బాగవిచారించి, పండినవారివద్దనే లెవీ వసూలు చేయవలసిందని, నోరులేనివారిని అన్యాయం చేయవద్దని కోరారు

శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారు వుపన్యసించిన పిమ్మట తీర్మానాలు ప్రవేశపెట్టబడినవి–

ఈ సంవత్సరం డెల్టాలోని పల్లపుపొలాల్లో పంటల దిగుబడి చాలనిరసంగా, నిరుత్సాహంగావున్నదని; లెవీ అశాస్త్రీయంగాను, అమిత అననుకూలంగా వున్నదని; ఈలెవీ విధానం రైతులకు పరమ బాధాకరంగాను, వారి ప్రశాంతగౌరవజీవనానికి భంగకారిగాను వున్నదని; లెవీ వసూలును గుత్తవ్యాపారులకు అప్పగించడం రైతులను కృంగదీయగలదని; ఆహారశాఖోద్యోగుల యంత్రాంగంవల్ల అధికఖర్చులు, అవినీతిధోరణులు ప్రబలి మొత్తం పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదని; కావున ప్రభుత్వం పునరాలోచించి, ఈ ప్రాంతంలో ధాన్యం లెవీని రద్దుచేసి, గోదావరి–కృష్ణడెల్టాలలోవలె స్వేచ్ఛా మార్కెట్ మండే ధాన్యాన్ని సేకరించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. ఈ సందర్భంలో ఒక రాయబార వర్గాన్ని హైదరాబాదుకు పంపుటకుకూడా నిర్ణయంచబడింది. —మా. వి.

—

హైదరాబాదులేఖ: ముఖ్య సవరణ

ఈ సంచికలోని హైదరాబాదు లేఖ మొదటి పేజీ కొరవ 6వ పేజీలో రాకుండా తప్పిపోయింది. అసాధారణమైన ఈ పొరపాటుకు మిక్కిలి చింతిస్తూ తప్పిపోయిన ఆ అంశం మరువారం యివ్వగలమని మనవిచేస్తున్నాము.

—సం. జ. రై.

గొప్ప ప్రయిజులు!! ఈ తరుణం ప్రయిజు మీదే కావచ్చు!!

బౌరాబతి రాఫిల్

13-వ "డ్రా" తేది : 13-2-66

[ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతించబడిన "ధర్మనిధి" లాటరీ]

[Prepaid] ప్రీ పెయిడ్ - పైకము ముందుగా చెల్లించబడి 'డ్రా' (కలుపు)లో చేర్చబడిన అర్హతను కలిగియున్న టిక్కెట్లు మా ద్వారా ఆఖరుగా (ముగింపు) 10-2-1966 తేది వరకు మాత్రమే పొందుటకు అవకాశము గలదు.

చందా టిక్కెట్లు రూ. 1/-—15 టిక్కెట్లు (పారం) రూ. 10/-
60 టిక్కెట్లు (4 పారాలు) రూ. 36/- లు.

మొదటి ప్రైజు రు. 1,10,000/- లు మొ॥ కనీసం రు. 22/- ల వరకు. మొత్తం:- రు. 2,61,866/- లలో 1001 గ్యారంటీ ప్రైజుల అవకాశము.

పూర్తి వివరములకు:- అథరైజ్డు డిస్ట్రిబ్యూటరు Code No. 123.

N. V. ఆచారి - "శ్రీనివాస్ టవర్స్"

(ఆఫీసు టౌనుహాలు ఎదుట) ట్రంకురోడ్డు–నెల్లూరు (ఎ.పి.)

WANTED

(1) Certificate Mine Managers
(2) ,, Supervisers

Apply to:

Sree Maruthiram Mica Mine,
Utukur, Rapur Taluk,
NELLORE Dt.

కనిగిరి తాలూకా చింతలపాళెం గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

చింతలపాళెం మజరా వీరభద్రాపురం పంచాయతి ఏరియాలోని యీ క్రిందిపనికి 12-2-1966 తేది సాయంత్రం 4 గంటలకు యీ క్రింద చేవ్రాలు చేసినవారు సీలు టెండర్లు తీసుకొందురు. ప్రతిటెండరుదారు సూటికి రు. 5/- లు చొప్పున డిపాజిటు కట్టవలెను. పై తేదిన టెండరుదార్ల సమక్షములో సీలు టెండర్లు పగులగొట్టబడును. అంగీకరించబడిన టెండరుదారు దాఖలా నవరు సెక్యూరిటీక్రింద అదనముగా పది హేనురోజుల లోపల రు. 100 లు చెల్లించవలయును. వివరములు నా వద్దకు వచ్చి తెలుసుకోవచ్చును.

పని:- వీరభద్రాపురం గ్రామములో పంచాయతి ఆఫీసు భవనము కట్టుట. ఎస్టిమేటు: రు. 5000 లు, పని ముగింపుచేయు కాలము: 4 నెలలు. 1966 సంవత్సరం మేనెల ఆఖరుకు.

–మన్నె వీరయ్య,
సర్‌పంచ్ చింతలపాళెం గ్రామపంచాయతీ.

పంటల దిగుబడి నీరసము, నిరుత్సాహజనకము; కావున

లెవీ రైతాంగానికి బాధకరము, వారి స్వతంత్రజీవనానికి భంగకరము

దాన్ని రద్దుచేయవలసిందిగా కోవూరురైతాంగం విజ్ఞప్తి

బుచ్చిరెడ్డిపాలెం, కోవూరుసమితి అధ్యక్షులు శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డి, శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డిగారలు 2 తేది కోవూరు సుందరమహల్‌లో తాలూకా రైతు మహాసభను ఏర్పాటుచేసారు. లెవీ వగైరా సమస్యలు కలవరపెడుతున్న కారణంగాకాబోలు చైతన్యంలేని వర్గమైనా రైతాంగం అధికసంఖ్యలోనే పాల్గొన్నది. సంఖ్య ఎక్కువకావడమేకాదు; తాలూకా అంతటికీ ప్రాతినిధ్యంగా వుండడం విశేషం. ప్రచారం ఇంకకొంత ముందుగా, ఎక్కువగా వుండివుంటే, యింకా ఎక్కువ మంది వచ్చివుండేవారు. సభకు శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. జి. వ. ఛేర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శాసనసభ్యులు శ్రీ జి. సి. కొండయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

సభలో సరిగా డజనుమంది మాట్లాడారు. అందరివుపన్యాసాలసారాంశంఇది-

లెవీ విధానాన్ని కొనసాగించండి, మాకు అక్షేపణలేదు: కాని—

లెవీ పరిమితిని తగ్గించండి—

ఫుడ్ కార్పొరేషన్ ఏజంట్ల గుత్తపద్ధతిని తొలగించి, రైతు ఏ ఏజంటుకైనా ధాన్యం అమ్ముకునే అవకాశం కల్పించండి. చివరన తీర్మానం మాత్రం లెవీని రద్దుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ జరిగింది.

ఇక అందరి వుపన్యాసాలను సంక్షిప్తంగా ఇస్తాము.

అధ్యక్షుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు రైతుగా ఏకపక్షంగాగాక, శాసనసభ్యుడుగా, న్యాయవాదిగా లెవీసమస్య, పెనాల్టీలు, చెరువులోతట్టుభూముల సాగు వగైరా సమస్యలనుగూర్చి రైతు — ప్రభుత్వము, రైతు-కూలి సామరస్య, సద్దుబాటు ధోరణిలో సలహా లిచ్చారు.

శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు రైతు సమస్యలకు సంబంధించి పార్టీ, వర్గతత్వరహితంగా, అందరూకలిసి పనిచేయడం అవసరమని వాక్రుచ్చారు.

నెల్లూరు తాలూకా రైతు అయిన శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డిగారు లెవీ విధానం మంచిదేనంటూ; బ్రిటిష్‌హయాంలోని ప్రొక్యూరుమెంటు రోజుల్లోకూడా ఎకరాకు 10తూములకంటేఎక్కువ రైతువద్దతీసుకోలేదని, ఎకరాకు 15 తూముల లెవీ చాల ఎక్కువని, దానిని తగ్గించవలసిందని; ఏజంట్ల 'మొనావలి' పద్ధతికి స్వస్తిచెప్పి, రైతు ఏ ఏజంటుకైనా యిచ్చే అవకాశం కల్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర గత సంవత్సరం రు. 382 రైతే, కార్పోరేషన్ అమ్మిన బియ్యంధర ప్రకారం ధాన్యంధర రు. 509 అయిందని; తేడా 130 రూపాయలు మధ్యలోవాళ్లు తిన్నారని; ఏ ప్రయివేటు వ్యాపారీ ఇంత లాభం పొందడని చెప్పారు. పాలిష్ తక్కువవుంటేమంచిదని న్యూటిషన్‌నిపుణులు చెప్తారని, కాని ఫుడ్‌కార్పొరేషన్ మాత్రం ఎక్కువ పాలిష్ లేనిదే బియ్యం తీసుకోదని, ఇది అన్యాయమని శ్రీ వీరరాఘవరెడ్డి విమర్శించారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, ఫిర్కాకు ఒకేఒక ఏజంటు నియమించబడినచోట్ల పరిస్థితి మరీ ఘోరంగా వున్నదన్నారు. అప్పులేను కుంటామనడంతప్పు, డబ్బిచ్చి ధాన్యంకొనే ఏజంటేలేడన్నారు. పూర్వం అప్పులకొరకు సమితులచుట్టూ తిరగలేక పోయారని, ఇప్పుడు అదనంగా భూమి తనఖా బ్యాంకుల చుట్టూకూడా తిరగాల్సిన క్రొత్త సమస్య ఏర్పడిందని- అప్పు పొందాలంటే ఈ బాధ, శిస్తులు అధికమై ఆ బాధ, అమ్మిన ధాన్యానికి డబ్బురానిబాధ అన్నిబాధలు రైతును పీడిస్తున్నవన్నారు. నెల్లూరు తాలూకాలో కొన్నిచోట్ల రు.30లు తగ్గించియిచ్చి, రశీదుమాత్రం పూర్తి మొత్తానికి తీసుకున్నట్లు తనకు తెలిసిందన్నారు. ఏజంట్లు, వ్యాపారస్తుల చేతుల్లో రైతు ఇరకపెట్టబడినాడనిచెప్పారు. ఈ సాధకబాధకాలన్నిటినీ రేపు శాసనసభ సమావేశంలోగా ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చి, నివారణకు ప్రయత్నించాలని కోరారు. బియ్యంగా తయారుచేసియిచ్చే అవకాశం రైతుకుండాలన్నారు. ఏటికి ఇప్పుడు అనుకోకుండా నీళ్ళువచ్చినవని, మామూలుగా రాతేషన్‌లో యిచ్చేదిగాక, ఇంకా కొన్ని వేలఎకరాలకు రెండవకారుకు నీళ్ళుయిచ్చే అవకాశముందని, పంటలు పాడైపోయిన

—కొరవ 6 వ పేజీలో

నాయకత్వ ఎన్నిక

(మొదటి పేజీ కొరవ)

మొరార్జీపై కూడా తక్కువ దుమారం ఏమీ జరగకపోలేదు. ఆయన అమెరికా ఏజంటని, పట్టువిడుపులులేని పెడకపై గాంధేయుడనీ, ఇతను ప్రధాని అయితే కామరాజు వగైరాలంతా ఢిల్లీ మకాం ఎత్తేయవల్సి వుంటుందనే భీతిని రెచ్చగొట్టారు. ఇక రష్యా ప్రధాని కోసిగిన్ కాంగ్రెస్ అధ్యక్షునికల్పి 'ఇందిరగాకుండా ఎవరైనావుంటే రష్యానహాకారం దిక్కుల్లో వర్తుంద'ని చెప్పాడని, చూశారా రష్యా కూడా పిలుపెట్టిందని మరికొందరు ప్రచారం లేవనెత్తారు. అతర్వాత సాయంత్రమే అమెరికా వుపాధ్యక్షుడు హంఫ్రీ కూడా కామరాజ్‌నుకల్పి ఇందిర ఎన్నికే అమెరికా నహకారానికి బాగా దోహదమిస్తుందని సూచించినట్టు వాక గాలిలేచి 'చూడండి! మన అలీన విధానం ఎంత విశిష్టమైనదో— ఇందిర ఎన్నిక వారకే అమెరికా, రష్యాల యిద్దరి నహకారాన్ని పొందగలదు' అనేవాదం మరికొందరులేవనెత్తారు. కాని వాస్తవానికి ఈ యెన్నిక ప్రస్తావనే వారిరువురూ చేసినట్టులేదు.

రామాయణంలో పిడకలవేటలాగా ఈ సందర్భంలో కమ్యూనిస్టు నాయకుడైన డాంగేగారి వ్యాజాస్తామ్యం ఏమిటోకూడా వెల్లడికావడం విశేషం. అయినా వారు పిలవని పేరంటంగా "దేశాయ్‌కి ఓటుఎవరెవరు వేశారో వారిపేర్లుకూడా ప్రకటించాలి" అని అనడంచూస్తే వారి అభీష్టానికి వ్యతిరేకంగా ఓట్లిచ్చే స్వేచ్ఛావాదులకు వారి రాజ్యంలో ఏమి జరుగుతుందోకూడా చెప్పకనే చెప్పబడింది.

ఇక సిండికేట్ పాత్ర. దీనినాయకులు కామరాజ్‌అనీ, దీని ప్రముఖులు సంజీవరెడ్డి, అతుల్యఘోష్, పాటిల్ అనేవారు. కామరాజ్ క్రమేపీ దీనినుండి తప్పుకున్నాడా అని యీ ఎన్నికనుబట్టి తెలుస్తుంది. 12, 13 తేదుల్లో సంజీవరెడ్డిగారి వసతి గృహంలో సిండికేట్ సమావేశాలు జరిగాయి. కామరాజ్ హాజరుకాలేదు. దేశాయ్‌ని వీరు యిష్టపడలేదు, ఇందిరను అనలే వొప్పుకోలేదు. కావున ఏమి చేయదమాఅని మథనపడ్డారట. నందా, చావన్ పేర్లువినవడుతుండినాయి. చావన్ అయితే పోటీ తప్పదన్నాడట పాటిల్. పోటీ నందానే బలపరిస్తే పోతుంది, జనరల్ ఎన్నికల తర్వాత మన యిష్టంవచ్చినట్లు ఎన్నుకో వచ్చునని సంజీవరెడ్డిగారన్నారట. నందా అయితే నేనే పోటీకి దిగుతానన్నాడట అతుల్యఘోష్. ఇదంతాయెందుకు సంజీవరెడ్డినే నిలబడమని ఘోష్ చెప్పాడన్న వార్తను అధారంచేసుకొని సంజీవరెడ్డిగారి పేరు పత్రికల కెక్కింది.

ఇదిలావుంటే ఇందిర యింట మరో బృందం సమావేశాలు జరిపింది. ఇందిర, సుబ్రహ్మణ్యం, సంజీవయ్య, దినేష్‌సింగ్, రఘురామయ్య, పట్టాభిరామన్ తదితరులు హాజరై ఇందిర నిలబడాలని నిర్ణయించారని వెల్లడైంది. ఇదే తర్వాత కామరాజు అందుకున్నాడని అంటారు. దేశాయ్‌ను ఓడించాలంటే ఇందిరపక్కచే తగినఅభ్యర్థి అని నిర్ణయించడానికి కామరాజ్ వూహించిన కారణం: భారతదేశంలో మూడింట రెండువంతులు హిందీప్రాంతం, యీప్రాంతంలోనే జనసంఘం, స్వతంత్రపార్టీలు బలంవుంటున్నది. కావున ప్రధాని యీ ప్రాంతంనుండే వుండాలని, లేనియెడల హిందీప్రాంతం కాంగ్రెస్‌కు దక్కదు—అనే ఆలోచనకువచ్చి సిండికేట్ త్రిమూర్తులతో తీవ్రంగా పేచీపడ్డారని, ఇక వీలులేక ఆ సిండికేటీయులు ఇందిరమ్మకే నహకారం యివ్వకతప్పలేదని అందరూ అంటారు.

ఇక జగజీవన్‌రామ్, బిజూపట్నాయక్‌ల విషయం త్రిశంకుస్వర్గమైంది. అఖరుదాక దేశాయ్‌తోవున్నారు, "కడప ఇందిర గెల్చి మాకేదైనా నష్టం కలిగితే మీరక్షణ ఏమిటి?" అని వారడిగితే "న్యాయం కోసం పోరాడేవారికి దేవుడే రక్ష" అని అయనన్నాడని, కనుక ఆ భయంతో ఇందిర వర్గంవైపు మళ్లారని వొకమాట. అదిగాక కామరాజు ఏదో వాగ్దానం చేశాడు కాబట్టి జగజీవనరాం మారాడు అని మరొకమాట. ఇక కృష్ణమీనన్— మాలవీయలలో మాలవీయ మాత్రం యీ దుమారాలకు తట్టుకోలేక ఇందిరకు తీవ్రంగా పనిచేస్తే మీనన్ మాత్రం సైలెన్సు అయిపోయి ఓటుమాత్రం ఆమెకిచ్చారని అంటారు. నిజానికి ఇందిరకు అతివాదంలేదు — మితవాదంలేదు — వున్నదంతా మధ్యమవాదం అనిపిస్తుంది. కోటీశ్వరుడైన కిర్లోస్కర్ దేశాయ్ పక్షకుడు కాబట్టి ఓట్లుకోనం కోట్లు కురిపిస్తాంనే అవాయి వినిపించింది. కాని ఇవేమీ జరిగినట్లులేదు. సిండికేటుమాత్రం ప్రస్తుతానికి భగ్నమైనట్లుకన్పిస్తుంది, మంత్రుల నియామకంచూస్తే.

శ్రీమతి ఇందిరకు ఇంకా వయస్సువుంది. త్వరగా చనిపోను గుండెజబ్బులేదు. కావల్సినంత పట్టువుంది. ఒకసారి ప్రధానిఅయితే పాలాక్షుడుకూడా తొలగించలేడనే నమ్మకం ఢిల్లీలోవుంది. కాంగ్రెస్‌లో కొత్తనాయకత్వాన్ని సృష్టించగలదనే ఆశలున్నాయి.

ఎన్నికలు రాబోతున్నవి గనుక కాంగ్రెస్‌కు కార్యదర్శి కావలిస్తే మంత్రిపదవి వదలి అవని చేస్తానని శ్రీ పాటిల్ ఎంతో తాపత్రయపడ్డా, శ్రీ కామరాజ్ ఆ విషయం ఇందిరతో చర్చించి అమెకు నమ్మకస్తుడైన రాజస్థాన్ ముఖ్యమంత్రి చేత రాజీనామా యిప్పించి ఆ పదవికి నియమించడంతో శ్రీమతి ఇందిరాగాంధీ ఏమార్గం పట్టనున్నదో స్పష్టమవుతున్నది. ఏమైనా శ్రీమతి గాంధీ ప్రముఖమైన, శక్తివంతమైన ప్రధాని కావచ్చుననడంలో సందేహంలేదు.

——

పంచాయతీ పనులకు టెండరు నోటీసు

కంభాలదిన్నె పంచాయతీ ఈ క్రింది పనులు చేయుటకు టెండర్లు పిలువడమైనది. సీలుటెండర్లు 15-2-1966 తేదిన పంచాయతీ ఆఫీసులో పగలు 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తీసికొనబడును. ఆ రోజుననే ఓపన్ చేయబడును.

పని	యెస్టిమేటు	రు.100/-లు డిపాజిట్టు	పనిపూర్తిచేయు కాలము
(1) కంభాలదిన్నె అప్పమాంబాపురము రోడ్డులో పిలారి కోటయ్యగారి యింటిదగ్గర తూము కట్టుట.	రు. 800/-	3%	3 మాసములు.
(2) సదరురోడ్డులో గోళ్ళవారికాలువకు P. W. తూములు కట్టుట.	రు. 2300/-	3%	3 మాసములు.
(3) సదరు రోడ్డులో క్రొత్తకుంటదగ్గర తూములు కట్టుట - మట్టిపని.	రు. 2300/-	3%	3 మాసములు.
(4) కంభాలదిన్నె పాతహరిజనపాలెం నుండి క్రొత్తహరిజనపాలెం వరకు మట్టిరోడ్డు వేయుట - తూములు కట్టుట - చపటాలు వేయుట.	రు. 4950/-	3%	6 మాసములు.

—గోళ్ళ తిరుపతినాయుడు — సర్‌పంచ్ - కంభాలదిన్నె.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00

5 నెలలకు „ 6-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

మాడల్ పౌల్ట్రీఫారమ్

కనుపర్తిపాడు (పోస్టు)

నెల్లూరుజిల్లా.

ఇచ్చట శ్రేష్ఠమైన తెల్ల లెగ్హారన్ పొదుగుడు గుడ్లు - టేబిల్‌గుడ్లు (Table Eggs) అమ్మబడును.

పొదుగుడుగుడ్లు డజను రు. 3-75

టేబిల్‌గుడ్లు ఒక్కొటి రు. 0-22

ఒకరోజుపిల్ల ఒకటి రు. 1-00

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

అప్పీలు 277/1963. ఇ. పి. 160/1965.

పాలూరు మద్దులేటి—పా—నంద్యాల—వాది.

యెద్దుల పెద్దయాశ్వరరెడ్డి - పాణ్యం - గోపవరం - ఫ్లోర్‌మిలియాలి —ప్రతివాది.

వాది ప్రతివాది తాలూకు స్థిరాస్తులు యాలముకోరి అమలు అర్జీ దాఖలుచేసియున్నాడు. యాలము నోటీసుకుగాను 19-2-1966 తేదికి వాయిదా వున్నది. సదరు వాయిదారోజు పైకోర్టువారియెదుట పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలను తెలుపుకోనంతట యెక్సుపార్టీగా తీర్మానించబడును.

—ఇనుకపల్లి గురుమూర్తయ్య, వాది అడ్వకేటు.

కాళహస్తి డి॥ ము॥ కోర్టులో

O.S. 37 of 64. E. P. 79 of 65

గుడ్లూరు వీరాసామినాయుడు —వాది.

అమూరు అద్భుతమ్మ —ప్రతివాది.

వేలం ప్రకటన:- వాదికి చేరవలసిన డిక్రీబాకీకిగాను ప్రతివాదికి బాధ్యపడిన షెడ్యూలు దాఖలా ఆస్తులను 14-2-66 తేదికి పైకోర్టులో వేలం వేయబడును. వేలంలో అడిగేవారలు వచ్చి అడుగవచ్చును.

షెడ్యూలు: 1. చిత్తూరు డి॥ కాళహస్తి సబ్ డి॥కు చేరిన కాళహస్తి గాంధీవీధిలో ప్రతివాదికి బాధ్యపడి అమె అనుభవములో యుండు యింటికి చెక్కుబంది వివరము. నాగులగుంట కాలువకు దక్షిణపార్శ్వం. [తూ] నాగులగుంట [ద] 2-వ అయిటం కాళీజాగా [ఉ] నాగులగుంట కాలువ [ప] రమణమ్మ వగైరా కాళీజాగా యీ మధ్య [తూ-ప] 10 గజాలు, [ఉ-ద] 12 గజాల కాళీజాగాలో పూరికొట్టమున్ను పాతవాస్తు 9, కొత్తవాస్తు 5, డోర్ నెం. 69/ఎ రు వేలంకయం రూ 800 లు.

2. 1-వ అయిటమునకు దక్షిణపార్శ్వం: [తూ] నాగులగుంట [ద] మూర్తిగారి రామయ్య కాళీస్థలం [ప] మునూరు మునుస్వామి యింటి ప్రహరీగోడ [ఉ] 1-వ అయిటం కాళీజాగా రమణమ్మ పెరడు కాళీస్థలం యీమధ్య [తూ-ప] 21 గజాలు [ఉ-ద] 21 గజాలు కాళీజాగాయున్ను యిందులో తూర్పుపార్శ్వంవుండు గంగిరేణి చెట్టు 1, పాతవాస్తు 9, కొత్తవాస్తు 5, వేలంకయం రూ 800 లు

E. C. From 10-4-52 to 10-4-64 at S. R. O. Kalabasti.

1. వి. 450 పే. 78 నెం. 807/60 న 11-4-60తేదిన కానంపూడి అమ్మణమ్మ 1, వేణుగోపాలుశెట్టి 2, వీరలు ప్రతివాదికి 1-వ అయిటమును రూ 500 లకున్ను 2-వ అయిటం రూ 500 లకున్ను విక్రయించినారు. వాది స్వాధీనములోవున్నది.

—కే. నారాయణస్వామినాయుడు, వాది వకీలు.

కుష్ఠు-బొల్లి

సర్వమేహవాతలకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H O

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి:

ట్రంకురోడ్డు—నెల్లూరు.

వేలుమొదలియార్ వర్కుషాపుప్రక్కన

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O.S. 104 of 64. E.P. 263 of 65.

కె. వి. దానన్న ... —వాది.

చిన్నప్పయ్య ... —ప్రతివాది.

వాది బాకీకుగాను ప్రతివాది ఆస్తులు పై కోర్టువారు 8-2-1966 తేదిన వేలము వేస్తారు. కొనదలచినవారు వచ్చి పాట చేయవచ్చును.

షెడ్యూలు:- అనంతపురం జిల్లా, హిందూపురం సబు రి. డి. కు చేరిన హిందూపురం తాలూకా, పరసాపురం గ్రామంలో గల ప్రతివాది ఆస్తి వివరము:-

(1) ఇనాంతరి సర్వే నెం. L. 121/3-A రు యి 1-08 ట్లు, తరం రు. 19-45 పూరా.

(2) సర్కారు తరి సర్వే నెం. L. 59-2 రు యి 1-89 ట్లు, తరం రు. 28-35 పూరా.

—M. S. రామకృష్ణ—వాదిఅడ్వకేటు.

నూజవీడు డి॥ ము॥ కోర్టులో

O.S. 173 of 64. E.P. 138 of 65.

చిన్నం అంజమ్మగారు —డిక్రీహోల్డరు.

కారంగుల చంద్రయ్యవగైరా—జె. డెటర్సు

ఈ నెంబరు డిక్రీ నిబట్టి జె. డెటర్సు తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 1-3-66 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము వేయుదురు.

షెడ్యూలు:- కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా, నూజవీడు సబురిజిస్టరీ ఇలాకా చిన్నన్నపేట గ్రామంలోని స్థిరాస్తివివరం:

1-వఐయిటం:- నెం. 441/2 రు పట్టా దాఖలా డి. నెం. 335 రు, యి 1-00 ట్లు, డి. నెం. 356 రు, యి 1-25 ట్లు. వెరశి:, యి 2-25 ట్లులో పడమరవైపు యి 1-75 సెంట్లు శేరీమెర్కభూమికి హద్దులు:- [తూ] సక్కా కాలయ్య మెర్కభూమి కొంతవరకు 1 to 5 ప్రతివాదుల మెర్కభూమి కొంత వరకు [ద] కాజా శీతయ్య తాలూకు పల్లం భూమి కొంతవరకు, ఈ దిగువ 2-వఐటం కొంతవరకు [ప] గవర్నమెంటుహైస్కూలు స్థలం [ఉ] తిరువూరు రోడ్డు సైడుకాలవ కొంతవరకు. ఈ హద్దులమధ్య యి 1-75 సెంట్లు శేరీమెరక భూమి.

2-వ ఐటం:- పట్టా నెం. 237 రు దాఖలా, చింతకుంటనీరు పారుబడిన డి. నెం. 360 రు, యి 2-50 సెంట్లు శేరీపల్లం భూమికి హద్దులు:- [తూ] చింతకుంటకట్ట [ద] పోతురాజు రామయ్య తాలూకు పల్లం భూమి [ప] కాజా శీతయ్య తాలూకు పల్లం భూమి [ఉ] సక్కా కాశయ్య తాలూకు మెర్కభూమి కొంతవరకు, పై 1-వఐటం భూమి కొంతవరకు. ఈ హద్దులమధ్య యి 2-50 ట్లు శేరీపల్లం భూమి.

పై రెండు ఐటములుకలిపి జె. డెటర్సు 1 to 5 డి. ప్రో. పేర 24-4-59 తేదిన రూ. 2500/- లకు వ్రాసిన 2-వ తనఖా బాకీ లోబడే వద్దకమీద

సర్కారుపాట రూ. 3500/- లు.

—వల్లభనేని పూర్ణచంద్రరావుచౌదరి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు

జంతుజాలం జాడలు నీడలు

(4 వ పేజీ తరువాయి)

అచ్చులో ఏదయినా లోపముండి, సరిగా నడువలేకున్నా తుప్పువున్నా, కాలికేదో గాయముండి సరిగా నడువలేకున్నదన్న మాట. అడుగులు దూరం దూరంగావుండి చిందర వందరగా వుంటే పులి పరుగెత్తుతుందనుకోవాలి. ఒక్కొక్కపుడు,ముందరి పాదం, వెనుకపాదం ఒకేముద్రగా వుంటాయి. దానర్థం పులి ముందరి పాదాన్ని జాగ్రత్తగామూది చప్పుడు చేయకుండావేసి తన వెనుకపాదాన్ని ఆ ముందరిపాదం వుండినతావులోనేవేసి నిశ్శబ్దంగా యేదో జంతువును పొంచి వెంటాడుతుందనుకోవచ్చు. ముందరి అడుగు వెనుక అడుగు కన్న లోతుగా దిగబడి ఉన్నట్లయితే పులి ఏదో భారీజంతువును మోసుకుని వెళ్తుందన్నమాట. అటువంటప్పుడు పాదాల కిరువైపులా జంతువు కాళ్లుగాని కొమ్ములుగాని నేలకు తీరాడిన గీతలుంటాయి.'' ఇవన్నీ చెబుతునే 'ఈదగ్గరలో ఒకవాగు; వాగుమధ్యన ఒక మడుగూవుంది అక్కడకు ఎన్నోజంతువులు నీళ్ళుతాగటానికి వస్తాయి. అక్కడకు వెళ్దాంరా' అని తిప్పి తిప్పి వాగువద్దకు తీసుకునివెళ్లాడు.

ఆ పరిసరాల్లో ఇంకో నీళ్లుండే తావు లేనందున అది జంతువుల అడుగులను పరిశీలించేందుకు ఒక Encyclopedia గా వుంది.

''ఇది ముళ్లపంది (Porcupine) అడుగులు. దీనిగోళ్లు చాలా బలిష్ఠంగా పొడుగ్గా వుంటాయి. ఆ గోళ్ళమీదే ఆధారపడివుంది దీనిబుక్తి. చూడు దానిపాదం ముద్ర, ముందుగోళ్ళ అచ్చులు.'' అని చూపించాడు. నాకు వెంటనే అనుమానం వచ్చి ''ఇది ఎలుగుబంటి పాదాలెందుకు కాగూడదూ?'' అని ప్రశ్నించాను.

''నిజమే;రెండూఒకేలాగునవుంటాయి. కాని ముళ్ళపంది వెనుకభాగంలోవుండే ముళ్లు (quills) వ్రాలి నేలకు తగుల్తూ వుంటాయి. కనుక పాదాల ముద్రల కిరుప్రక్కలా గీతలుంటాయి. ఇదిగో ఆ గీతలు'' అని చూపించాడు. చూదిన తర్వాత నమ్మకుండుట ఎలా! (Seeing is believing).

''దుప్పి, కణితి, అడవిదున్న కొండ గొఱ్ఱెల పాదాల గిట్టలు చీలి ముందుకు కోలగా సూదిగా వుంటాయి. గిట్టలు చీలి వున్నా ప్రక్కప్రక్కనే కరచుకొనివున్నట్లు వుంటాయి. పరుగెత్తేటప్పుడు యెడం వుంటుంది. వీటన్నింటికి ముంగాళ్లకుపైన చిన్నగిట్టలు (Rudimentary Hoofs) వుంటాయి. అడవిపందికి చీలివున్న గిట్టల మధ్య యెడం వుంటుంది. దాని వెనుక నుండే చిన్నగిట్టలు చాలా దిగువలో నున్నందున, ఇసుకనేలలోగాని, నడిస్తే ఆ చిన్నగిట్టల అచ్చులు కూడా కన్పిస్తాయి. ఏజంతువుకయినా ముందరికాళ్ళ, వెనుక కాళ్లమధ్య యెడం 30 అంగుళాలకు పైనుంటే; అది పెద్ద జంతువని అనుకోవచ్చు. కొలత యెలా తెలుస్తుందంటావేమో? నీకాలిజోడు సుమారు 10 అంగుళాలుంటుంది'' అని విశదీకరించాడు.

అంతటితో ఆ పాఠం అగలా ''చూడిక్కడ. ఈజాడ దేనిదో చెప్పగలవా?'' అన్నాడు.

''పాము జాడలాగుంద''న్నాను.

''Correct. పాము జాడేను. ఈ పాము విషంలేనిది. గమనించు ఆజాడను. యించుమించు తిన్నని గీతలావుంది ఆ జాడ. విషం కలిగిన పాములజాడల్లో ఎక్కువ అలలలాంటి గీతలుంటాయి. అందుకు కారణం, విషంలేని పాములు తమ ఆహారాన్ని తరిమిపట్టుకుంటాయి అందువలన గమనంలో వేగం జాస్తి. విష ముండేపాములు పొంచి సంపాదించుకుంటాయి మేతను. అందువలన మంద గమనలు. కనుక అలలు యెక్కువగా వుంటాయి. అయినా కొందరిలువ విషం లేనిది. కాని ఆహారాన్ని పొందివట్టుకుంటుంది. నాగరాజు (Hamdrayad) పాములనే తింటుంది, ఆహారాన్ని తరిమి వేటాడుతుంది. అమిత వేగంగా పరుగెత్తుంది. అమిత రోషం కలిగి చాలా విషపూరితమైనదిగా వుంటుంది. ఈ పాము మన అడవుల్లోలేదు.

దీంతో అక్కడి పాఠం పూర్తయింది. ఐనకు వచ్చేసాం. ఆరాత్రి లైటు వెలుతురులో ఒక కణితిని కాల్చాను. వెంటనే రాజాసాహెబు It is a hit దెబ్బతగిలిందన్నాడు. నీకెలా తెలుసునయ్యా అని అడిగితే ''నిజుపాకి మోతతోపాటే గుండు వంట్లోంచి దూసుకుపోయిన ఆంకా తుప్పుమన్న శబ్దంవచ్చింది'' అన్నాడు. జంతువు నిలబడివున్నదగ్గరకు పరుగెత్తాం. అక్కడ రెండు బొట్ల నెత్తురుకారివున్నా జంతువులేదు. లైటు వెలుతురులో అరకాన్ని బాగా పరీక్షచేసి; ''ఆ కణితి మనదేను'' అని అన్నాడు. ''నీగుండు మెడమీదకాక, ఊపిరి తిత్తులలోంచి దూసుకపోయింది. చూడు రెండుప్రక్కలా నెత్తురు. అవక్కన యెక్కువగాను, యీ ప్రక్కన తక్కువగానువుంది. ఈ వైపునుండి ఆ వైపుకు గుండుదూసుకుని పోయిందన్న మాట. గుండు వెలుపలికివచ్చేగాయం యెప్పుడూ పెద్దదిగా వుంటుంది. అందువలన అవైపు నెత్తురు యెక్కువగాకారింది. ఇంకో విశేషమేమంటే ఈ నెత్తురు నురుగు నురుగ్గావుంది; కనుక కచ్చితంగా ఊపిరితిత్తుల్లో దెబ్బ'' అన్నాడు.

''అయితే వెదకుదాంపద'' అన్నాను.

''ఈ పరిసరాల్లో మాది; దొరికితేసరి; లేకపోతే వుదయాన్నే వద్దాం. దెబ్బతిన్న జంతువును, వెంటనే వెన్నాడకూడదు. వేటుదెబ్బకది భయపడి పోతూనేవుంటుంది. బలమయిన దెబ్బతిన్న జంతువు యెక్కడో ఒకదగ్గర కూర్చోవాలని చూస్తుంది. అలా కూర్చున్నప్పుడు దానికి రక్తస్రావమెక్కువగా వుంటుంది. ఇక లేవలేకపోవచ్చు. వెంటబడితే దెబ్బతిన్న జంతువు పరిగెడ్తూ వుంటే, కండరాల కదలికవల్ల మాంసంలోనిగాయం-పైన చర్మంమీది గాయం కలుసుకోక (coincide) రక్తస్రావం మాగిపోవటమో లేక చర్మానికి కండరాలకు మధ్యన పేర్కొనటమో జరుగుతుంది. మనకు నెత్తురుజాడలు దొరకకపోవచ్చు. జంతువును వెంటనే వెన్నాడి అదరగొట్టకుండావుంటే; ఎక్కడో దగ్గర తప్పక కూర్చుంటుంది. అపుడు మనకు శ్రమ లేకుండా జంతువు దక్కుతుంది. కనుక మనం వెళ్ళిపోయి ఉదయాన్నే వద్దాం'' అన్నాడు.

జీపును డ్రయివ్‌చేస్తూనే త్రోవలో—

''జంతువు నిలబడిన దగ్గర ఒక ప్రక్కనే నెత్తురుకారివుంటే, గుండు వంట్లోనే ఇరుక్కునివుందని అనుకోవచ్చు. దెబ్బ ఏ గుండెకో లేక రక్తనాళానికో, తగిలివుంటే, కారేనెత్తురు నిగనిగలాడ్తూ, ధారాళంగా కార్తుంటుంది. పొట్టమీదగాని దెబ్బతగిలితే జంతువు వాంతిచేసుకోవటం, లేక నెత్తురులో మేతకలసి వుండటం; లేక ప్రేవుముక్కలో, వుంటాయి. జంతువు నీళ్ల వద్దకు దారితీస్తే గాయం బలమైనదని, రక్తస్రావమెక్కువగా వుందని అనుకోవాలి. (Internal bleeding) అక్కడక్కడా కూర్చుని వెళ్తుంటే గాయం చాలా బాధాకరమైనదిగా అనుకోవచ్చు. నెత్తురు ముందరి పాదాలవద్దగానివుంటే, దెబ్బ ముందరి భుజాలు, మెడప్రాంతంలో తగిలివుంటుంది. నెత్తురు కారుతుంటూ జంతువుగాని పోతునే వుంటే గాయం చర్మంపైన తగిలినదని; జంతువుకొరకే అవకాశం చాలాతక్కువ'' అని చెప్పుకొచ్చాడు.

బసకు చేరుకున్నాం

మరునాడుదయాన్నే మొదట దెబ్బ తిన్న కావును పరిశీలించాం. నురుగు నెత్తురు చాలా కారివుంది. అక్కడనుండి కొంచెం దూరం నేలమీద నెత్తురు కొరకు చూస్తున్నా. వెనుకనుండి వచ్చి పీపు తట్టి ''నేలమీద నెత్తురేమీ వుండదు. ఇది ఎత్తయిన జీవం. అందుకని సుమారుగా దెబ్బ ఎత్తులో గడ్డిమీద (అక్కడి గడ్డి 4-5 అడుగుల ఎత్తులోవుంది దీన్నే Tiger grass అంటారు) అదిపోయిన బాటకు ఇరువైపులాచూడు. గడ్డికి నెత్తురంటుకుని వుంటుంది. ఇంకో విషయం గమనించు. జంతువు వెళ్లినబాట ఏర్పడి గడ్డి ఆ వైపుకేవంగి వుంటుంది'' అని వంగిన గడ్డిపోచల్ని అణిగిన ఆకుల్ని వాటి కంటుకుని వున్నరక్తం మరకల్ని ఆధారం చేసుకుని; ఒక మైలుదూరంలో జంతువును చూపించాడు.

త్రోవలో ''మనం అడుగడుగూ చూడుకుంటూ పోగూడదు. ముందుకూ ఇరుప్రక్కలా కొంతమేర పరిసరాల్ని అవగాహనం చేసుకుంటూ వెళ్లాలి. కోతులు-పక్షులూ ముఖ్యంగా నెమళ్లు పులి-చిరుత పులి బోలిడిని; ఏమయినా హెచ్చరిస్తా ఏమోనని వినాలి.'' అని అన్నాడు.

''ఎప్పుడూ మనం, జంతువును, జంతువుకన్న ముందుగనే చూడగలగాలి. అడవుల్లోని జంతువులు జంతుప్రదర్శనశాలలోవలె కన్పిస్తాయనుకోకూడదు. కదలే ఆకు చిరుతచెవి కావచ్చు. పొదలో నిఎండనుకున్న తెల్లనిమచ్చ పెద్దపులిపొట్ట అయివుండవచ్చు. చెట్టు ఊడలా అగుపడేది కొండచిలువ ఆహారంకోసం పొంచివుండినదై వుండవచ్చు. కనుక ఎంతో అప్రమత్తత అవసరం.

''జంతువు మనల్ని పసిగట్టిందనుకున్నపుడు కొయ్యబారినట్లు నిలబడిపోవాలి. (Freezing).

''సూర్యుని కిరణాలు మనకళ్లల్లోపడేటట్టుగాను వెళ్లకూడదు. మనతుపాకీ నాళం సూర్యరశ్మికి నిగనిగలాడేటట్లుగాకూడా వుంచకూడదు.

''సూక్ష్మంగా చెప్పాలంటే (1) నిశ్శబ్దంగా నడవాలి (2) గాలికి ఎదురుగా వెళ్లాలి. (3) సూర్యరశ్మి మనకళ్ళల్లో పడేటట్టుగా వెళ్లకూడదు. (4) ఏదయినా అనుమానంవస్తే కదలక మెదలక నిలబడి పోవాలి (5) ఎప్పుడూ జంతువుకు వెన్నివ్వకూడదు. (6) జంతువును జంతువుకన్నా ముందుగా మనం చూడగలగాలి (7) మన తుపాకీనాళం, సూర్యరశ్మికి నిగనిగలాడేటట్లుగా వుంచకూడదు.''

ఇవన్నీ రాజాసాహెబ్ వివరిస్తుంటే, పిడికిలి మించనిహృదయంలో కదలికమించిన అనుభవంవున్న ఇంతమంచి సహచరుడు వేటకు దొరుకుట ఒక మహాద్భాగ్యం అనిపించింది.

వ్రాసినదంతా విన్నదీ-కన్నదీ, చదివిందీ. ఈఅన్వేషణ(Tracking)అనేకళ ఒకరుచెబితేవచ్చేదికాదు. అనుభవంమీద గ్రహించుకోవాలి. కాని పాఠ్యపుస్తకాలు గురువులేండీ ఏవిద్యారాదు.అడవులే విద్యాలయాలు. అడవులలోని బాటలే పాఠ్యపుస్తకాలు. మంచి అనుభవంవున్న వేటగాళ్లే అధ్యాపకులు. బళ్లోకివెళ్లినట్లే అడవుల్లోకి వెళ్ళి పట్టభద్రులంకాండి.

కాకి, అందులో మాలకాకి. చిప్పునలేది చెట్లమీదచేరి, ఈ వ్యాసాన్ని వ్రాయించింది. దానికి నావీ, మీవీ ధన్యవాదాలు. ఈ వ్యాసం అంకితం అకాకికే.

లోకసంచారి

(3-వ పేజీ తరువాయి)

ఆ తర్వాత కమ్యూనిస్టు రాజ్యాలను కల్పిన కోమిన్‌ఫారం (Cominform: Communist International information Bureau) ద్వారా ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమాలను కొంత కాలంనడిపించారు.చరిమిలాన అదీ మాయమైనది.దీనికంతకూమూలం స్టాలిన్ సిద్ధాంతం: ఏకదేశంలో సోషలిజం(Socialism in a single country). ఈ సూత్రాన్ని విరోధించి ప్రపంచ విప్లవం Permanant revolution సూత్రావళిద్వారా) రావలెనని తెలియజేసిన కమ్యూనిస్టు ప్రతిపక్షం (Communist opposition) కి. శే. లియోన్‌ట్రాట్‌స్కీ నాయకత్వాన వర్ధిల్లినపుడు, దానిని బుఖ్రావా, రియాక్షనరీ వర్గైరాల్కింద జమకట్టించి, స్టాలిన్ దానిని పూర్తిగా అణచివేయ గల్గినాడు.

అదిలగాయతు రష్యా రాజకీయం, కొంచెం మార్పులతో-చేర్పులతో, అగ్రరాజ్యమైన కమ్యూనిస్టు సోవియట్ యూనియన్ క్షేమంగా వుండటానికి ఎట్టివిధానం అనుకూలమో, అదేవిధానం అచరించబడినది.

దానికి మరొక రాజ్యం బాల్కన్ రంగంలో (యుగోస్లావియాలో) సమానంగా వచ్చేసరికి టిటో-స్టాలిన్ సంఘర్షణ వచ్చింది. ఆ పోరాటంలో టిటో గెల్వడం మనకందరికీ ఆనందాన్ని కలిగించింది; స్టాలిన్ వారసులుకూడా నేడానందిస్తున్నారు. అలీన విధానాన్ని ప్రపంచంలోకి ప్రవేశపెట్టిన మహానుభావుడు మార్షల్ టిటోయేగదా!

ఆ తర్వాత హంగరీలో కమ్యూనిస్టులే విప్లవం తెచ్చారు. ఇతరులు అందులో కలిసిన తర్వాత, స్వాధీనం తప్పింది. మళ్ళీ రష్యన్ టాంకులువచ్చి, విప్లవాన్ని అరంభించిన కమ్యూనిస్టుపార్టీకి అధికారాన్ని అప్పగించి వెళ్ళినవి. కమ్యూనిస్టురాజ్యంలో ఒక కమ్యూనిస్టుపార్టీ వకాకనేత్తడం యిదే ప్రథమం.

కమ్యూనిస్టు రాజ్యాలలో కమ్యూనిస్టు ప్రతిపక్షాలను రాజ్యాంగరీత్యా కృషిచేయనివ్వడం ఆ రాజ్యాలకే క్షేమంకాదంటే, హంగరీ సంఘటనవంటిది తప్పదు. అది వచ్చిన తరువాత, ఏదారికి పోతవో ఎవరికీ తెలియదు.

అది పోనీయండి. అసలుసంగతికి వస్తాం. కమ్యూనిస్టుద్యమం స్థానే కమ్యూనిస్టురాజ్యం ప్రాధాన్యం వహించేసరికి, ఆసియాలోనే రెండవ సమానరాజ్యం వచ్చింది. దాని ఫలితం అందరం అనుభవిస్తూనేవున్నాము.

కమ్యూనిస్టు రాజ్యాలలో ప్రతిపక్షం వేరే లేనపుడు, మరొక క. రాజ్యమే ప్రత్యక్షంగా విరోధించే స్థితి వచ్చింది. రేపు ఈ దేశంలో క. పార్టీ రాజ్యానికివస్తేమాత్రం ఏం కాబోతుంది?

ఆసియాలో నీవా—నేనా అనే కలహం తప్పదు. అందువలన దూరదృష్టితో భారత కమ్యూనిస్టులు వర్తించవలసి వుంటుంది. వారధికారంలోకి అవిధంగా రాకున్నా, తమకీదేశంలో ఒక స్థాయిలో ఆదరణ అనేది వుండవలెనంటే రష్యా క. పార్టీ అభిమానం చాలదు. దేశాభిమానంగలవారి ఆదరణను వారు పొందవలెను. అందుకుగాను,రష్యాకామ్రేడ్సుతో వీరుచెప్పవలసినదేమనగా:1)చైనా నేడుకొమ్ముదిగివచ్చినా, మనంజాగ్రత్తగా వుండవలసినదే.తెలియక, మా నెహ్రూ తెల్లదివన్నీ పాలనుకుని, నల్లదివన్నీ నీళ్ళనుకొని, టిబెట్టును మన దాయాదికిచ్చాడు. టిబెట్ అనగా అది మా 'ఔటర్ మంగోలియా' అని భావించండి. 2) అందువలన ఆ సీమకు వెంటనే కనీసం autonomy (స్వారాజ్య స్వేచ్ఛ) లభించేటట్లు మనం చూడవలెను. 3) మా సీమలో ఆక్రమించిన భాగాన్ని విడిచిపెట్టి చైనా వెళ్ళవలెను.

పై ప్రాతిపదికపై చైనా—రాజీ బాపతు చర్చలు సాగించి, భారత కమ్యూనిస్టులు (రైటిస్టులు) కొంతవరకు కృతకృత్యులైతే సంతోషిస్తాం.

నెల్లూరు నాటక నాటిక పోటీలు — సమీక్ష

ఏకపాత్రాభినయం ఒక్కటీ బాగాలేదు!

అనుబంధం: తెలుగు పత్రన మందిరం, మద్రాసువారు ఈ నాటికను ప్రదర్శించారు. పెళ్ళికాకముందే గర్భవతియైన తన కూతురును యింట్లోవుంచి, బిడ్డను రోడ్డుమీదపారేసి, ఆమెను తన మేనల్లుడికిచ్చి పెళ్లిచేయాలనుకుంటాడు. కాని కూతురుకు గర్భంచేసిన వరుసకుడు బిడ్డను వెతుక్కుంటూ, యుద్ధరంగాన్నుంది తిరిగి వస్తాడు. పిల్లతండ్రి అతన్ని రానీయడు. ఈవిషయాలన్నీ కుమార్ తెలునుకుని రామానంద్‌లను కలువుతాడు.

ఈ ఇతివృత్తాన్ని యిలా సాగిందాలో రచయితకు తోచలేదు. సంభాషణలు జగుప్సాకరంగా, పేలవంగా వున్నాయి. దీనితగినట్లు నటీనటులుకూడా శక్తివంతమైనవారు కాకపోవటంవల్ల అనలే రక్తికట్టలేదు. కేవలం— అరవటమూ, ఏడవటమూ నటన అనుకుంటేయెట్లా?

ఆత్మవిశ్వాసం వుండటం మంచిదేకాని, పోటీలలో పాల్గొనేముందు నటీనటుల ఎన్నికైనా సక్రమంగావుండటం అవసరం!

అరాత్రి: రచన కుర్రా ఆర్టు థియేటర్సు, మద్రాసువారు 12 వ తేది ఈ నాటకాన్ని ప్రదర్శించారు

"తాళి కట్టినవాడా? తనువు ముట్టినవాడా? ఎవరు భర్త?" అనే సమస్యను రచయిత ఈ నాటకంలో శలెత్తినది, శక్తిరాన్ని పరిచినా, మనస్సు చెరచబడలేదు కాంట్టి తాళికట్టినవాడే భర్త అనిపిస్తాడు

★★ శ్రీ కొలను బ్రహ్మానందరావు ★★

స్త్రీపాత్రచేత! ఇందులో పౌరుషమేమిటో రచయితకే తెలియాలి.

కేవలం మూడు పాత్రలతో రెండు గంటల నాటకాన్ని రక్తికట్టించాలంటే రచనలో విసువువుండాలి. సంభాషణలు పౌరుషంగావుండాలి. చకచకా సీనులు నడవాలి. సంభాషణల్లో వునరుక్తిదోషం వుండకూడదు. ఈ నాటకంలో యివేవిలేవు.

సినిమాల్లోవలె బ్రహ్మాండమైన అతి వ్యయప్రయాసలకోర్చి సెట్టును రంగస్థలంమీదనిర్మించారు. స్పెషల్ లైటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. నటీనటులు వదిరోజుల పాటు లేవలేనట్లుగా రంగస్థలంమీద వీర విహారం చేశారు. కాని ప్రయోజనం?

మొదటి సీనులోనే రచయిత, దర్శకుడు రక్తికట్టించలేకపోయారు. కానులు, లాంగ్‌షాట్, మిడ్‌షాట్, క్లోజ్-మిడ్ షాట్లుతీసి పిక్చరైజ్ చేస్తారుకాని నాటకంలో అది ఎలా సాధ్యం?

ఇక గజ్జలరాముడు కత్తులరాముడు పోట్లాడే హాస్యాన్పదంగా వుంది. గజ్జలరాముడును చంపాలని కత్తితీసుకున్న కత్తులరాముడు అరవటం, అట్టహాసం చేయటం అనవసరం. పిరికివాడైన గజ్జలరాముడును చంపేందుకు ఆ అట్టహాసం చేసిరి?

నటన విషయం చూద్దామా—గజ్జలరాముడు వాచికంలో Continnty లేదు. ఒకసారి 'యాన'గా మాట్లాడుకాడు. ఒకసారి చక్కని వ్యవహారికం ప్రయోగిస్తాడు. ఇదంతా మనకు సినిమాలలోంది వచ్చిన నికృష్ట సంప్రదాయం.

ఇక కత్తులరాముడు యెంతసేపు, లైట్ పోకసింగ్ తనపై వడుతోందో లేదోనని చూసుకోవటమే సరిపోయింది! కొంచెం లైట్ ముఖంమీదపడగానే అరవటం.

ఇక కానులు పాత్రధారిణి వేషంబాగానే వుందికాని పిచ్చిగా అరవటం, గంతులు వేయటం నటన అని అమెకెవరో చెప్పినట్టున్నారు. అ అమ్మాయికి నరైనశిక్షణ యిస్తే నాటకాల్లో రాణించగలదు.

కసాయిగుండె: రత్న శ్రీ ప్రైవేట్ ఆర్ట్స్, మద్రాసువారు ఈ నాటికను ప్రదర్శించారు.

కరణం వరంధామయ్యకూతురు వద్మ. ప్రియుడితో యింట్లోంచి పారిపోయి బిడ్డను కంటుంది. అప్రియుడు బలాయత్కారంగా అమెకర్తవున్నాడు. కాబట్టి మీరు వాదులాడుకోవటం అనవసరం.

పి. వెంకురెడ్డి కొమరిక

ప్ర: 'ఇల్లాలు'లోని కె. వి. నాగేశ్వరరావునుగురించి మీ అభిప్రాయం?

జ: శ్రమవడితే పైకిరాగలడు.

డి. వెంకటరెడ్డి సూళ్ళూరుపేట

ప్ర: నాగేశ్వరరావు, వద్మిని కలిసి నటించిన మొట్టమొదటి చిత్రమేది?

జ: 'ఓర్ఇరవు' అనే తమిళచిత్రం.

కోదేశ్వరరావు కందుకూరు

ప్ర: 'సత్యం, శివం, సుందరం'లో నటిస్తూన్న అశోక్‌కుమార్ యెవరు?

జ: నరిక్రొత్త తెలుగునటుడు.

పద్మావతి తాటాకులదిన్నె

ప్ర: 'పాండురంగమహాత్మ్యం' సంగీత దర్శకులెవరు?

జ: టి. వి. రాజు.

గోవ్డు సుబ్బారావు పామూరు

ప్ర: సినిమాపాటలు వ్రాసే 'రాజశ్రీ' స్త్రీయా?

జ: పురుషుడే!

యలమందయ్య ఉప్పలపాడు

ప్ర: 'మొనగాళ్లకుమొనగాడు' హిందీచిత్రం పేరేమి?


జ: 'ఉస్తాదోంకే ఉస్తాద'.

కాంతారావు సునాబేడ

ప్ర: ఫిలిమ్స్‌డివిజన్‌వారి 16 లేక 35 మి.మీ. చిత్రాలు వ్రయివేటు ప్రదర్శనలకు లభ్యమవుతాయా? ఎవరికివ్రాయాలి?

జ: ఫిలిమ్స్ డివిజన్, బొంబాయి వారికి వ్రాయండి.

——



బి. విశ్వనాథరాజు గూడూరు

ప్ర: రామారావు ఆంధ్రదేశపర్యటన సందర్భంలో, నాగేశ్వరరావును అభిమానించే సంస్థలు ఘనాకాంక్షలు తెలువలేదు. కారణం పార్టీ విభేదాలా?

జ: అవన్ని పార్టీరాజకీయాలని మీరు గ్రహించే నాచేతచెప్పించాలనుకోవడం దేనికి?

కె. బాబురావు గూడూరు

ప్ర: నుదేష్‌ప్రొడక్షన్స్‌వారి చిత్రానికి దర్శకుడు దాణుర్యను బుక్ చేసి, మళ్ళీ తొలగించుటకు కారణం?

జ: దాణుర్యను విజయావారు బుక్ చేసుకున్నారు. అయనతో పెట్టుకుంటే ఇప్పట్లో జరిగేపనిగాలేదనే.

పకీర్‌సాహెబ్ కలిగిరి

ప్ర: 'అడ్రస్తకు'లో సీతకు ద్రోహం తలపెట్టిన షేర్ ఖాన్, ఆమె రాజా ఫోటోకు పూజచేస్తూండడంచూసి తన మనస్సెలామార్చుకున్నాడు?

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే వంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు—33.

జ: చిత్రం నిడివి పెరిగిపోతోందని దర్శకునికి అప్పుడు గొర్రెద్విపుంటుంది. కథను అడ్డతోవ పట్టించాడు.

కె. రంగనాయకమ్మ నెల్లూరు

ప్ర: ఇమున గర్భవతియని వా స్నేహితురాలంటే, నేను కాదంటున్నాను. ఎవరిది నిజం?

జ: ఆ విషయం చూచుకొనేందుకు ఇవ్వాడు

నాటికపోటీలు—ఒక అభిప్రాయం

న్యాయనిర్ణేతల తీర్పులు న్యాయంగాలేవు

శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు

ఈ పోటీల్లో నాటికల ప్రదర్శనల కంటే నాటికా ప్రదర్శనలు కొన్ని చాల చక్కగా వుండినాయి. నాటికల్లో, రాజీవం, తెరవెనుక హైదరాబాదు, నెల్లూరు వారివి తప్ప మిగతావాన్ని వరిష్ఠస్థాయిలోలేవు. ముఖ్యంగా "మిణుగురు పురుగులు" – అనే నాటిక వరిష్ఠతకు తలవంపు కలిగించేదిగావుంది. పోటీలకు నాటికలను ఎన్నుకోవటంలో 'నెప్టా'వారు మొగమాటాలకు, పలుకుబడులకు లోనుగాకుండే ఎంతో బాగుండేది. పోటీ నాటకాలుగాని, నాటికలుగాని ఉన్నతస్థాయిలో వుండాలని అందరూ ఆశిస్తారు. ఆ ఆశకు అనుగుణంగా జరిగినప్పుడే వరిష్ఠతకు అర్థం వుంటుంది. కళకు సార్థకత దక్కుతుంది.


నాటిక, నాటిక ప్రదర్శనంను నేను నమీక్షించదలచలేదు. న్యాయనిర్ణేతల పోటీ ఫలితాల నిర్ణయాన్నిగూర్చి వరామర్శించదలచాను. న్యాయనిర్ణేతల నిర్ణయంమీద, పోటీలలో పాల్గొన్న కళాకారుల లోనేకాదు, ప్రేక్షకులలోగూడా దాలజనంతృప్తి ప్రబలింది. ఎందుకంటే, ఉత్తమ ప్రదర్శనలను మరుగుపరచారు. ఉత్తమ నటనను కించవరచారు. 'న్యాయనిర్ణేతలదే తుదినిర్ణయం' –అనే కంచుకోటను వరిష్ఠతవారు నిర్మించిపెట్టారుకాబట్టి, 'న్యాయనిర్ణేతలను ఎవ్వరూ నిలదీసి అడిగేందుకు అవకాశం దిక్కలేదు. అప్పటికీ అడిగేందుకు కొంతమంది వ్రయత్నించారు.

మద్రాసువారు ప్రదర్శించిన 'అందని అదర్శం' నాటిక, పోటీలోకిగూడా రాతగని నాటిక. కథావస్తువులో ఉదాత్తతలేదు. రచనలో విసువులేదు. ప్రదర్శనలో యింవులేదు. నటనలో గొప్పలేదు. అయినా, ప్రదర్శనకు ప్రథమబహుమతి, ఉత్తమరచనకు బహుమతి, ఉత్తమనటునికి, ఉత్తమవిలాకు బహుమతులు. అదే విధంగా 'నమిధ' నాటిక కు ద్వితీయ బహుమతి. 'రాజీవం' నాటిక యీ రెంటిలో దేనిలోనూ, వివరంగానూ తినిపోదు. యీ పోటీల న్యాయనిర్ణయంలో, న్యాయనిర్ణేతలు పలుకుబడికి లోనెయ్యారనిదాలా

—కొరవ 10వ పేజీలో

కీ॥ శే॥ పల్లేటి సుబ్రహ్మణ్యం నాయుడుగారు

జనవం : 22-7-1908.
మరణం : 15-1-1966.



నూజూరుపేటతాలూకా, విశనిర్గామ వ్యముఖరైతు, నెల్లూరుజిల్లాలోని శ్రీమంతుల కుటుంబాలలో వొకరైన వల్లేటి సుబ్రహ్మణ్యంనాయుడుగారు ఈ నెల 15-వ తేదీన మద్రాసులో వారి స్వగృహములో హృదయనంచలనం ఆగిసకారణాన పరమపదించారని తెలువుటకు మిక్కిలి చింతిస్తున్నాము.

శ్రీ నాయుడుగారు 1959-లో జరిగిన నాయుడుపేట వందాయతీ సమితి ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీతో గెల్చొంది, 4½ సంవత్సరాలు సమితి వ్యవల అదరాభిమానాన్ని అశేషంగా చూరగొన్న గొవ్వవ్యక్తి.

నిస్వార్థ సేవావరాయణత్వంతో నాయుడుపేట సమితి అభివృద్ధికై ఆహర్నిశలు కృషి చేసిన వ్యక్తా రంజకుడు.

వూడేరువందాయతీఅధ్యక్షులుగా పోటీలేక విరగ్గీవంగా మూడు వర్యాయములు ఎన్నుకోబడి గత 15 సంవత్సరాల కాలం ఎంతో సేవచేసిన త్యాగధనుడు.

శ్రీ నాయుడుగారు బాల్యంనుంచి కాంగ్రెసు అభిమానియేగాక, ఎన్నో విధములుగా సంస్థలు తోడ్పడినవారు.

శ్రీ నాయుడుగారి అకాల మరణానికి వారి కుటుంబీకులందరికి సానుభూతిని వ్యక్తపరిస్తున్నాము. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని వ్యసాదించుగాక.

—మిత్రులు.

In the Court of Adoni District Munisiff - ADONI.

O. S. 63 of 55. E. P. 237 of 64. Adoni Mutual Benefit Permanent Fund, Ltd., by its President N. Shanthanna —D. H. C. Venkaiah & others—J. Ds.

Please take notice that the DecreeHolder has brought the properties of J. Ds. for sale to realise the decree debt. The sale is posted to 11—3—66 in the above Court premises. Further particulars can be had from the D Holder's Advocate.

Schedule:- Lands situated in Kurnool Dist. Reg. Alur Taluk Aspari Bus. Regd. Situated in Chinna Hothur village belonging to Jd.

S. No. 429. A. 7-39 C. Taram Rs. 16-10-0, Circar Panji, Village Chinna Hothur.

—C. Srinivasa Rao,
Advocate for D. H.

నెల్లూరు రైతాంగం ఘోష

(4 వ పేజీ తరువాయి)

మూరు 6¾; 5 నుండి 10 వరకు 8¾; 10 నుండి 15 వరకు 11; 15 అంతకు పైబడి ఎకరాకు 15 తూముల వంతున లెవీ ఇవ్వాలని నిర్ణయించబడింది. అవిధంగా అవ్వకపోతే రైతులకు డిమాండు నోటీసులు జారీ అయిపోదావుంటాయి. ఇందులో రెండు సమస్యలున్నాయి. ఒకటి: ఎకరాల లెక్క తీసుకున్నారేకాని, నేలను పరిగణనకు తీసుకోలేదు. రెండువుట్టు వండేదీ ఎకరే; పదితూములు వండేదీ ఎకరే. ఎకరాకు రెండువుట్టు వండించుకునే రైతూ, ఎకరాకు వందుం పండించుకునే రైతూ ఒకేరేటులో లెవీ చెల్లించాలి. ఇది న్యాయమా? తనకున్న తూమిలో పండే గింజలు తన, తన కుటుంబ భత్యానికి సరిపోయ్యే రైతు ఏమి చెయాలి? లెవీనిగూర్చి ఆలోచించేటప్పుడు, ఇలాంటి రైతులుంటారని ప్రభుత్వం అనుకున్నట్లు లేదు. రెండవ సమస్య: బాగ వండితేనే నిర్ణయించిన లెవీ యివ్వడం కష్టం. రైతు మరునంవత్సరం వ్యవసాయానికి, తోటవానికి ఎత్తిపెట్టుకొని, మిగిలినది మాత్రం అమ్ముకుంటాడు. ఆ అమ్ముకోవడమనేది అందరికీ ఒకలాగావుండదు. రైతుకుండే తూమినిబట్టి, వండేవంటనుబట్టి, ఖర్చులను బట్టి వుంటుంది. ఎకరాకు పదితూములు దామాషాన అమ్ముకునే రైతు వుండవచ్చు; యింకో ఐదుతూములు అధికంగా అమ్ముకునే అవకాశముంటే రైతూ వుండవచ్చు; అసలు దిప్పెడు గింజలు అమ్ముకునే అదృష్టంలేని రైతూ వుండవచ్చు. ఇది మామూలు రోజుల్లో వరిస్థితి. పంటలు వూహ్యమైన ఈ వైపరీత్యపు రోజుల్లో 15 ఎకరాలు దిందివున్న పెద్దరైతులు కూడా లెవీయివ్వడం దుస్తరమనే మాఅభిప్రాయం. ప్రతిరైతూ తనకు వండలేదని, తనవద్ద లెవీ యివ్వగలిగినన్ని ధాన్యం లేవని అధికార్లకు తెల్పుకోవడం, తగ్గించమని పొందడం సాధ్యమయ్యేవనిగాదు. ప్రభుత్వమే దీనికి తగిన నదుపాయాన్ని ఆలోచించి, రైతులకు సహాయపడడం ఆవసరం.

ఇక లెవీకి యివ్వగలిగిన రైతులనుండి వుడ్ కార్పోరేషన్ నట్ పీజంట్లు యెంత వరకు సకాలంలో తీసుకోగలుగుతున్నారు అనేది ప్రశ్న. ఏ జిల్లా మార్కెటింగు సొసైటీయో, లేక ఏ నాయుడు దశరథ రామరెడ్డిగారిబోటి ఒకరిద్దరు పీజంట్లో యిస్తానన్న రైతువద్ద డబ్బు చెల్లించి సకాలంలో తీసుకోగలుగుతున్నట్లున్నది. అందులోకూడా జిల్లా మార్కెటింగు సొసైటీకి కార్పోరేషన్ అడ్వాన్సుగా యిచ్చిన డబ్బు వసతివున్నా, నాలుగు ఫిర్కాలలో పీజన్సీ తీసుకున్నందువల్ల, అన్ని దోట్ల ధాన్యం సేకరించే స్తోమతలేదు. అందువల్లకూడా అలస్యం జరిగిపోతుంది. ఇతర పీజంట్లలో తడిసిన ధాన్యాన్ని వెంటనే డబ్బు చెల్లించడంలేదు. ఒక నెలరోజులు తాళి కాని యివ్వలేమని, దానికి ఒప్పుకుంటేనే ధాన్యం తీసుకుంటామని అంటున్నారట. కొందరు అసలు ధరలోనే కోత పెడుతున్నారట. ఎన్ని షరతులుపెట్టినా, ఎన్ని నిర్బంధాలు విధించినా చచ్చినట్టు పీనా రైనా రైతు ధాన్యాన్ని తమకే యివ్వాల కాబట్టి పీజంట్లు ఈవిధంగా పెట్టు జేన్తున్నట్టున్నది. అదే వుడ్ కార్పొరేషన్ నియమించిన పీజంటుకైనా రైతు లెవీ ధాన్యాన్ని యిచ్చి, రసీదు తీసుకునే సౌకర్యాన్ని కల్గించివుంటే రైతుకు అనుకూలంగా, లాభదాయకంగాకూడా వుండేది. ఒక్కో పీజంటు గ్రామాలు వంచకం చేయడంవల్ల, అతడు తన యిచ్చివచ్చినట్టు వ్యవహరించడానికి పిలుకలుగుతున్నది. శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి కలెక్టరు గారికి నివేదించిన అంశాలలో యిదొకటి.

ఈ విధంగా ధరలో, తూకంలో, సౌకర్యంలో రైతుకు యీ లెవీవల్ల, పీజంట్ల గుత్తవ్యవహారంవల్ల తీరని అపకారం జరుగుతున్నది. రైతుకు వుట్టిచెల్లించే ధర రూ 400 లు. కాని కార్పొరేషన్ నియ్యానికి నిర్ణయించిన ధరచూస్తే వుట్టి 480-500 రూపాయలు అవుతుందని అనుభవజ్ఞుల అంచనా. అంటే ఈ నూరు రూపాయలతేడా మధ్యలోవున్న పీజంట్లకు, కార్పొరేషన్ ఖర్చులక్రింద పోవున్నదన్నమాట. రైతుకు కాణీదర యిక్కువ ముట్టడంలేదు; కొనుగోలుదారుకు వియ్యం చౌకగా లభ్యం కావడంలేదు. ఇదీలెవీ విధానంవల్ల,కార్పొరేషన్ పెత్తనంవల్ల రైతులకు, కొనితినే పేద మధ్యతరగతి ప్రజలకు కలుగుతున్న లాభం!

లెవీలేని దానివల్ల గతనంవత్సరం కాని, అంతకుముందు సంవత్సరంకాని ధరలు పెరిగిపోయాయా? వియ్యం కలవయ్యాయా? అంటే అదేమీలేదు. ప్రయివేటు వ్యాపారులు కిలో 74 పైసలకు అమ్ముతుంటే, కార్పొరేషన్ పంపకం వచ్చినతర్వాత ఒక్కసారి 86 పైసలకు పెరిగికూర్చున్నవి. వ్యాపారస్తుడు 74 పైసలపై ఒకటి రెండు పైసలు పెచ్చు అమ్మినా అది నేరం అయింది, అతను శిక్షింపబడినాడు. కార్పొరేషన్‌కోసం వచ్చిన పైసలుపెంచి అమ్మినా, అది సక్రమమైన ధర అయింది! వరిపాలన చేయాల్సిన ప్రభుత్వం, వ్యాపారానికివిగితే ఇట్లనే వుంటుంది!!

ధరలు పెరగకుండావుండే కీలకం సేకరణ, వంపకాలను ప్రభుత్వం హస్తగతం చేసుకోవడంలో లేదు; జిల్లాదాటి ధాన్యము-వియ్యము బయటకుపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోడంలోనే వుంది. గత సంవత్సరం ధాన్యం పెరగలేదంటే; నవంబరు, డిసెంబరు మాసాల్లో కూడా వియ్యానికి కటకట వీర్పడలేదంటే కారణం దొంగరవాణాను అరికట్టడంలో అధికార్లు కొంతవరకు కృతకృత్యులు కావడమేనని చెప్పకతప్పదు. అలాంటప్పుడు ధరమాత్రం నిర్ణయించి, దొంగరవాణాను గట్టిగా అరికట్టి, తమకు కావలసినది మిల్లర్లవద్దనే తీసుకొని జిల్లాలోమాత్రం స్వేచ్ఛా వాతావరణానికి అవకాశమివ్వడం ఎంత బాగుంటుంది? ప్రయివేటువ్యాపారి అయితే, ధాన్యంకొనుగోలులో పోటీవుంటే ఈనాడు రైతు అనుభవిస్తున్న కష్టనష్టాలేవీ లేకుండా పోతాయిగదా! వాలుగు రూపాయ లెక్కువగా రైతుకు చెందకూడదని, వ్యాపారస్తుడనేవాడు వ్రతకరుడవని తప్పితే, బరావతంచంటి ఈ వుడ్ కార్పొరేషన్ బరువును ప్రజలు మోయవలసిన అవసరమేమిటి? కార్పొరేషన్ ప్రత్యేకంగా సాధిస్తున్నదేమిటి?

మమ్మల్ని అడిగితే, ప్రభుత్వం సేకరించడం చుకున్నది సేకరించుకొని, మిగిలినధాన్యం రవాణామీద నిర్బంధాలు సడలిస్తే, రైతుశ్రమఫలిస్తుంది, ఇతర ప్రాంతాలకొరత తీరుతుంది. రైతుకు నాలుగురూకలు మిగిలితే కాని, అదికోత్పత్తికి అతనికి వుత్సాహంవుండదు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలె.

ఆహారమంత్రి శ్రీ పి. సి. రైతు పేరుకు రైతుకాదు; వ్యవసాయంలో వ్యంతంగా శ్రమ తీసుకుంటుండిన ప్రత్యక్ష రైతు. రైతు కష్టసుఖాలు బాగ ఎరిగినవాడు. రైతుపట్ల సానుభూతి గలవాడు. నిరాశాభిప్రాయాలను వెల్లడించడానికి, స్వతంత్రంగా,వ్యక్తిత్వంగా వ్యవహరించడానికి ధైర్యం కలవాడు. అలాంటి పీ. సి. లెవీ విషయంలో అంత పట్టుదల చూపుతున్నాడంటే; పాత ఆహార విధానాలనే తానూ అనుసరిస్తున్నాడంటే అశ్చర్యం కలుగుతుంది. మంత్రిత్వమనేది మనుషులమీద మత్తుమందుచల్లి మార్చి వేస్తుందాఏమి? పీ. సి. కి లేదీ నెల్లూరుకు వస్తున్నారు. వంటల విషయం విచారించమని; ఆ పిమ్మట లెవీని కొనసాగించడం న్యాయమాఅనేది పరిశీలించమని; లెవీకి సంబంధించి రైతుల యిబ్బందులను గమనించమని కోరుతున్నాము. రైతు మంత్రిగా ధైర్యమైన, స్వతంత్రమైన, నిర్బంధాలకు అస్కారంలేని ఆహారవిధానాన్ని అనుసరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

—మా ప్రత్యేకవిలేఖరి

నాటకపోటీలు

(9 వ పేజీ తరువాయి)

సూర్యకాంతంలాంటి పెళ్ళాం, రమణారెడ్డి లాంటి మొగుడు, విశ్వనందన యిల్లు పట్టని శేఖర్, చేవని కొలిచే అతనిభార్య గీత. ఇంట్లో వదినగారి పోరుపడలేక వీధులుతిరిగే శేఖర్ వ్యాక్తావంలో యింటికి వచ్చేనరికి భార్య ఆత్మహత్య చేసుకొని వుంటుంది.

ఈ నాటకంలో టీంవర్క్ బాగుంది. నటీనటుల్లో ఫలానావారు బ్రహ్మాండంగా నటించారని చెప్పేందుకు అవకాశం లేకపోయినా అందరూకలసి నాటకాన్ని రక్తికట్టించారు. ఈ నాటకానికి కన్సొలేషన్ బహుమతి లభించింది.

నాటకంలో సినిమాల్లోవలెనే వడిగట్టు పాటలున్నాయి. సంగీతం బాగున్నందున ఉత్తమ సంగీత దర్శకత్వానికికూడా బహుమతి లభించింది.

ఇప్పటికి నాటికల పరిశీలన జరిగింది. ఇక చిత్రపాత్రాభినయాలు వున్నవి. వీటికి న్యూట్రిషన్లు లేవుకాబట్టి అంతావచ్చారు. వీటిల్లో రెండు విభాగాలున్నవి. ఒక పౌరాణికాలు, రెండు సాంఘికాలు.

పౌరాణికాల విభాగంలో రంగు వూనుకోవాలన్న కండూతిగలవారంతా వచ్చారు. ఒక్కరికీ నటనరాదు. అంతా త్రైలాగులు వప్పగించినవారే. కొంతమందికి పోర్షనులుకూడారావు. ఒక దుర్యోధనుడు గదను యెత్తుతూ కిరీటానికి కొట్టుకొని, గదను 'సింహాసనానికి' అనించబోయి క్రిందపడేసి రసాభాస చేశాడు. పరిషత్తుకు వచ్చేవారు యెంతజాగ్రత్తగారావాలి? త్రైలాగుతోపాటు నటననుకూడా తోడిస్తేనేకదు రక్తికట్టేది! ఈ రెండు మృగ్యమైనందున పీఒక్కరికీ బహుమతి పౌరాణిక విభాగంలో యివ్వలేదు.

ఇక సాంఘికాల విషయం. బాలా మంది సిపాయి వేషాలువేశారు. రంగస్థలం మీద యుద్ధ వాతావరణం తీసుకొచ్చేందుకు కూడా శ్రమపడినట్టున్నారు. కాని చిత్రపాత్రాభినయం అంటే త్రైలాగులు మాత్రం తీట చేస్తూ అరవటమేనా! నటన అవసరం. ఈ చిత్రపాత్రాభినయం రచలు బాలా లోపభూయిష్టంగా వున్నవి.

ఉన్నవారిలోకూడా వెంకటేశ్వరరావు-హైదరాబాద్- ప్రథమ బహుమతి, వైవికాంబరం నెల్లూరు- ద్వితీయబహుమతి లభించినవి.

ఇప్పటికి స్థూలంగా మాత్రమే నాటక, నాటికల పరిశీలన జరిగింది. తరచి చెప్పాలంటే యింకా అనేకం వున్నాయి. బహుమతులు వచ్చినవారు గొప్పవారని గర్వించకుండా, రానివారు నిన్నచెందకుండా, లోపాలను సంజేసుకుని, యింకా వున్నత స్థాయిని సంపాదించుకుంటారని ఆశిస్తాను.

న్యాయనిర్ణేతలు

(9 వ పేజీ తరువాయి)

మంది అక్షేపణచేస్తున్నారు. వలకుండికి లోనుకాకుండా చేసేవుంటే ఉత్తమ నాటికల నిర్ణయంలో కవ్వటదుగు వేశారనే చెప్పాలి. ఈ న్యాయనిర్ణేతలు పైరపాటుగా ఉత్తమ చిత్రప్రదర్శనకు బహుమతులు నిర్ణయించారా అనిపిస్తూవుంది. లేకపోతే 'మిణుగురువురుగులు' నాటికలో మూడుకన్నాశేవను బహుమతులు, ఉత్తమ హాస్యనటుని బహుమతి యివ్వరు. ఈ నాటికను పోటీనాటికగా ఎన్నుకున్నందుకే 'నెప్టా' వారిని నిందించవలసివుంది. పైగా యిలాంటి నాటికలకు బహుమతులిచ్చి ప్రోత్సహించిన న్యాయనిర్ణేతల స్థాయిని దింతిస్తున్నాను.

నాటకాలలో పోలవరంవారు ప్రదర్శించిన 'వంటరంలో వక్షులు'కు ప్రథమ బహుమతి యిచ్చారు. దీనిపై యిలాంటి విమర్శలేదు. ద్వితీయ బహుమతి, కావలివారి 'చేర్మా' నాటకానికిచ్చారు. ఎందుకంటే యిందులో చేర్మా పాత్రధారి మూడుదోట్ల సంభాషణలు చెప్పటంలో కొతుకువడ్డాడు, ఒరబోట కట్టెలదొడ్డి కనకయ్య పాత్రకు మరొకపాత్ర అడ్డంగా నిల్చున్నాడని, గొడుగుతోకట్టి అడ్డం తొలగమన్నట్లు సైగచేశాడుకాబట్టి! దీని కన్నా అన్నివిధాలా ప్రథమ బహుమతిని పొందగలిగిన స్థాయిలోవున్న విజయవాడవారి 'కస్సిబిడీపాలు', నెల్లూరువారి 'చీకటివెలుగులు' నాటకాలను తుంగల్లో త్రొక్కారు. ముఖ్యంగా 'కస్సిబిడీపాలు' నాటకంలో, హీరోయిజం అనూరాధ అద్భుతంగా నటించింది. కాని చివరకు ఆమెకు కన్సొలేషన్ బహుమతిగూడా నిర్ణయించలేని న్యాయనిర్ణేతలస్థాయి అలోచించండి. అదేవిధంగా 'చీకటివెలుగులు' నాటకంలో సుందరరామయ్య, చంద్రమౌళినటనగూడా మెచ్చుకోతగిందిగావుంది.

కన్సొలేషన్ బహుమతులు నిర్ణయించటంలోగూడా ఉత్తమకళాకారుడికిన్యాయం జరగలేదు.

న్యాయనిర్ణేతలమీద కక్షతో యిది వ్రాయటంలేదు. ఉత్తమ కళాకారులకు జరిగిన ఈ అవ్యాయానికి వాపోతూ వ్రాస్తున్నాను.నీన్యాయనిర్ణేతలేగానిఉత్తమ కళాకారులను గుర్తించి గౌరవించినప్పుడే నాటకరంగం అభివృద్ధి చెందుతుంది. లేకుంటే నాటకకళ పీఠికదశకు వక్ష పాతంతో కూడుకున్న న్యాయనిర్ణేతలు కొంత కారకులవుతారు.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

30 రోజులు: కాశీ-హరిద్వార్-ఋషీకేశ్‌తోనహా - సంపూర్ణ ఉత్తరదేశయాత్ర.

25-2-66 నెల్లూరినుండి స్పెషల్ టూరిస్టు క్యారేజీ బయలుదేరును.

3-వ తరగతి టిక్కెట్టు: భోజనము - ఉదయం కాఫీ-పలహారముతో సహా రు. 325 లు. సీటు 1-కి రు. 50 లు పంపిన సీట్లు రిజర్వు చేయబడును.

గమనిక:- ఆకాశవాణి పౌరాణికులు శ్రీ అక్కిరాజు పద్మరార్జునయ్యగారు యాత్రలో విచ్చేయుచున్నారు. విరామ సమయములందు వారిచే పురాణ కాలక్షేపము జరుపబడును.

27-4-66 తేది కాశీ - బదరీ - కాశ్మీరు యాత్రకు స్పెషల్ టూరిస్టు క్యారేజీలు బయలుదేరును:

వివరములకు:- కె. కన్నయ్య,

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్ - దాడివారివీధి - నెల్లూరు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 166 of 1965

అడుసుమల్లి రామవులు —వాది.

కుందాల వెంకమ్మ వగైరా—వ్యతిరిక్తులు.

D 2 కుందాల వంకయ్య

D 4 యా. వున్నయ్య

D 6 యా. వెంకటేశ్వర్లు.

ఈ నెంబరున లేటు మితండ్రి వాదిపేర వ్యాయిందియిచ్చిన ప్రోనోటునుబట్టి దావా చేయగా నోటీసునిమిత్తం 26-2-66 తేది వాయిదాగాన, అక్షేపణలువున్న వాయిదారోజు ప్లైకోర్టుకు హాజరై తెలువుకోవలెను. లేనిపో మీ వరోక్షంలో తీర్పునించబడును.

—బత్తుల సత్యనారాయణ,
వాది అడ్వకేటు.

వారం వారం

(1 వ పేజీ తరువాత)

పాఠం మనం నేర్చుకొని, ప్రపంచ రాజకీయాలలో అగ్రరాజ్యాలురెండు కలహించే కావున ఒక పక్షాన్ని బలపరచి మరొక పక్షాన్ని దుమ్మెత్తక, మనం సంవరించి రెండు రాజ్యాలను పరస్పరం సమీపంగా వచ్చేటట్లు చేయవలెను. అంతర్జాతీయంగా ఇదీ మన కర్తవ్యం.

ఈ దిశలో అగ్రరాజ్య సహజీవనం (విద్వేషరహితంగా) సాధ్యం కావడానికి అలీనసీమల మెళకువ, శక్తియుక్తుల వినియోగం అవసరం. ఇందులో కీలకస్థానాన్ని పొందివున్న భారతదేశం వహించివలసిన పాత్ర యెంతైనా ప్రాముఖ్యాన్నిగల్గివున్నది.

ఐతే, అలీన విధానాన్ని మనం మన్నుకోవడంలో వున్నది నైపుణ్యం. మనం తత్వాలు వల్లించక, ఆయుధాలు ప్రోగుచేసుకునివుంటే ఎంతో బాగా వుండేదనీ, అలీన విధానంలో దోషంలేదనీ ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారంటున్నారు.

అది నిజమే కావచ్చుననిగాని ఇంకొక విషయం ఆలోచింపదగునని కొందరు భావుకులంటున్నారు. అదేమిటనగా:మనకు ఏ దేశంవల్లా అపకారం జరగదనిభావించి, స్నేహా అలీనవిధానం అవలంబించాడు. కాని చైనా ప్రమాదం సంభవించిన మనకీ నాడు ఆ విధానం పనికివస్తుందా?

పైని వ్యక్తమైన ఆందోళనలో చర్చనీయాంశం లేకపోలేదు. కాని, ఆ చైనాను దీకొనడంలో మౌనంగా రష్యా, ఉద్ధతంగా అమెరికా, బ్రిటన్లు మనకు సాయపడక తప్పదు. అటువంటప్పుడు అలీన విధానం కంటె అధికంగా మనకు తోడ్పడే మార్గ మేమున్నది?

ఒక ఎర్రటిరాజ్యపు పైశాచికవృత్తిని మిగిలిన ఎర్రటి రాజ్యాలు ఖండించడంలో మన పక్షానికి గలిగిన నైతికసాయాన్ని అంకెల్లో మనం గుణించలేము. నిజానికి మనకది అమూల్యం.

, , ,

ఈ సమయంలో జాతీయంగా మన ప్రవర్తన యెట్లుండవలెను? సంయుక్త సోషలిస్టుపార్టీ దృష్టిలో హిందూ, ముస్లిం, జైన వగైరా పేర్లుగల ఏ విద్యాలయాలనూ ప్రభుత్వం గుర్తించరాదు; బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని కాశీ విశ్వవిద్యాలయం అనడమే సబబు.

ఇట్టి భావాలను వెళ్లడించిన ఈ పార్టీ నాయకునిపై తమ ఆగ్రహాన్ని జనసంఘీయులు వెల్లడించారు. కాని అతడు ఒకరి అగ్రహానుగ్రహాలను పరిగణించి ప్రవర్తించేవాడుకాడు. ఇప్పటికైనా తమ క్రోధాన్ని అణచుకొని, లోహియా సూచనపై జనసంఘీయులు ఆలోచించడం మంచిది.

నిజానికి, యిప్పటికే వీరు మూడు దఫాలుగా పెద్ద తప్పిదాలు చేశారు. గోవ్ రాక్ష విషయంలో, తదుపరి బెనారస్ విశ్వవిద్యాలయ విషయంలో, అతర్వాత నవీనంగా తాష్కెంట్ విషయంలో వీరిచర్యలు అపసవ్యమైనవి. భారతీయాత్మ నహనం. దానిని విస్మరించి భారతీయ సంస్కృతిని, భారతీయ రాజకీయాలను ప్రచారంజేసి నెగ్గవలెనని భావించడం పొరబాటు.

ఇటీవలి దేశరక్షణ కార్యక్రమంలో, రాజధానిలో జరిగిన ప్రజాసేవా కార్యక్రమంలో జనసంఘీయులు, వీరికి ప్రేరణ కలిగించే రా. స్వయంసేవక సంఘీయులు గావించిన ఘనకార్యాలు ప్రశంసనీయములు. ఇంతకు లోగడకూడా వీరి సేవా భావం, ధర్మనిరతి పెద్దల ఆశీస్సులను పొందినవి. దేశమంతటా మునుపెన్నడూ లేనంత వ్యాప్తి వీరి బృందాలకు కలిగింది. దక్షిణాదిన వీరి పలుకుబడి ఎక్కువైనది. రాజాజీ అనే వంతెన ద్వారా, యెన్నికల కోసం, వీరూ ద్రావిడ మున్నేత్ర కళగం వారూ కలిసినారంటే, దక్షిణాదిన 1967 లో ఏమవుతుందో ఎవరెరుగుదురు?

కాని, ఇలోగానే తమ సంకుచిత భావాలను వెల్లడిజేసుకునే కార్యక్రమానికి వీరు పూనుకుంటే, రాజకీయంగా తమ విరోధులైనవారి కార్యక్రమం సులభమవుతుంది.

దేశం అన్నీ కనిపెడుతూనే వున్నది. ప్రజలు జాగృతిని పొందుతున్నారు.

స్వచ్ఛమైన జాతీయభావంతో, నిర్మలమైన అంతరాత్మతో కృషి జేసేవారిదే ఈ దేశంలో భవిష్యత్తు.

ఈ సంగతి గ్రహించలేక తాము బాధపడి, మనలను బాధపెట్టే వారికి దేశం పాఠం నేర్పుతుంది.

తస్మాత్ జాగ్రత్త, జాగ్రత్త!

తెలుగు పరిశోధన

(3 వ పేజీతరువాత)

లో పరిశోధన చేస్తున్న అబ్బాయి. తెలుగు భాషపై ఆ అబ్బాయికున్న అభినివేశం మనలో సాధారణ తెలుగు విద్యార్థికిలేదే అనిపించింది. తెలుగువాళ్ల ఆధునికచరిత్ర గురించి ఆ అబ్బాయికి తెల్సినంతకూడా మన నగటువిద్యార్థికితెలియదే అని వాపోవ వల్సివచ్చింది. ఆ అబ్బాయిపేరు డా॥.జి. లియోనార్డ్. ఎం. ఎ. దాక చదువుకొని, ఇప్పుడు, తెలుగులో పరిశోధన చేస్తున్నాడు. ఎం. ఎ. లో తెలుగురాష్ట్రోద్యమ చరిత్రగూర్చి పరిశోధనవ్యాసం ప్రకటించి డిగ్రీపొందాడు. ఆంధ్ర రాష్ట్రోద్యమం గూర్చి ప్రశ్నిస్తే అందుకు సంబంధమున్న ప్రధానవ్యక్తులందరి గురించీ, ప్రధాన ఘట్టాలన్నిటి గురించీ చెప్పాడు; తెలుగుదేశంలో వుద్భవించిన ఆధునిక వుద్యమాలు; బ్రాహ్మణ, బ్రాహ్మణేతర వుద్యమాలు, వాటి స్వరూపాలు – వీటన్నిటిగురించీ సాధికారికంగా చెప్పగలిగాడు. న్యాపతిసుబ్బరావు, కొండా వెంకటప్పయ్య, దుగ్గిరాల వీళ్లందర్నీ వుగ్గడించాడు. వీళ్లపేర్లువిన్న తెలుగు విద్యార్థులెంతమంది వుంటారు? ఇప్పుడు వారు "వీరేశలింగం–ఆంధ్రలో సంఘ సంస్కరణం" అనే అంశంపై పరిశోధన చేస్తున్నారు.

అమెరికాలోని "విస్కాన్సిన్" విశ్వ విద్యాలయంలో ఆచార్య జెరాల్డ్ కెల్లీ, కొత్తపల్లి వీరభద్రరావు, బి. ఎస్. రెడ్డిగారల క్రింద తెలుగుభాష అధ్యయనం చేశాడు. రుక్మిణీకళ్యాణం చదివావా? మహాభారతం చదివావా? అనిఅంటే 'అవ్వే అదేమీ లేదండీ; మేము నేర్చుకున్నదంతా వ్యవహారిక భాషనే. ముందు భాషాప్రయోగ శాల (Language Laboratory) లో తెలుగు వదాల శబ్దాలనువింటూ గడిపాము, ఆ తర్వాత అక్షరాలు, గుణింతం నేర్చుకున్నాం. ఆ తర్వాత తెలుగుపత్రికలు, కథానికలు చదవడం నేర్చుకున్నాం. గోపీచంద్, బుచ్చిబాబు వగైరావారి కథలు చదివాం – అంతే, మా తెలుగుభాష పరిచయం. వ్యావహారికభాషేగాని, గ్రాంధిక భాషజోలికి మమ్మల్ని వెళ్లనివ్వలేదు" అని అన్నాడు.

ఇప్పుడు వీరేశలింగంపై పరిశోధన చేస్తూ చాలాచాలాచోట్లు తిరిగాడు. లండన్ బ్రిటిష్ మ్యూజియంలోని ఇండియా ఆఫీసు లైబ్రరీలో వీరేశలింగంపై కొన్నిపుస్తకాలు; కొన్ని జీవితచరిత్రలు చదివాడట. అక్కడే కీ. శే. వీరాస్వామిగారు వ్రాసిన మహాగ్రంథం 'కాశీయాత్ర' కొంతచదివాడట. వీరేశలింగంగారికున్న సామాజిక దృక్పథాన్నిగూర్చి సరియైన అంచనానే యివ్వగలిగాడు. వారి దృక్పథం యొక్క సామాజిక పరిమితులను గూడా సరిగా అంచనా కట్టగలిగాడని పించింది. తెలుగుభాషను పెద్దగా వ్రాయడం, చదవడం రాకపోయినా అమాత్రం స్థాయికి అమాత్రం విషయపూర్ణమైన విజ్ఞానాన్ని సేకరించగలిగాడంటే వారికి మన జోహారులర్పించాలి! ఇట్లా విదేశీయులు వుత్సాహంచూపి తెలుగుభాషను నేర్చుకుంటూ తంటాలుబడి తెలుగువారిగూర్చి గ్రంథాలు వ్రాస్తుంటే మనవారి తెలుగు భాషాధ్యయనం ఎదుగూ బొదుగూలేకుండా క్రమంగా క్షీణించిపోతున్నది. ఇది ఎక్కడకు దారితీస్తుందో? ఏ అజ్ఞానమయ గంధర గోళంలోకి దారితీస్తుందో? ఈ యువకుని నహచారిణి కెరల్ లియోనార్డ్‌కూడా హైదరాబాద్‌లోనేవుంటూ అక్కడి 'కాయస్త కులాల'వారిపై పరిశోధనచేస్తున్నదట.ఇక మనవారిలో పరిశోధనాలేదు, గిరిశోధనాలేదు. మన చదువులు రానురాను అధ్వాన్నస్థితిలో పడిపోతూ వున్నాయి! ఇక దేశం ఏమైపొయ్యేట్లు? —అన్వేషి.

జనవాణి

(5 పేజీ తరువాత)

తోద్దాటుతేనిదే జిల్లాలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం దుస్తరమని 'రాజధాని విలేఖరి'తో చెప్పినట్లు ప్రచురించారు. సుబ్బారెడ్డిగారు యీ విధంగా చెప్పారంటే నమ్మకలేకపోతున్నాము. శ్రీ పి. సి. వాస్తవంగా అట్లా చెప్పివుంటే వారు హైద్రాబాదుచేరి జిల్లావాసులకు దూరమైనట్లుగా అసలు సత్యానికికూడా దూరమైనారని భావించాల్సి వుంటుంది. శ్రీ పి. సి. గారు మొన్నటి వరకు జిల్లాలో యెదురులేని ఏకైక నాయకుడుగా అభినందించగలంగాని, కాంగ్రెస్ అభ్యర్థుల విజయసాధకుడుగామాత్రం అభినందించలేము. ప్రస్తుతం జిల్లాలో తాడుమారైన కాంగ్రెస్ రాజకీయ గందరగోళ పరిస్థితుల్లో

"నన్ను కట్టి కుడువం
దిగదే తల్ వలంబిటుల్" అని శ్రీ పి.సి. గారు దింతించక తప్పదు.

ఇస్కపాలెం – దేవళ్ల రాధాకృష్ణారెడ్డి.

తూపిలి చెరువు– ఈజిప్టు డిక్టేటర్

ఈజిప్టులో మిలిటరీడిక్టేటర్ నాజర్‌గారి ఆజ్ఞను కాదనలేక అక్కడిఇంజనీర్లు పొక ఎడారిలో ప్రాజెక్టును నిర్మించారట. తూపిలి గ్రాయిన్‌వాల్ పరిస్థితికూడా యీ సంఘటనను గుర్తుచేస్తున్నది. తూపిలి నప్లయిఛానల్‌వద్ద యిప్పుడు కట్టబడిన గ్రాయిన్‌వాల్ అంత వుపయోగకారి కాదని, వెల్లువలకు కొట్టుకొనిపోయే ప్రమాదముందని ఇరిగేషన్‌శాఖకుచెందిన సాంకేతికసిబ్బంది, ఇంజనీర్లు అభిప్రాయాలు వెలిబుచ్చారు. గ్రాయిన్‌వాల్ కట్టిన తర్వాత ఈసంవత్సరంకూడా తూపిలి రైతులు నిరాశపడవల్సివచ్చింది అది వుపయోగకారి కాదనేవిషయం రుజువైనది.

ఈ గ్రాయిన్‌వాల్‌కట్టితే రైతులకు అంత వుపయోగంకాదని, చీఫ్‌ఇంజనీరు వద్దవున్న ఐదులక్షల ఎస్టిమేటును మంజూరుచేసి శాశ్వతకట్టడంకట్టాలని బాధ్యత కలిగిన స్థానికనాయకులు పదేపదే విజ్ఞప్తులు చేసివున్నారు. విశాఖపట్నంలో ఒకచోట గ్రాయిన్‌వాల్ జయప్రదమైందనీ, ఇక్కడకూడా కట్టిచూచి జయప్రదంకాకపోతే శాశ్వతకట్టడానికి ప్రయత్నించవచ్చునని ఇరిగేషన్‌మంత్రి చెప్పావద్దారు. దాదాపు 70 వేలు ఖర్చుచేసి గ్రాయిన్‌వాల్ కట్టి ప్రయోగం జయప్రదమవుతుందో కాదో చూడాల్సిన అవసరం ఏముంది? రాష్ట్రప్రభుత్వబడ్జెటులో ముప్పాతికవంతు నీటిపారుదల కార్యక్రమాలకు వినియోగిస్తున్న ఈ తరుణంలో 5 లక్షలు వెచ్చించి శాశ్వతకట్టడం నిర్మించడానికి వెనుకంజ వేయాల్సిన అవసరమేమిటి?

గూడూరు తాలూకాలో ముఖ్యమైన యింత చిన్న నీటివనరులనుకూడా దేవట్టకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రాబల్యమును తగ్గించడానికేనా? తూపిలిచెర్వుకు నీటివనరులు కల్పిస్తే 16గ్రామాల్లోబంగారం పండుతుందని యీ ఇరిగేషన్‌మంత్రిగారికి బాగా తెలుసే? నీటివనరుల కార్యక్రమం జిల్లాలో పొకటి రెండు తాలూకాలకుమాత్రమే పరిమితం కావాలా? ముఖ్యమంత్రిగారైనా జోక్యం కల్పించుకొని చీఫ్‌ఇంజనీరుగారివద్ద వుండే 5 లక్షల ఎస్టిమేట్ మంజూరుచేయించి తూపిలి రైతులకు శాశ్వత విమోచనం కల్గించాలని అర్థిస్తున్నాము.

కోట —నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ఉరంగాలు

(5 వ పేజీ తరువాత)

ఈ కేసులో ప్రాసిక్యూషన్‌తరు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ గాదంశెట్టి సత్యనారాయణ; ముద్దాయికి ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ సుంకర దశరథరామరెడ్డి వాదించారు.

త్రోసివేయబడిన కేసు

ముంగమూరు గ్రామానికి చెందిన సీతారామమ్మ అను 17 ఏండ్ల యాదవ యువతిని, రావూరు అన్నయ్య (తమ్మ) బలవంతంగా అపహరించుకపోయాడని తెలిపిన ఆరోపణను అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ బి.వి. రమణగారు విచారించి, సాక్ష్యం అసహజంగావున్నదని అభిప్రాయపడుతూ కేసును త్రోసివేస్తూ గత 28 తేది తీర్పు జెప్పారు.

ప్రాసిక్యూషన్‌తరు శ్రీ గాదంశెట్టి సత్యనారాయణ; ముద్దయివక్షంగా నాగిశెట్టి రంగారావు, కె. సంజీవరావుగారలు వాదించారు.

ప్రభుత్వ న్యాయవాది

ఒంగోలు కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదిగా పనిజేయుటకు శ్రీ నాయని పార్థసారథి మూడవసారి నియమింపబడినారు. వీరు ఈ స్థానంలో మరొక మూడేళ్ళుండగలరు.

శ్రీ పార్థసారధికి మా అభినందనలు తెలియజేస్తున్నాము.

పాల కల్తీకి శిక్ష

పాలలో 51 శాతం నీళ్లు కలిపినందుకు టంగుటూరుకు చెందిన అల్లం కమలమ్మకు అడిషనల్ మున్సిఫ్ మేజస్ట్రేటు శ్రీ వై. వి. కుటుంబరావుగారు ఒక సంవత్సరం కఠినశిక్ష, నదిరూపాయల జరిమానా వడ్డించారు. ఈ కేసును మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి పట్టుకున్నారు. —మా ఒం బి.

పంచాంగం

గృహారంభ వైవాహిక ముహూర్తములు

ఫిబ్రవరి 10, 11 తేదులు గృహములకు, పెళ్ళిళ్లకు మంచి ముహూర్తములు.

ఫిబ్రవరి తిథులు

5 శని	పూర్ణిమ	రా. 10-18 గం.వ	వ్యాసపూజ
6 ఆది	కృష్ణ పాడ్యమి	రా. 7-45 గం.వ	
7 సోమ	విదియ	సా. 5-13 గం.వ	
8 మంగళ	తదియ	మ. 2-48 గం.వ	
9 బుధ	చవితి	మ. 12-35 గం.వ	
10 గురు	పంచమి	ఉ. 10-41 గం.వ	
11 శుక్ర	షష్ఠి	ఉ. 9-08 గం.వ	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము రాసి బాగా పట్టించేసరికి ఒకే సీసా నెలల పాటు వస్తుంది. 70 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికి, గుండెలజలుబుకు. ఇతర బాధలు, జలుబు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్వజీవితంలో సామాన్యంగా అపాయాలను. జలుబులకు ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా పెద్ద సైజులో వస్తుంది. సీసా 'అలా'కాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

కావలి సబ్‌జడ్జివారి కోర్టులో

S. C. No. 343 of 1965.

నేరెళ్ళ బాలయ్యా అండ్ సన్సు - కావలి. —వాది.

దామా నారాయణ అనువార్కి–ప్రతివాది.

ఈ నెంబరు వాది నీపై ప్రాంసరీనోటుమీదట్టి దావాచేసినందుకు నీ ఆక్షేపణలు తెలుపు కొనుటకుగాను పై కోర్టువారు 15-2-66 తేదీకి వాయిదావేసినారుగనుక వాయిదారోజున పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల నీవరోక్షముగ తీర్మానించబడును.

—బి. జోశ్యుల రావు, వాది అడ్వకేటు.



(5 వ పేజీ కొరవ)

ఈ ఎన్నిక విజయోత్సవ చిహ్నంగా 1 వేది రాత్రి గ్రామ కాంగ్రెస్‌వారు పెద్ది సభ ఏర్పాటుచేశారు. వందాయతి అధ్యక్షుడు శ్రీ మురహరిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తొన్నలగడ్డ రామారావు, వమబాల వెంకటనుబ్బయ్య, వి. వెంకటనుబ్బానాయుడు, వి. వెంకయ్యనాయుడు, గోళ్ల రమణయ్య, పేరిశెట్టి వెంకటనుబ్బయ్య, పూనమల్లి పోలయ్య ప్రభృతులంతా 9 వ వార్డు ఓటర్లను అభినందిస్తూ మాట్లాడారు.

ప్రై విలేఖరి వార్తకు మాదొక దిన్న వివరణ: కమ్యూనిస్టులు గ్రామ ఐక్యనంమటన పేరుతో వేసిన కరపత్రంలో "ప్రజలు గెల్పించదలచిన అభ్యర్థిని దాదిపెట్టి, అయన వుపనంహరించుకున్నాడు అని ప్రచారం సాగించి, చివరకు తన మాటా అభ్యర్థిని గెల్పించుకోవాలని ప్రయత్నించడం నీతి, నియమము కలిగినవనేనా చెప్పండి!" అని ప్రశ్నించారు. పిల్ల అభ్యర్థి మైన నాగయ్య మా కార్యాలయానికి న్యాయంగా వచ్చాడు; తన స్వంతచేతుల్తో తన వుపనంహరణ ప్రకటనను వ్రాసి సంతకంచేసి యిచ్చాడు. వ్రాసివ్వడమే కాదు, తన వైఖరినిగూర్చి మాటలతోకూడా స్పష్టంగా చెప్పాడు. ఇక నాగయ్య దాచి పెట్టబడిందెక్కడ? దాచిన పెట్టినవారెవరు? మీరేచెప్పండి. —సం.

నర్రవాడ కల్లు

తమగ్రామంలో త్రాగుడును న్యవ్యం దంగా అరికట్టుకొనుటకు దీక్షవహించామని, కఠినంగా దాన్ని అమలుజరుపుకుంటూన్నామని నర్రవాడ గ్రామస్తులు అనునెలలనాడు తెలియజేస్తే, చివరివరకు ఈ దీక్ష కొనసాగించినవుడు సంతోషిస్తాం అని మేమానాడన్నాము. మా అవ్యాఖ్యను వ్రస్తావించి వారీనాడిలా అంటున్నారు—

"మీరు సంతోషించదగినట్లుగానే మేము అరునెలలు మా దీక్షను ఆచరణలో పెట్టగలిగాం. తీపికల్లు పాటకు కూడా మా గ్రామంనుండి ఎవ్వరూ పోలేదు. ఆ వేలం రెండుసార్లు వాయిదా పడినమీదట; మాకు పదిమైళ్ళ దూరాన వున్న చల్లావారివల్లెవాని ఒకర్ని పట్టుకొచ్చి అమ్మనీయండంటే కామున్నామని అఫీసర్లు హామీ యిచ్చి పాడించారు. సెప్టంబరులో పాడినా, మొన్నటివరకు మావూల్లో కల్లు అమ్మలేదు. పదిరోజులక్రితం మొదలు పెట్టారు మేము అతనినిపిలిచి ప్రతిమాలి చెప్పుకున్నాం—అయ్యా! పేదసాదా ఈ కరువురోజుల్లోకూడా కాస్త గంజి త్రాగగలుగుతున్నారు. అల్లరులు, కొట్లాటలు లేకుండా హాయిగా, ప్రశాంతంగా జీవితాలు గడుపుకుంటున్నారు. మా గ్రామశ్రేయస్సు దృష్ట్యా దయవుంచి మీ అంగడిని యింకో చోటుకు మార్చుకోండి—అని ప్రార్థించాము. ఉదయగిరి ప్రొహిబిషన్ అధికారి విచారణకు వచ్చారు. వారికి చెప్పుకున్నాము—మావూరిలో త్రాగుడును కట్టుబాటు జేసుకున్నాం. అందరం ఆ అవగాహనమీద నిలబడినాము. పేదప్రజల్లోకూడా జాగృతి కలిగింది. వారి సంసారాలు చల్లగా వున్నాయి. ఈ పరిస్థితి మీరు భంగం చేయడలచి, నిర్భయంగా అమ్మించాలని కోరితే, తీపికల్లు అయితే మాకు అభీష్టం లేదు; దాన్ను యినా ఆనారోగ్యకరమైన అడవాళ్ల బహిర్భూమి ప్రదేశంలో కాకుండ మంచిచోటులో అమ్మించండి—అని చెప్పాము. తీపికల్లుకాకుండా, అనలు పనికైన ఉషారుల్లు అమ్ముతున్నారని, ఇక సారాయి అంగట్లుకూడా వెలసి, గ్రామం మళ్ళీ పూర్వస్థితికి వస్తుందనుకూడా వారికి విన్నవించుకున్నాం. కాని ఫలితం? నిరాటంకంగా నిషాకల్లు అమ్మకం జరిగిపోతున్నది.

మాకై మేము త్రాగుడును అరికట్టుకొని ముందుకువస్తే ప్రోత్సహించవలసిందిపోయి, ప్రొహిబిషన్ అధికారులే త్రాగుడును ఈవిధంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మాకు గత్యంతరమేమిలేదు. కల్లు అంగడివద్దచేరి, త్రాగేవారిని వద్దని ప్రాధేయపడతాం. అదీ సాధ్యంకాకుంటే సత్యాగ్రహానికుపక్రమిస్తాం.

—ఇదీ ఆ గ్రామస్తుని లేఖసారాంశం.

ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా! ఏమంటావు? కాంగ్రెస్ పేరుతో త్రాగుడును ప్రోత్సహిస్తావా? గ్రామస్తుల ఆవర్భాన్ని, దీక్షను ఆశీర్వదించి, ఆగ్రామంలోని కల్లంగడిని పీకించివేస్తావా?

కాళహస్తి శిక్ష

గత ఆగస్టులో అంధ్రరాష్ట్రంలోని కావుకండ్రిగలో 27 బస్తాల ధాన్యంకొని నత్యపీడుకు చేరవేస్తుండిన మద్రాసురాష్ట్రం చౌదలకుప్పంవాసి మురగారెడ్డి మీద నత్యపీడు సబ్‌ఇన్‌స్పెక్టరు పెట్టిన కేసును, కాళహస్తి మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ పి. వెంకటేశ్వరరావుగారు విచారించి, మురగారెడ్డికి ఆరునెలలుశిక్షవిధిస్తూ ఇటీవల తీర్పు చెప్పారు.

అహోరాత్రకొరతితో దేశం నతమతమవుతున్న నేడు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి వారిని క్షమించకూడదని, ఇలాంటి ఆహార నేరాలను కఠినంగా, వుక్కుచేతితో అణచివేయాలని న్యాయమూర్తి తన తీర్పులో వుపవరించారు.

సూళ్ళూరుపేట వార్తలు

ఆరువేల రూపాయల వ్యయంతో వందాయతి నెలకొల్పిన ఆయుర్వేద అస్పత్రికి పరిశ్రమలశాఖ ప్రాంతీయడైరెక్టర్ శ్రీ కె. సి. అస్థాన గత 28 వేది ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలోనే వందాయతివారి బాలల రంగస్థలాన్ని ప్రఖ్యాతనటుడు శ్రీ రాజనాల ఆవిష్కరించారు. వందాయతి అధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్ అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ రాజగోపాల్ జాయింట్ డైరెక్టరు శ్రీ అస్థానను నాలుగు కోర్కెలుకోరారు. (1) నంబైమైళ్ళ నముద్రతీర ప్రాంతంగల యిచ్చట దేవలవేటలో యంత్రాలను ప్రవేశపెట్టి దాన్ని అభివృద్ధిచేయాలె; చేపల నిల్వకు ఒక పిర్ కండిషన్డ్‌యానిట్‌ను స్థాపించాలె. (2) గుల్లనున్నం, ఇవ్వం ఎక్కువగా లభ్యమవుతవికాబట్టి వాటికి సంబంధించిన పరిశ్రమ నొకదానిని (3) ఉప్ప విరివిగా దొరుకుతుంది కాబట్టి సోడాఆష్ పరిశ్రమ నొకదానిని (4) పొటాసియం, మేగ్నీషియం వుప్పులు తయారుచేసే పరిశ్రమలను—స్థాపించవలసిందిగా కోరారు. శ్రీ అస్థానగారు వందాయతి అధ్యక్షుని కోర్కెలన్నిటిని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని చెప్తూ, ఆయుర్వేదౌషధముల వుత్పత్తి పరిశ్రమ ఒకటి యిచ్చట స్థాపించడం నుదితంగా వుండగలదని సూచించారు.

నూళ్లూరుపేట కళామందిర్ పక్షంగా డాక్టరు మహంకాళి బలరామయ్య శ్రీ రాజనాలకు సన్మానపత్రం సమర్పించారు. తనకిచ్చిన పాత్రలలో రాజనాల వివిధంగా జీవించి, ప్రేక్షకాళి ప్రేమాభిమానాలకు పాత్రమైనది వివరించారు. రాజనాల వుపన్యాసం కళాత్మకంగా వుండినది. "ప్రజలకోసం కళాకారులు బ్రతకాలి" అన్నాడు శ్రీ రాజనాల.

ఈ అస్పత్రి డాక్టరుగా శ్రీ మహంకాళి బలరామయ్యగారు నియమించబడినారు.

—మా గూ. వి.

సూళ్లూరుపేట హైస్కూలులో జరిగిన గ్రిగ్ మెమోరియల్ స్పోర్ట్సు విజేతలకు బహుమతు లందజేయుటకు జిల్లావిచ్చేసి చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు 30 వేది సూళ్లూరుపేటకు విచ్చేశారు. వస్తూ వస్తూ దారిలో శ్రీ బద్దెవూడి పేరారెడ్డిగారిని కలసుకొని రాజకీయ సంభాషణలు సాగించివచ్చారు. చంద్రశేఖరరెడ్డిగారికి బి. వి. వద్ద వందాయతి అధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్, హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ హనుమంతరావు, శ్రీ పి. సుందరరాజా, శ్రీ లవిశెట్టి వెంకటకృష్ణయ్యగారలు పూలమాలలతో స్వాగతమిచ్చారు, బహుమతి ప్రదాన సభలో జిల్లా విద్యాశాఖాధికారి, గజిటెడ్ విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. స్వామిదాస్, శ్రీ రాజగోపాల్‌గారలు వుపన్యసించారు. శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు కొంచెం రాజకీయోపన్యాసంకూడా చేశారు—

"ఛేర్మెన్ పదవినుంచి నన్ను తొలగించనున్నట్లు యిటివల కొందరు పెద్దలు ప్రచారం చేశారని తెలిసింది. కాని యిక నాలుగేళ్ళపాటు నన్ను ఛేర్మెన్ పదవినుండి ఎవరు ఎంత ప్రయత్నించినా తొలగించలేరని ఘంటాపథంగా చెప్తున్నాను"

అన్నారు శ్రీ చంద్రశేఖరరెడ్డి. ఇది అందరికీ తెలిసిందే. అందువల్ల ఈమాటలు చంద్రశేఖరరెడ్డిగారు కాకుండా యిందొకరు చెప్పివుంటే బాలబాగుండేదేమో!

ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డిగారు పాల్గొనకపోవడం గమనార్హం. —మా. వి.

పొదలకూరు ఎఱ్ఱ. జి. ఓ. లు

గత 27 వేది పొదలకూరులో ఎఱ్ఱ. జి. ఓ. ల సమావేశం జరిగింది, రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములుగారు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ఎఱ్ఱ. జి. ఓ. ల దుస్థితిని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, ఎఱ్ఱ. జి. ఓ. లకు రాలేదని శ్రీరాములుగారన్నారు. ఉత్తరప్రదేశ్‌లో యు. డి. సి. తీతం రూ 250 లు అయితే, మనరాష్ట్రంలో రూ 125 లు అని; మన వుపాధ్యాయుని వేతనం రూ 125—200 అయితే- మనగవర్నరు మంగలితీతం కూడాఅంతేనని, దీనినిబట్టే ఎఱ్ఱ. జి. ఓ. ల స్థితి యెంత అధ్వాన్నంగావుందో తెలుస్తుందన్నారు. ఫిబ్రవరి 9 వేది నిరసన దినంలో పాల్గొనవలసిందిగా ఎఱ్ఱ. జి. ఓ. లందరికీ విజ్ఞప్తిచేశారు. ఫిబ్రవరి 25 వేదీలోగా ప్రభుత్వం నుముఖమైన ప్రకటనచేయకపోతే, మార్చి మొదటివారంలో 'స్ట్రైట్ వర్క్ డే'కి అందరూ సిద్ధం కావాలని హెచ్చరించారు.

జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎ. నుందర రామయ్యగారుకూడా వుపన్యసించారు. రాష్ట్ర సంఘానికి తమ సంఘం వక్షంగా రూ 116 లు విరాళమిచ్చి, ఎల్. వి. సుబ్బారావుగారు వందన సమర్పణం గావించారు. —ఒ. వి.

గ్రద్దగుంట హరిజన డే

జనవరి 30 వేది కోవూరు తాలూకా గ్రద్దగుంటలో హరిజన దినోత్సవం జరిగింది. కలెక్టరు శ్రావణకుమార్ అధ్యక్షత వహించారు. అల్లూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. నరసింహాచారి, శ్రీ కోరాబత్తిన చిన్నయ్య, సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్డ లక్ష్మినరసారెడ్డిగారలు హాజరైనారు, బాడబ పేట, సింగపేట, ఉలవపాళ్లనుండి దాదాపు 1500 మంది ప్రజలు వచ్చి పాల్గొన్నారు. బాడబపేట సెటిలర్స్ రూ 116, సింగపేట హరిజనులు రూ 65, ఉలవపాళ రైతులు రూ 116, ఉలవపాళ హరిజనులు రూ 30, గ్రద్దగుంట హరిజనులు రూ 116, సింగపేట యానాదులు రూ 10 లు—వేలకు రక్షణనిధికి శ్రీ పొన్నలూరు చంద్రారెడ్డి ద్వారా కలెక్టరుకు సమర్పించారు. పేదవైన హరిజనుల వేతరక్షణకు న్యవ్యంగా యింత మొత్తమివ్వడం ప్రశంసనీయమని, అవసరమంటామని శ్రీ శ్రావణకుమార్ అభినందించారు. గ్రద్దగుంట, ఉలవపాళ, సింగపేట, బాడబపేట హరిజనులు కోరిన పట్టాల విషయంలో సహాయపడగలమని వ్రాకుద్వారా. శ్రీ చంద్రారెడ్డి వందన సమర్పణం జేశారు, ఈ కార్యక్రమం ఏర్పాటులో శ్రీ చంద్రారెడ్డి కృషి ప్రశంసనీయం. —ఒ. వి.

కూనిరాగాలు

(5 వ పేజీ కొరవ)

అచూకీలను మన అధినాయకులకు అందజేస్తున్నామే. పిండి గణవతి! మన వుద్యోగాలు అనవసరమని అదేదో కోనికిస్కా కమిటీ అన్నదని మననాయకులు అసిపారసును అమలు వరుస్తారా? మనం శేషపోతే మననాయకులేమవుతారో; గ్రామాల్లో వాళ్ల పలుకుబడేమవుతుందో వాళ్లకు తెలియదంటారా? అనలు మనం, మన సమితులు లేరపోతే వాళ్ళ నాయకత్వానికి వుట్టగతులేముంటాయి?" అని కొన్ని వున్న వాస్తవవిషయాలను అమోఘంగానే చెప్పాడు.

ముందేచెప్పాను, వాళ్లపేర్లు తెలియవు కాని, వాళ్ళుమాత్రం అత్యకూరు సమితికి చెందిన గ్రామసేవకులని మాత్రం తెల్సు. ఇంకా కొనసాగిన వాళ్ళ సంభాషణనుంది తెలుసుకున్న మరోవిషయమేంటంటే ఈ మధ్య జిల్లాలో జరిగిన రాజకీయమార్పుల్లో నెల్లవద్ద జిల్లాయువనాయకుడైన శ్రీ అనం సంజీవరెడ్డిగారికి యీ సమితి గ్రామసేవకులంతాకల్సి సన్మానంచేశారట.! (ఎందుకు చేయవల్సిందో మాత్రం తెలియదు!) అరడజను పూలదండలువేసి, తినలేనన్ని పలహారాలతో వొక టీపార్టీయిచ్చి, గ్రూప్ ఫోటోగూడా విర్పాటుచేసి, ఘనంగానే సత్కరించారట! ఈ సన్మాన విర్పాట్లకు సమితినిబ్బందినుండి తలా 5 రూపాయలు దండారటకూడా! ఎవరెవరు 5 రూపాయలు యివ్వండి, యివ్వలేకపోయిందికూడా వారి చెవినవేశారట కూడా! అతల్ సన్మాన సభలో శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం తాను మాటలు చాలా తగ్గించుకుంటానన్నాడట. ఇవి ఆ చరిత్ర కెక్కని సన్మాన సభావిశేషాలు. ఇట్టా వ్యక్తుల నిబ్బందినుగూడా ఈ రాజకీయ వ్యామోహం కలిగిన కార్యకర్తల్లో పాల్గొనడం వింతగానే వుంది.

ఇక మొదటివిషయం - హోం మంత్రిగారు వచ్చినవుడు సెంట్రల్ బ్యాంకులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో వొక సమితి ఎన్. ఇ. ఓ. మైకు ఇవ్వడాన్ని వనిజేశాడు; ఇద్దరు-ముగ్గురు జి. వ. వుద్యోగులుకూడా పాల్గొన్నారు. ఒకనమితి ఎన్. ఇ. ఓ. అంతటివాడు తన సమితిలో చేయడానికి పీసు వనులుశేష ఇద్దాంటిపార్టీ సభల్లో మైకు సరిచేసేవనులు చేయడమా? వ్యవసాయ వుద్యోగులుకూడా కాంగ్రెసు కార్యకర్తలక్రిందకు వస్తారా? వ్యవసాయోద్యోగులచేత మననాయకులు ఇట్టాంటి పార్టీ వనులు చేయించుకోవడం నంజేవా?

అనాడు కేరళలో కమ్యూనిస్టులు రాజ్యానికివచ్చినవ్వుడు వాళ్ళు చేసేమో చేశారని గద్దెదింపాము. ఇవ్వాడు మన కాంగ్రెసువారు మనరాజ్యంలో చేస్తుండే ఈ పనులేమిటి? మన కాంగ్రెస్ కార్యకర్తల మీటింగుల్లో మైకు సరిచేయించేవనినిమాసే కార్యకర్తకూడా కాంగ్రెస్‌వాడిలేడా? ఆ పనినికూడా ఒక కార్యకర్తకలిగిన వుద్యోగి చేత చేయించుకోవాల్నా? పార్టీకి, ప్రభుత్వానికి యిద్దా మధ్య గీతలేకుండాపోతూ వుంటే యిక ప్రజాస్వామ్యపాలనకు అర్థమేమిటి? ఈ దోరణి యిక్కడికి దారితీస్తుంది? ఓ ప్రభుత్వోద్యోగుల్లారా! ప్రభుత్వముడబ్బుతింటూ పార్టీకి దాసిచేసే మీ దోరణేమిటి? ఇదెక్కడకు దారితీస్తుంది?

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

క్రమాన్ని వునఃపరిశీలన చేస్తున్నారని అంటున్నారు కొందరు విషయజ్ఞులు. ఇదిట్టావుంటే రక్షణ చట్టంక్రింద నిర్బంధంలో వుంటున్న డిటెన్యూల పరిస్థితి పరిశీలనా కార్యక్రమానికి కేంద్రం నిర్ణయించుకొన్నదని మరొకవర్గం మరోవర్గంనుండి వార్తలు వినవస్తున్నాయి.

రష్యానాయకుడు నుస్తోవ్ శ్రీ నుందరయ్యగారితో నుదీర్ఘ చర్చలే సాగించారని కమ్యూనిస్టు వర్గాలు రెండిమధ్య నమైక్య కార్యాచరణ విర్పాటనే అంశంపై నుందరయ్యగారిలో కొన్ని కొత్త ఆలోచనలు కల్గించారని తెలుస్తున్నది. ఈ విషయాలన్నీ శ్రీ నుందరయ్యగారు వందార్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నూర్జిత్ గారికి చొప్పువ్రాశారని, ఆలేఖలోని అంశాలు పార్టీముఖ్యుల్లో ప్రచారమవుతున్నాయనీ అంటున్నారు.

అహోరంగంలో కాంగ్రెస్ వూర్తిగా విఫలమైందనీ, రెండుపార్టీలు నమైక్యంగా కార్యాచరణకు వూనుకొని కాంగ్రెసును దెబ్బతీసేందుకు యిది తగిన నమయమని, రంగమని శ్రీ నుస్తోవ్ నుందరయ్యగారిని కొంతవరకు వప్పించారంటున్నారు.

కమ్యూనిస్టు దేశాలు "ఐరెయిర్ వాషింగ్"కు ప్రఖ్యాతివహించినవా, నుందరయ్య వంటివానిపట్ల యిది సాధ్యమా? అదీగాక యిక్కడి కమ్యూనిస్టుల కలయిక అంత నులువా? 'అంతర్జాతీయమైన'అనేక తిరకాసులున్నాయిగదా! ఏమవుతుందో వేచిచూడవల్సినవుట్టమిది.

——

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ - నెల్లూరు
కనుపూరు కాలువ త్రవ్వుటకు
టెండరు నోటీసు

సూపరింటెండింగ్ యింజనీరుగారి కార్యాలయములో దిగువ కనబరచిన వనులకు 26-2-66 వేదిన యల్. యస్. పారములలో సీల్డు బిడ్డులు తీసుకొనబడును.

వ. నెం.	పనిపేరు	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	టెండరు డాక్యుమెంట్లుకొనుటకు ఆఖరుతేది	టెండరు ధరావతు రుసుము.
(1)	కనుపూరు కాలువ త్రవ్వుట మైళ్ళు 20/0 నుండి మైళ్ళు 20/6 వరకు.	రు. 51/-	15-2-66	25,000/-
(2)	కనుపూరు కాలువ త్రవ్వుట మైళ్ళు 20/6 నుండి మైళ్ళు 21/4 వరకు.	రు. 51/-	15-2-66	25,000/-
(3)	కనుపూరు కాలువ త్రవ్వుట మైళ్ళు 21/4 నుండి మైళ్ళు 22/3 ఫర్లాంగులు, 60 అడుగులు.	రు. 51/-	15-2-66	25,000/-

—సి. హెచ్. జగన్మోహనరావు,
సూపరింటెండింగ్ యింజనీరు - నెల్లూరు సర్కిల్ - నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)